RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

తెలంగాణ తల్లి

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :158 శుక్రవారం , సెప్టెంబర్ 26, 2025, పేజీలు -20 వెల :5/-

## స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు వేగంగా అడుగులు

### ఈనెలలోనే ఎన్నికల షెడ్యూల్ విడుదల...?

తెలంగాణ పత్రిక బ్యూరో (తెలంగాణ పత్రిక)

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు వేగంగా అడుగులు పడుతున్నాయి. హైకోర్టు తీర్పు నేపథ్యంలో ఈనెలలోనే ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. అయితే,స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం ప్రత్యేక జీవో జారీ చేయనున్నట్లు తెలిసింది.బీసీ రిజర్వేషన్లకు - మిగతా2లో



## స్థానిక ఎన్నికలపై బిఆర్ఎస్ అప్రమత్తం

**నేతలను అలర్ట్ చేసిన వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్**

**ముఖ్యనేతలతో కెటిఆర్, హరీష్ రావుల టెలి కాన్ఫరెన్స్**



(తెలంగాణ పత్రిక ప్రతినిధి) స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడైనా జరిగే అవకాశం ఉందన్న సమాచారంతో బిఆర్ఎస్ అప్రమత్తం అయ్యింది. పార్టీ శ్రేణులను,కార్యకర్తలను అలర్ట్ చేసింది. ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సూచించారు. పార్టీ నేతలతో కేటీఆర్, హరీశ్‌రావు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్రస్థాయిలో సన్నాహక సమావేశాలు ఏర్పాటు- చేయాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లను - మిగతా2లో

## భూభారతి కాంట్రాక్టు ఉద్యోగులకు వేతనాలు పెంపు



(తెలంగాణ పత్రిక ప్రతినిధి) టెర్రాసిస్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఫీల్డ్‌స్టాఫ్‌ను భూభారతి కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వారిని టిజిటిఎస్ కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తిస్తూ, అదేవిధంగా వేతనాలను పెంచుతూ తాజాగా ఆదేశాలు జారీ చేసింది. టెరాసిస్ సంస్థ తరపున ధరణి ఆపరేటర్లుగా ఉన్న వారిని తెలంగాణ భూభారతి ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్‌గా టిజిటిఎస్ కాంట్రాక్టు ఉద్యోగులుగా - మిగతా2లో

## భారీ వర్షాలున్నాయి.. అప్రమత్తంగా ఉండండి: సీఎం రేవంత్

2లో

**రానున్న రెండ్రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం**

**జీహెచ్ఎంసీ, హైడ్రాతోపాటు, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తం**

## దసరా పండుగ వేళ ఉద్యోగులకు తీపి కబురు చెప్పిన ప్రభుత్వం

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) దసరా నవరాత్రుల వేళ రేవంత్ రెడ్డి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. పలువురు ఉద్యోగులకు దసరా కానుక ప్రకటించింది. అందులో భాగంగా రాష్ట్రంలో భూ భారతి ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్‌కు కాంట్రాక్ట్ ఉద్యోగులుగా ప్రభుత్వం గుర్తించింది. దీంతో 708 మంది ఎఫ్‌టీఎస్‌లను టీజీటీఎస్ కాంట్రాక్టు ఉద్యోగులుగా మారుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అలాగే ఆ యా ఉద్యోగుల జీతాలు పెంచుతూ గురువారం ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో కాంట్రాక్ట్ ఉద్యోగులు -2లో

## బీఆర్ఎస్‌కు నూకలు చెల్లాయి

- వాటాల తేడాలు రావడంతోనే కేసీఆర్ కుటుంబంలో కల్లోలం
- ఆ పార్టీని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరు : మహేశ్‌కుమార్‌గౌడ్



(తెలంగాణ పత్రిక ప్రతినిధి) బీఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంలో నూకలు చెల్లాయని, ఆ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. వచ్చే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలవడం తథ్యమని ఆశాభావం వ్యక్తంచేశారు. కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణను వంతులవారీగా పంచుకున్నారని.. ఇప్పుడు వాటాల దగ్గర తేడా రావడంతో కొట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు.జూబ్లీహిల్స్‌లో ఒక్క సామాజికవర్గానికే కాకుండా అందరికీ సంక్షేమం, అభివృద్ధి అమలు చేస్తున్నామని తెలిపారు. జూబ్లీహిల్స్ ఎన్నికపై సర్వేలు చేస్తున్నామని.. సర్వేలో ఎవరూ ముందుంటే వారికే సీటు ఇస్తామని క్లారిటీ ఇచ్చారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో గెలిచే వారికి సీటు ఇస్తామని స్పష్టం చేశారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని - మిగతా2లో



### ఐఏఎస్ స్మితాసబర్వాల్‌కు

## హైకోర్టులో ఊరట

- ఘోష్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవద్దని ఆదేశం

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) ప్రస్తుతం రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారిన ఘోష్ కమిషన్ నివేదికపై పలువురు ఇప్పటికే కోర్టు మెట్లు ఎక్కారు. ఈనేపథ్యంలో సీనియర్ ఐఏఎస్ అధికారిణి స్మితాసబర్వాల్ హైకోర్టును ఆశ్రయించగా ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా ఆమెపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని న్యాయస్థానం ఆదేశాలు జారీచేసింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఘోష్ కమిషన్ విచారణ జరిపి ప్రభుత్వానికి సమర్పించిన నివేదిక అమలును నిలిపివేయాలంటూ స్మితా సభర్వాల్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌పై వాదనలు విన్న ధర్మాసనం..- మిగతా12లో



## మంత్రి కొండా సురేఖతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ భేటీ

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) దేవాదాయ శాఖ భూముల పరిరక్షణ విషయంలో హైడ్రా సాయం చేయాలని రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కోరారు. దేవాదాయ శాఖ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని పరిక్షించేందుకు ఇప్పటికే డీజీపీఎస్ సర్వే చేపడుతున్నట్టు చెప్పారు. మంత్రి కొండా సురేఖతో గురువారం సచివాయలంలోని మంత్రి చాంబర్‌లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ భేటీ అయ్యారు. - మిగతా2లో

## ప్రాంతీయ పార్టీలకే ప్రాంతాలపై ప్రేమ ఉంటుంది

- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత
- కవిత ఎపిసోడ్ లో కీలక పరిణామం
- హర్యానా ప్రాంతీయ పార్టీ వేదికపై కవిత ప్రత్యక్షం



తెలంగాణ పత్రిక ప్రతినిధి, సెప్టెంబర్ 25

ప్రాంతీయ పార్టీలకే ప్రాంతాలపై ప్రేమ ఉంటుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఇన్ని సంవత్సరాలుగా పరిపాలన చేస్తున్నా అవి హర్యానా ప్రజలకు చేసిందేమీ లేదని దుయ్యబట్టారు. గురువారం హర్యానాలోని రోహ్తక్ లో జరిగిన ఇండియన్ నేషనల్ లోక్ దళ్ (ఐ ఎన్ ఎల్ డి) పార్టీ - మిగతా2లో

### సృష్టి ఫెర్టిలిటీ కేసులో

## ఈడీ ఎంటర్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి)

సరోగసి పేరుతో పిల్లల ట్రాఫికింగ్‌కు పాల్పడిన సృష్టి ఫెర్టి లిటీ సెంటర్ అక్రమాల వ్యవహా రంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా సంచల నంగా మారిన ఈ కేసులోకి ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రవేశించి ంది.- మిగతా2లో

## దేశాభివృద్ధికి జాతీయ రహదారుల పాత్ర కీలకం

- రూ.30 వేల కోట్లతో రోడ్ల నిర్మాణానికి కేంద్రం ఆమోదం
- రాష్ట్రంలో రూ. 550 కోట్లతో నూతన రహదారుల నిర్మాణం
- రూ.860 కోట్లతో 422 కి.మి. రోడ్లను రాష్ట్రానికి మంజూరు
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో రహదారులపై చర్చ
- మీడియా సమావేశంలో వెల్లడించిన కిషన్ రెడ్డి
- కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు బిజెపి ఫోబియా పట్టుకుందని విమర్శలు 2



### మద్యం దుకాణాల కేటాయింపు

## షెడ్యూల్ ఖరారు



(తెలంగాణ పత్రిక ప్రతినిధి) మద్యం దుకాణాల కేటాయింపు, షెడ్యూల్‌కు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 2,620 మద్యం దుకాణాలకు శుక్రవారం నుంచి అక్టోబర్ 18వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు మార్గదర్శకాల్లో ప్రభుత్వం పేర్కొంది. ఇక అక్టోబర్ 23వ తేదీన లాటరీ పద్ధతిలో దుకాణాలను కేటాయించనున్నారు. 2025 డిసెంబర్ 1 నుంచి 2027 నవంబర్ 30వ తేదీ వరకు - మిగతా12లో

### అల్పపీడన ప్రభావంతో

## మళ్లీ వర్షాలు

- రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు
- హైదరాబాద్ వాతావరణకేంద్రం హెచ్చరిక
- ములుగు జిల్లాలో ఎడతెరిపి లేకుండా వాన

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) తెలంగాణలో రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈశాన్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతుందని.. దానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సగటున సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల వరకు విస్తరించిందని ఉందని పేర్కొంది. రాగల 24గంటల్లో పశ్చిమ-వాయువ్య దిశగా వాయువ్య బంగాళాఖాతం వైపు కదిలే అవకాశం ఉందని తెలిపింది. తూర్పు-మధ్య దానికి ఆనుకొని ఉన్న ఉత్తర బంగాళాఖాతం మీదుగా మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది.26వ తేదీ వరకు పశ్చిమ-మధ్య బంగాళాఖాతం, దక్షిణ ఒడిశా-ఉత్తరాంధ్ర తీర - మిగతా2లో




## లక్షా 22వేల కోట్ల అణుశక్తి, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శ్రీకారం

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) భారత ప్రధాని నరేంద్ర మోదీ రాజస్థాన్‌లో రూ.1,22,100 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. ఈ ఉదయం రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మతో కలిసి పీటీ దీన్‌దయాల్ ఉపాధ్యాయ జయంతి ఉత్సవాల్లో మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ.. - మిగతా2లో

### సోషల్ మీడియాలో ఆ పోస్టులు పెడితే

## కఠిన చర్యలు: డీజీపీ జితేందర్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి)




సోషల్ మీడియా లో సైబర్ నేరాలకు పాల్పడుతున్న వారికి తెలంగాణ డీజీపీ జితేందర్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు డీజీపీ. సైబర్ నేరాలకు పాల్పడుతున్న వారిపై రౌడీషీట్లు, హిస్టరీ షీట్లు, సస్పెక్ట్ షీట్లు తెరవాలని ఆదేశించారు. ఈ మేరకు తెలంగాణలోని అన్ని పోలీస్ స్టేషన్లకు ఉత్తర్వులు జారీ చేశారు డీజీపీ జితేందర్.కాగా, ఇటీవల సోషల్ మీడియాలో సైబర్ నేరాలు పెరిగిపోతున్న విషయం తెలిసిందే. ఎంతోమంది అమాయకులు వీటి బారీన పడుతున్నారు. ఈ క్రమంలో తెలంగాణ పోలీసులు సైబర్ నేరాలపై - మిగతా2లో

# స్థానిక ఎన్నికలపై బిఆర్ఎస్ అప్రమత్తం

-మొదటి పేజీ **తరువాయి:** ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. అందరితో మమేకమై ఉండే గెలుపు గుర్రాలకు పోటీకి అవకాశం కల్పించేలా చూడాలని సూచించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని.. ప్రజలు భారత రాష్ట్ర సమితి, కేసీఆర్ వైపు ఎదురు చూస్తున్నారన్నారు. హామీలు అమలు చేయకపోవడం, ప్రభుత్వ వైఫల్యాలు, స్థానిక సమస్యల్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. పల్లె ప్రగతి పేరిట గ్రామీణ ప్రాంతాల్లో భారత రాష్ట్ర సమితి హయాంలో చేసిన కార్యక్రమాలు, వాటి ఫలితాలు.. ఇప్పుడు పల్లెల్లో పరిస్థితిని కూడా ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని వివరించారు. బతుకమ్మ పండుగకు కూడా రాష్ట్ర ప్రభుత్వం సరైన ఏర్పాట్లు- చేయలేదని, తెలంగాణ సంస్కృతి పట్ల కాంగ్రెస్ నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. స్థానికంగా భారత రాష్ట్ర సమితి నేతల ద్వారా బతుకమ్మ కోసం ఏర్పాట్లు- చేసేలా చూడాలని సూచించారు.అదే సందర్భంలో ప్రజలతో నిత్యం సంబంధాలు నెరుపుతూ ముందుడాలని అన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు వేగంగా అడుగులు

-మొదటి పేజీ **తరువాయి:** బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన ప్రక్రియను ప్రభుత్వం ఇప్పటికే పూర్తి చేసింది. ఈరోజు రాత్రి జిల్లా కలెక్టర్లకు జీవోను పంపనున్నట్లు సమాచారం.ఆ వెంటనే 27వ తేదీన పొలిటికల్ పార్టీలతో కలెక్టర్లు మీటింగ్‌లు ఏర్పాటు చేసి,రిజర్వేషన్లను పబ్లిష్ చేసేలా ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది.దీని ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం గెజిట్‌ను ప్రచురించి ఈనెల 28వ తేదీ కల్లా రాష్ట్ర ఎన్నికల సంఘానికి అందజేయనున్నట్లు సమాచారం. ఆ మరుసటి రోజు 29వ తేదీన రాష్ట్ర ఎన్నికల సంఘం ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్‌ను ప్రకటించే అవకాశం ఉంది. రిజర్వేషన్ల గెజిట్ ప్రచురించేంత వరకు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడా ఇబ్బందులు రాకుండా పకడ్బందీగా ప్లాన్ చేసుకోవాలని ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించినట్లు తెలిసింది. ఎన్నికల ప్రక్రియను ఒకసారి మొదలు పెట్టిన తరువాత కోర్టులు పెద్దగా జోక్యం చేసుకోకపోవచ్చునన్న భావనలో అధికారులు ఉన్నారు.వాస్తవానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పంపిన బిల్లు ఇంకా ఆమోదం పొందలేదు. ఈ బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉంది.ఈ నేపథ్యంలో బీసీల రిజర్వేషన్ల కోసం జీవో ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తుంది.స్థానిక సంస్థల ఎన్నికలకు రెండు మూడు రోజుల్లో షెడ్యూల్ విడుదలయ్యే అవకావం ఉన్న నేపథ్యంలో రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన పోలింగ్ అధికారుల(పీవో)ను నియమించాలని కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శి లేఖలు రాశారు.నియమించిన పీవోలకు రెండు రోజుల పాటు జిల్లాల వారీగా శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.ఈనెల 26, 27తేదీలలో డివిజన్ల వారీగా శిక్షణ ఏర్పాట్లు చేశారు.

# దేశాభివృద్ధికి జాతీయ రహదారుల పాత్ర కీలకం

-మొదటి పేజీ **తరువాయి:** దేశాభివృద్ధికి జాతీయ రహదారుల పాత్ర చాలా కీలకమని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో కూడా అభివృద్ధికి సరైన అడుగులు పడుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..వివిధ రాష్ట్రాలతో తెలంగాణకు జాతీయ రహదారులు అనుసంధానం అయ్యాయని, జాతీయ రహదారుల నిర్వహణ వల్ల దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు తగ్గాయని తెలియజేశారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమై తెలంగాణ రహదారులపై చర్చించానని, రాష్ట్రంలో రూ. 550 కోట్లతో నూతన రహదారులకు నిర్మాణం చేపట్టాం అని పేర్కొన్నారు. రూ.860 కోట్లతో 422 కి.మి. రోడ్లను రాష్ట్రానికి మంజూరు చేశామని, రూ.30 వేల కోట్లకు పైగా నూతన జాతీయ రహదారుల నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపిందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధిగా.. తెలంగాణ రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు రావాలని, ప్రజలకు మేలు జరగాలని కోరుకునే వ్యక్తుల్లో ముందువరసలో నేనుంటాను.. మా మంత్రిత్వ శాఖలో.. తెలంగాణ ప్రాజెక్టులకోసం స్పెషల్ సెల్ ఏర్పాటు చేసుకుని.. అన్నిరకాల అభివృద్ధి పనులను మానిటర్ చేస్తున్నాను.. మా పార్టీ తెలంగాణ అభివృద్ధికి చిత్త శుద్ధితో పనిచేస్తుంది.. రీజనల్ రింగ్ రోడ్డు, హైదరాబాద్ మెట్రో విషయంలో.. అందరికంటే ముందే మేం ప్రొయాక్టివ్ గా వ్యవహరించామని తెలిపారు. ట్రిపుల్ ఆర్ కు ముందుగానే కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది.. మెట్రో విషయంలో.. రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయాలి.. ఆర్థిక సంస్థలు రుణాలు ఇస్తున్నప్పుడు.. చాలా విషయాలపై స్పష్టత కావాలని అడుగుతారు.. మెట్రో విషయంలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిని కలిసినపుడు.. వారు చాలా స్పష్టంగా చెప్పారు.. ఇప్పుడు మెట్రో రైల్ నిర్వహిస్తున్న ఎల్ అండ్ టి కొత్తగా నిర్మాణం చేపట్టనున్న కంపెనీ మధ్య ఏమైనా ఒప్పందం జరిగిందా అని ప్రశ్నించారు.. హైదరాబాద్ మెట్రో ఇప్పటికే నష్టాల్లో నడుస్తోంది.. ఇది రాష్ట్ర ప్రభుత్వంలోని అంశం. అది రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారం. దీన్ని వారే తేల్చుకోవాలి.. మెట్రో అంశానికి అన్నిరకాలుగా మా సహకారం ఉంటుందని కిషన్ రెడ్డి తెలిపారు. కాళేశ్వరం పై సీబీఐ ప్రతిపాదనలు అందాయని పరిశీలనలో ఉందని తెలిపారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు బీజేపీ ఫోబియా పట్టుకుంది... రెండు పార్టీలు అర్థం పర్థం లేకుండా, ఆధారాల్లేకుండా.. మాట్లాడుతున్నారు. మీరు మాకు నీతులు చెప్పాల్సిన అవసరం లేదు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా.. మేం ఇండిపెండెంట్ గా ముందుకెళ్తాం.. ఈ రెండు పార్టీలకు ప్రత్యామ్నాయంగా.. బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చే దిశగా పనిచేస్తున్నాం.. బీసీ రిజర్వేషన్ పెరగాలని అసెంబ్లీలో మద్దతిచ్చాం.. ఇది కేంద్ర ప్రభుత్వం పరిధిలోని అంశం కాదు. కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో పేర్కొన్నట్లుగా.. 42శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ఇదే సందర్భంలో సీఎం రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీపై ప్రతి ఒక్కరూ ఆరోపణలు చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీల నేతలు విచిత్రమైన మానసిక వ్యాధితో బాధపడుతున్నారని అన్నారు. వాళ్లకు బిజెపి ఫోబియా పట్టుకుందన్నారు. చిల్లర మాటలు, అవగాహన లేకుండా, ఆధారాలు లేకుండా మాట్లాడుతున్నారని తెలిపారు. బిజెపికి తెలంగాణలో ఎవరితో కలవాల్సిన అవసరం లేదన్నారు. కెసిఆర్, కేటీఆర్, బిఆర్ఎస్, కాంగ్రెస్‌లతో బిజెపి ఎప్పుడు కలవదని స్పష్టం చేశారు. కలిసి కాపురాలు చేసింది మీరు.. ఎన్నికల్లో పొత్తులు పెట్టుకుంది మీరు.. మంత్రి పదవులు పంచుకుంది మీరు.. బిజెపికి ఎటువంటి అవసరం లేదని ఫైర్ అయ్యారు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా స్వతంత్రంగా పోటీ- చేస్తాం.. టిఆర్ఎస్, కాంగ్రెస్లకు ప్రత్యామ్నాయంగా అధికారంలోకి వచ్చేందుకే మా ప్రయత్నం చేస్తామని కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి వ్యవహారశైలి సమంజసంగా లేదు. జెన్ జీ విషయంలో కేటీఆర్ వ్యాఖ్యలు దేశద్రోహ వ్యాఖ్యలు.. నేపాల్ లో జరిగినట్లుగా.. పీఎం ఇంటిపైనా, మంత్రుల ఇంటిపైనా.. న్యాయస్థానాలపైనా దాడులు జరిగినట్లుగా.. ఇక్కడ జరగాలని కేటీఆర్ భావిస్తున్నారా? బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఇక్కడ అమలవుతోంది.. దేశంలో సమర్థవంతమైన నాయకత్వం ఉంది. అభివృద్ధి వేగవంతంగా సాగుతోంది. ప్రపంచ దేశాలతో పోలిస్తే.. మనం వేగంగా పురోగతి సాధిస్తున్నాం. ఇలాంటి పరిస్థితుల్లో.. కొందరు దివాళాకోరు మాటలు మాట్లాడం సరికాదు. ప్రజలు ఇలాంటి వ్యాఖ్యలను ఖండించాలని సంచలన వ్యాఖ్యలు చేశారు.

# అల్పపీడన ప్రభావంతో మళ్లీ వర్షాలు

-మొదటి పేజీ **తరువాయి:** 26వ తేదీ వరకు పశ్చిమ-మధ్య బంగాళాఖాతం, దక్షిణ ఒడిశా-ఉత్తరాంధ్ర తీర ప్రాంతాల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని పేర్కొంది.27వ తేదీ నాటికి తీరం దాటే అవకాశం ఉందని తెలిపింది. ఏపీ, తెలంగాణ మీదుగా సముద్రమట్టానికి ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు పడే సూచనలున్నాయని వివరించింది. శుక్రవారం నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నారాయణపేట, నారాయణపేట జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. అలాగే, శని-ఆదివారాల్లోనూ పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది. ఇదిలావుంటే ములుగు జిల్లాల్లో వర్షం దంచి కొట్టింది. గురువారం తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా వాన పడుతున్నది. జిల్లాలోని వెంకటాపురం, వాజేడు, మంగపేట, ఏటూరు నాగారం, తాడ్వాయి, ములుగు, గోవిందరావుపేట, మల్లంపల్లి మండలాల్లో ఆగకుండా వాన కురిసింది. దీంతో వాగులు వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నారు. లోతట్టు- ప్రాంతాలు జలమయ మయ్యాయి. పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తారు వానలు పడుతాయని తెలిపింది. 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతుందని పేర్కొంది. శుక్రవారం ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఇక శనివారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు- తెలిపింది. నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది.

# భూభారతి కాంట్రాక్టు ఉద్యోగులకు వేతనాలు పెంపు

-మొదటి పేజీ **తరువాయి:** వారికి నెలకు రూ.12 వేల ఉన్న జీతాన్ని రూ.28,148లకు పెంచుతూ ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇంతటి నిర్ణయం తీసుకున్న సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఫీల్డ్ స్టాఫ్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. తమ చిరకాల కోరిక నెరవేర్చిన ప్రభుత్వానికి, సిసిఎల్ఏ లోకేష్‌కుమార్, సిఎమ్మార్వో పిడి మకరందం, తెలంగాణ ఉద్యోగుల జేఏసి చైర్మన్ లచ్చిరెడ్డిలకు తెలంగాణ భూ భారతి ఫీల్ టెక్నికల్ స్టాఫ్ (ఎఫ్‌టిఎస్) అసోసియేషన్ కృతజ్ఞతలు తెలిపింది. ప్రభుత్వానికి కృతజ్ఞతలు ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్‌నకు శుభాకాంక్షలు తెలంగాణ ఉద్యోగ జేఏసి చైర్మన్ వి.లచ్చిరెడ్డిదఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్ సమస్యను పరిష్కరించి వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కకు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, ఐటీ మినిస్టర్ శ్రీధర్‌బాబుకు సిసిఎల్ఏ కమిషనర్‌కు, రెవెన్యూ సెక్రటరీకి, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఫీల్ టెక్నికల్ స్టాఫ్‌నకు వి.లచ్చిరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మున్ముందు మరింత బాధ్యతగా, పారదర్శకమైన సేవలను అందించాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే ప్రతినెలా ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్‌నకు రూ.21,446 వేతనం అందనుంది. ప్రభుత్వ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా 708 మందికి మేలు జరుగుతుందని ఆయన తెలిపారు.

# బీఆర్ఎస్‌కు నూకలు చెల్లాయి

-మొదటి పేజీ **తరువాయి:** ఏడాది కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతగానో అభివృద్ధి చేశామని చెప్పుకొచ్చారు. గురువారం ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్ చేశారు మహేష్ కుమార్ గౌడ్. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో చాలామంది రేసులో ఉన్నారని చెప్పుకొచ్చారు. సీఎన్ రెడ్డి, బాబా ఫసియుద్దీన్, నవీన్ యాదవ్ , బొంతు రామ్మోహన్‌లతో సహ పలువురు జూబ్లీహిల్స్ టికెట్ అడుగుతున్నారని గుర్తుచేశారు. స్థానికులకు జూబ్లీహిల్స్ టికెట్ ఇవ్వాలనే డిమాండ్ ఉందని తెలిపారు. మంత్రుల కమిటీ, సర్వే ఫలితాల ఆధారంగా నిర్ణయాలు ఉంటాయని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ కూడా కాంగ్రెస్ ఖాతాలోకే వస్తోందని చెప్పుకొచ్చారు. గతంలో కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిందని గుర్తుచేశారు. గాంధీ భవన్‌లో మంత్రుల ముఖాముఖి కార్యక్రమం చాలా బాగా జరుగుతోందని చెప్పుకొచ్చారు. గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ అధ్యక్షతన తెలంగాణ డీసీసీల అంశంపై సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. రాహుల్ గాంధీ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ఏఐసీసీ కొత్తగా ఎంపిక చేసిన 22 మంది అబ్జర్వర్లు హాజరవుతారని తెలిపారు. అక్టోబర్ 4వ తేదీన 22 మంది అబ్జర్వర్లు తెలంగాణలో పర్యటిస్తారని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. హైడ్రాతో సామాన్యుడికి ఇబ్బంది లేదు. కబ్జా చేసిన వారికే హైడ్రాతో ఇబ్బందులు. ప్రభుత్వ భూమి పోకుండా ఉండేలా హైడ్రా పని చేస్తుంది. సీఎం రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి ఇల్లు హైడ్రా కూలగొట్టడానికి వెళ్లింది, కానీ కోర్టు ఆర్డర్ స్థానికులు తీసుకొచ్చారు ఆగిపోయింది. తన, మన భేదం లేకుండా హైడ్రా పని చేస్తోంది. పీసీసీ పాదయాత్ర సీఎం రేవంత్ రెడ్డికి, ఇన్‌చార్జ్ మీనాక్షి నటారాజన్‌కి తెలియకుండా చేశారని కొందరు గతంలో ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ నాలుగు ముక్కలు అయింది. బీఆర్ఎస్ మళ్లీ పునర్జీవం పోసుకోదు. ఏం చూసి బీఆర్ఎస్‌ను ప్రజలు ఆదరిస్తారు. కేసీఆర్ ఫామ్ హౌస్‌కే పరిమితం అయ్యారు. బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి బీజేపీ నాయకులకు ఉంటే ఒక్కరోజులో బీసీ బిల్లుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపొచ్చు ' అని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి అన్నిటిపైన సీబీఐ విచారణ జరిపితే బాగుంటుంది. కవితది ఆస్తుల పంచాయితీ. కాంగ్రెస్‌తో కవితకు ఏలాంటి సంబంధం లేదు. కవితకు ప్రజల్లో ఏం ఇమేజ్ ఉంది ?. దోపిడీ చేసిన వారిని ప్రజలు ఎందుకు ఆదరిస్తారు. ఫోన్ ట్యాపింగ్ పెద్ద కేసు, అందరి వాయిస్‌లు రికార్డు చేశారు. నాది, రేవంత్‌రెడ్డిది రెండున్నరేళ్ల నుంచి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేసింది. నేను వాడిన జియో సిమ్ కార్డు నెంబర్ జియోసంస్థకు గత కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చింది. జియో సంస్థకు రాసిన లేఖ కూడా దొరికింది. ఫోన్ ట్యాపింగ్ చేసి కేసీఆర్, కేటీఆర్ వ్యూహ రచన చేసి గత ఎన్నికల్లో గెలిచారు. ఫార్ములా ఈ కారు రేసు కేసులో కేటీఆర్ అరెస్ట్ తప్పదు.. క్లియర్ ఆధారాలు ఉన్నాయి' అని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# దసరా పండుగ వేళ

-మొదటి పేజీ **తరువాయి:** కాంట్రాక్ట్ ఉద్యోగులుగా ప్రభుత్వం గుర్తించింది. దీంతో 708 మంది ఎఫ్‌టీఎస్‌లను టీజీటీఎస్ కాంట్రాక్టు ఉద్యోగులుగా మారుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అలాగే ఆ యా ఉద్యోగుల జీతాలు పెంచుతూ గురువారం ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో కాంట్రాక్ట్ ఉద్యోగులు అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు కొనగాల మహేష్ స్పందిస్తూ.. సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# సృష్టి ఫెర్టిలిటీ కేసులో ఈడీ ఎంటర్

-మొదటి పేజీ **తరువాయి:** హైదరాబాద్ పోలీసులు నమోదుచేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ కేసు ఫైల్ చేసింది. సంతానం లేని దంపతుల నుంచి సరోగసి పేరుతో డాక్టర్ నమ్రత భారీగా నగదు వసూలు చేసినట్లు విచారణలో వెల్లడైంది. ఈ నేపథ్యంలో ఆమెను ఈడీ అధికారులు ప్రశ్నించనున్నారు. అబార్షన్ కోసం ఆసుపత్రికి వచ్చే గర్భిణీలకు నగదు ఆశ చూపి ప్రసవం తర్వాత వారి పిల్లల్ని డాక్టర్ నమ్రత కోనుగోలు చేసేవారు. అనంతరం సరోగసి ద్వారా పుట్టిన బిడ్డగా పిల్లలు లేని దంపతులను నమ్మించి పెద్ద ఎత్తున నగదు వసూలు చేశారు. నాలుగేండ్లలో దాదాపు రూ.500 కోట్ల వరకు లావాదేవీలు జరిపినట్లు అధికారులు గుర్తించారు. సికింద్రాబాద్‌తోపాటు విశాఖపట్నంలో ఫెర్టిలిటీ సెంటర్లు ఏర్పాటు చేసిన డాక్టర్ నమ్రత.. ఏజెంట్ల సాయంతో గర్భస్రావం చేయించుకోవాలని దవాఖానకు వచ్చే పేద మహిళలను లక్ష్యంగా చేసుకుని ఈ దందా కొనసాగించారు. ఈ నేపథ్యంలో డాక్టర్ నమ్రతను ఈడీ అధికారులు ప్రశ్నించనున్నారు.

# భారీ వర్షాలున్నాయి.. అప్రమత్తంగా ఉండండి: సీఎం రేవంత్

-మొదటి పేజీ **తరువాయి:** తెలంగాణలో రానున్న రెండ్రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేశారు. వర్షాలపై నిరంతరం మానిటర్ చేయాలని సూచించారు. మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశముందని, నిరంతరం జాగ్రత్తగా ఉండాలని అధికారులను రేవంత్ ఆదేశించారు. అన్ని జిల్లాల కలెక్టర్లు హై అలెర్ట్‌గా ఉండి పరిస్థితిని సమీక్షించాలని కోరారు.అవసరమైతే లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందుగానే ఖాళీ చేయించి, పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. అన్ని కాజ్ వేలను పరిశీలించాలని, రోడ్లపై వరద నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందస్తుగానే ట్రాఫిక్‌ను క్లియర్ చేయాలన్నారు. విద్యుత్ శాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అంతరాయం లేకుండా కరెంట్ సరఫరా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. వేలాడే వైర్లను తొలగించటంతో పాటు, ఎలాంటి ప్రాణాపాయం జరగకుండా చూడాలన్నారు.దసరా సెలవులు ఉన్నప్పటికీ విద్యా సంస్థలు కూడా వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని కోరారు. హైదరాబాద్‌లో జీహెచ్ఎంసీ, హైడ్రాతోపాటు, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# ప్రాంతీయ పార్టీలకే ప్రాంతాలపై ప్రేమ ఉంటుంది

-మొదటి పేజీ **తరువాయి:** గురువారం హర్యానాలోని రోహ్తక్ లో జరిగిన ఇండియన్ నేషనల్ లోక్ దళ్ (ఐ ఎన్ ఎల్ డి) పార్టీ వ్యవస్థాపకులు మాజీ ప్రధాని చౌదరి దేవిలాల్ 112వ జయంతి వేడుకల్లో కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ ఈ దేశంలో, హర్యానాలో రైతు వ్యతిరేక ప్రభుత్వం ఉందని ధ్వజమెత్తారు. రాబోయే రోజుల్లో ఇక్కడ ఐఎన్ఎల్డి అధికారంలోకి రాబోతున్నదనే విశ్వాసం తనకు ఉందని స్పష్టం చేశారు. హర్యానాలోని బీజేపీ ప్రభుత్వం రైతులకు ఇచ్చే విద్యుత్ పై తీవ్ర భారం మోపే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. అదే తెలంగాణలో కేసీఆర్ రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చారని చెప్పారు. హర్యానాలో ఐఎన్ఎల్డి అధికారంలోకి వస్తే హర్యానా ప్రజలకు ఉచిత విద్యుత్ ఇస్తామని ఐఎన్ఎల్డి చీఫ్ అభాయ్ సింగ్ చౌతాలా రైతులకు హామీ ఇవ్వాలని వేదికపై నుంచే కవిత సూచించారు. కవిత రాజకీయ వ్యూహంపై చర్చ బిఆర్ఎస్ కు రాజీనామా చేసిన కవిత రాజకీయ భవిష్యత్తుపై పొలిటికల్ సర్కిల్స్ లో విస్తృతంగా చర్చ జరుగుతోంది. ఇటువంటి పరిస్థితుల్లో కవిత హర్యానాలో ప్రాంతీయ పార్టీ ఐఎన్ఎల్డి కార్యక్రమంలో పాల్గొనడం ఆసక్తిగా మారింది. ఈ సమావేశానికి కవిత హాజరు కావడం వెనుక భవిష్యత్తు వ్యూహం ఏదైనా ఉందా అనే చర్చ విస్తృతంగా జరుగుతోంది. హర్యానా గడ్డపై బీజేపీ కాంగ్రెస్ వంటి జాతీయ పార్టీలను టార్గెట్ చేసిన కవిత ప్రాంతీయ పార్టీల పట్ల సానుకూలత ప్రకటించారు. ఈ నేపథ్యంలో కవిత పొలిటికల్ స్ట్రాటజీ ఎలా ఉండబోతున్నది అనేది ఆసక్తిగా మారింది. కవిత విహాలు ఎలా ఉండబోతున్నాయి కాలమే చెప్పాలి.

# లక్షా 22వేల కోట్ల అణుశక్తి, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శ్రీకారం

-మొదటి పేజీ **తరువాయి:** ఈ సందర్భంగా మోదీ.. దీన్ దయాల్ కు పుష్పాంజలి ఘటించారు.అనంతరం రాష్ట్రంలో నిర్మించిన, నిర్మించబోతోన్న ప్రధాన ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. వీటిలో మహీ బన్స్వారా అణుశక్తి ప్రాజెక్టు కీలకమైంది. ఇది రూ.42,000 కోట్ల బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఇందులో నాలుగు 700 మెగావాట్ ప్రెషరైజ్డ్ హెవీ వాటర్ రియాక్టర్లు ఉంటాయి. ఈ ప్రాజెక్టులు దేశ స్థిరమైన అభివృద్ధి, పర్యావరణ లక్ష్యాలకు కట్టుబడి ఉన్నాయని, ఇవి.. దేశ భవిష్యత్తును మార్చుతాయని మోదీ చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడిన రాజస్థాన్ ముఖ్యమంత్రి.. రాష్ట్రంలో అభివృద్ధి త్వరగా జరుగుతుందని, ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో ఉపాధి, ఆర్థిక వ్యవస్థలు బలపడతాయని భజన్‌లాల్ శర్మ అన్నారు.

# సోషల్ మీడియాలో ఆ పోస్టులు పెడితే కఠిన చర్యలు: డీజీపీ జితేందర్

-మొదటి పేజీ **తరువాయి:** తెలంగాణ పోలీసులు సైబర్ నేరాలపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ నేపథ్యంలోనే సైబర్ నేరాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదల పెట్టవద్దని డీజీపీ జితేందర్ ఆదేశించారు. ఇలా చేస్తే సైబర్ నేరాలకు అడ్డుకట్టు వేయవచ్చని పోలీసులు భావిస్తున్నారు.

# మంత్రి కొండా సురేఖతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ భేటీ

-మొదటి పేజీ **తరువాయి:** ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ బతుకమ్మ కుంట పునరుద్ధరణ విషయంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను మంత్రి అభినందించారు. బతుకమ్మ కుంట పునరుద్దరణ విజయంతంగా పూర్తి చేసినందుకు శభాష్ అంటూ కితాబు ఇచ్చారు. అయితే, తన పరిధిలో ఉన్న దేవాదాయ శాఖలోని భూముల పరిరక్షణకు హైడ్రా సాయం అవసరమని మంత్రి గుర్తు చేయగా ముఖ్యమంత్రి అనుమతితో చర్యలు తీసుకుంటామని రంగనాథ్ వివరణ ఇచ్చారు. అందుకోసం ప్రభుత్వ పరంగా శాఖ పరంగా కావాల్సిన సాంకేతిక అంశాలపై దృష్టి సారిస్తామని చెప్పారు. హైడ్రా వచ్చాక చేపట్టిన పనుల వివరాలను రంగనాథ్ మంత్రికి సమగ్రంగా వివరించారు. అయితే, మంచి పనులు చేసే సందర్భంగా కొన్ని ఇబ్బందులు ఎదరవుతాయని అన్నారు. కానీ సామూహిక ప్రయోజనంలో భాగంగా చేశారని మంత్రి సురేఖ కొనియాడారు. హైడ్రా చేస్తున్న పనులు రానున్న కాలంలో అందరికీ తెలుస్తాయని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ వరంగల్ నాలాల ఆక్రమణలను కూడా రంగనాథ్‌తో చర్చించారు. వాటిని పరిష్కరించేందుకు తమకు సహకరించాలని కోరారు. అందుకు ఆయన సుముఖత తెలిపారు. కాగా, బతుకమ్మ కుంట వేడకులకు మంత్రి సురేఖను రంగనాథ్ ఈ సందర్భంగా ఆహ్వానించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం లో కలతప్పిన గ్రామాలు కనిపించని పండుగ వాతావరణం

**-బతుకమ్మ ఉత్సవాల ఏర్పాటుకు గ్రామపంచాయతీలకు సరిపడ నిధులు కేటాయించని కాంగ్రెస్ ప్రభుత్వం...**

**-గ్రామాలలో బతుకమ్మ దసరా ఉత్సవాల ఏర్పాట్లకు నిధులు లేక మానసిక క్షోభకు గురి అవుతున్న పంచాయతీ కార్యదర్శులు,అధికారులు..**

**-కాంగ్రెస్ ప్రభుత్వంలో కలతప్పిన గ్రామాలు , నిధులు లేక లోపించిన పారిశుధ్యం..**

**-అన్ని గ్రామాలలో బతుకమ్మ ఉత్సవాల ఏర్పాట్లలో పాల్గొనాలని**

**-బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు,మాజీ ప్రజాప్రతినిధులకు పిలుపునిచ్చిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి**



నర్సంపేట సెప్టెంబర్ 25 తెలంగాణ పత్రిక

తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలబడి ఆడపడుచులకు ఆత్మ గౌరవ ప్రతీకగా ప్రపంచ ప్రఖ్యాతి పొందిన బతుకమ్మ పండగ నేడు గ్రామాలలో కలతప్పింది, కాంగ్రెస్ ప్రభుత్వం బతుకమ్మ ఉత్సవాలకు సరిపడా నిధులు కేటాయించకపోవడంతో గ్రామాలలో ఉన్న పంచాయతీ కార్యదర్శులు చందాల ద్వారా గ్రామ పెద్దల ద్వారా నిధులు సేకరించి బతుకమ్మ ఉత్సవాలకు ఏర్పాట్లు చేసుకునే దుస్థితి నేడు తెలంగాణలో కనబడుతుంది ,కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధ పాలన వలన గ్రామపంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది అప్పులు తెచ్చి గ్రామాలలో పరిశుద్ధ పనులు చేస్తున్నారు, డీజిల్ కు డబ్బులు లేక ట్రాక్టర్లను నడపడం లేదు బ్లీచింగ్ పౌడర్ ,ఫాగింగ్ వీధిలైట్ల మరమ్మత్తులను పట్టించుకునే వారే లేరు..గ్రామాలలో బతుకమ్మ ఉత్సవాలకు ఏర్పాట్లు చేయలేమని ప్రభుత్వానికి తెలియజేసినప్పటికీ ఆదనంగా పండగ కోసం సరిపడా నిధులు కేటాయించలేదు, గత బిఆర్ఎస్ పాలనలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బతుకమ్మ ఉత్సవాలను అంగరంగ వైభవంగా ప్రపంచానికి బతుకమ్మ ప్రాముఖ్యతను చాటి చెప్పే విధంగా నిర్వహించినారు.గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాల నిధులు రాక గ్రామపంచాయతీలలో పాలక మండలి లేక బతుకమ్మ ఉత్సవాల ఏర్పాట్లు సరిగా జరగడం లేదు. గ్రామాలలో పంచాయతీ సిబ్బందికి జీతాలు ఇవ్వలేకపోవడంతో పారిశుధ్యం లోపించి గ్రామాలు కలతప్పినవి. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు,మాజీ ప్రజా ప్రతినిధులు జెడ్పిటిసిలు సర్పంచ్లు ఎంపీటీసీలు వార్డు మెంబర్లు పార్టీ నాయకత్వం గ్రామాలలో బతుకమ్మ ఉత్సవాలకు చురుగ్గా ఏర్పాట్లు చేయాలని తమ ఆర్థిక స్తోమతను బట్టి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి ఆడపడుచుల ఆశీర్వాదం పొందాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు....

## వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలి







**-కేశవపట్నం లో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం.**

**-82 ద్విచక్ర వాహనాలు, 18 ఆటోలు,1 మాక్స్ స్వాధీనం.**

**-ఎలాంటి ఆసాంఘిక కార్యకలాపాల నిర్వహణ చట్టరీత్యా నేరం.**

**-విద్యార్థులను చదువుకునేలా ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు సూచన.**

**-ప్రజల సంరక్షణ, భద్రతకై కమ్యూనిటీ కాంటాక్ట్ ల నిర్వహణ**

**-సిసి కెమెరాల ప్రాధాన్యత పై వివరణ.**

**-160 మంది సిబ్బందితో ఉదయం 5 గంటల నుండి తనిఖీలు.**

**-పాల్గొన్న 20 మంది మహిళ పోలీసు అధికారులు, సిబ్బంది.**

**-నార్కోటిక్ డాగ్ రోమ తో గంజాయి పై తనిఖీ .**

**-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- సెప్టెంబర్ 25:-

ప్రజల రక్షణ, సంరక్షణ సక్రమంగా నిర్వహించడానికి కమ్యూనిటీ కాంటాక్ట్ (కార్డెన్ అండ్ సెర్చ్) లను నిర్వహించడం జరుగుతుందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. ఉదయం ఐదు గంటల నుండి 160 మంది సిబ్బందితో ఉట్నూర్ అడిషనల్ ఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సరైన ధ్రువపత్రాలు లేనటువంటి 82 ద్విచక్ర వాహనాలు, 18 ఆటోలు, ఒక మ్యాక్స్ వాహనం తాత్కాలికంగా స్వాధీనం చేసుకోవడం జరిగింది. అదేవిధంగా నార్కోటిక్ డాగ్ రోమా సహాయంతో గంజాయి కై తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఇచ్చోడ మండలంలోని కేశవపట్నం గ్రామానికి చేరుకోని ప్రజలతో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్, మొదటగా గ్రామాన్ని అధికారులతో కలిసి తిరిగి విద్యార్థులకు చదువుపై ఉన్న ప్రాధాన్యతను తెలియజేశారు. ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని తల్లిదండ్రులు యువతకు చదువుకునేలా ప్రోత్సహించాలని, చదువు వలన భవిష్యత్తు, మంచి పేరు లభిస్తాయని సూచించారు. గ్రామంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా ఉండాలని సూచించారు. ఒకే గ్రామం నుండి గత ఐదు సంవత్సరాలలో 90 కేసులు నమోదు అయ్యాయని, ఇక నుండి సన్మార్గంలో వెళ్లాలని సూచించారు. గ్రామంలో నమోదైన రౌడీషీట్లు, సస్పెక్ట్ షీట్లను పరిశీలించడం జరుగుతుందని, ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనని వారిపై ఒక సంవత్సరం పాటు పరిశీలించి రౌడీ షీట్లను, సస్పెక్ట్ షీట్లను ఎత్తివేయడం జరుగుతుందని తెలిపారు. అక్రమంగా కలప రవాణాను, చెట్లను నరికి వేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు. రానున్న ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేలా ప్రతి ఒక్కరు సహకరించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యతను తెలియజేస్తూ వాటి ఏర్పాటకు కృషి చేయాలని తెలిపారు. మహిళల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ ఉండాలని ఎలాంటి గృహహింస చర్యలకు పాల్పడకుండా ఉండాలని సూచించారు. రాత్రి సమయాలలో అనవసరంగా తిరగరాదని, ఈవిటీజింగ్ మరియు మహిళలను వేధించడం లాంటివి నిర్వహించకూడదని, గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి పోతారం శ్రీనివాస్, ఇచ్చోడ సిఐ బండారి రాజు, ఉట్నూర్ సీఐ ఎం ప్రసాద్, ఎస్సైలు వి పురుషోత్తం, వి సాయన్న, ఎల్ శ్రీకాంత్, ఇమ్రాన్, డి రాధిక, పూజ, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై అన్వర్ ఉల్ హక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గానికి నిధుల వర్షం

**-ప్రణవ్ కృషితో 30 కోట్లు మంజూరు.**

**-యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్.**

హుజురాబాద్ సెప్టెంబర్ 25 (తెలంగాణ పత్రిక)

హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు కృషి, పట్టుదల ఫలితంగా ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధి కోసం హుజురాబాద్ పట్టణానికి రూ.15 కోట్లు, జమ్మికుంట పట్టణానికి రూ.15 కోట్లు మంజూరు చేయడం జరిగిందనీ అన్నారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ మాట్లాడుతూబీనిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల యొక్క కష్టాలను చవిచూసిన వ్యక్తిగా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ, హుజురాబాద్ అభివృద్దె తన ధ్యేయమని పదేపదే స్పష్టం చేస్తూ నిరంతరం ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలియజేస్తూ, హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కోసం గ్రామాల నుండి



పట్టణాల దాకా ఉన్న మౌలిక వసతుల లోపాలను అభివృద్ధి అవసరాలను ముఖ్యమంత్రికి, మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి ఇక్కడి సమస్యలను వారికి వివరించడం జరిగిందనీ, ఈ నిధుల మంజూరుతో హుజురాబాద్,జమ్మికుంట మున్సిపాలిటీలలో నిలిచిపోయిన సిసి రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి వసతులు వంటి కొన్ని మౌలిక సదుపాయాల పనులు వేగవంతం కానున్నాయని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి వార్డుకు, ప్రతి కుటుంబానికి అభివృద్ధి ఫలాలు అందించడమే ప్రణవ్ బాబు ధ్యేయమని తెలిపారు. అదే విధంగా, భవిష్యత్తులో కూడా మరింత ఎక్కువ నిధులు సమకూర్చడానికి పాటుపడాలని కోరారు. ఈ సందర్భంగా, ప్రజా సంక్షేమం కోసం హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం, ఎనలేని కృషి చేస్తున్నటువంటి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ బాబుకు నిధులు మంజూరు చేసిన ప్రభుత్వానికి యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

### మున్నూరు కాపు మండల యూత్ అధ్యక్షుడిగా మద్దుల ప్రశాంత్ పటేల్ నియామకం

వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 25 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల మున్నూరు కాపు యువత మండల స్థాయి లో జరిగిన సమావేశంలో మున్నూరు కాపు యువత వీణవంక మండల అధ్యక్షుడిగా మద్దుల ప్రశాంత్ పటేల్ ని నియమిస్తూ, మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఇమిడిశెట్టి మోహన్, మున్నూరు కాపు యువత రాష్ట్ర కార్యదర్శి ఆశనేని తిరుపతి, మున్నూరు కాపు సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

**-బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు రాస మల్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో**



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 25. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, ఏకాత్మ మానవతావాదమును ప్రవహించిన ఋషి, భారతీయ జన సంఘ్ ను ఆదర్శవంతమైన రాజకీయ పార్టీగా రూపొందించిన జాతీయ నాయకుడు, నమ్మిన సిద్ధాంతం కోసం తన సర్వస్వాన్ని త్యాగం చేసిన ఆధునిక దిక్సూచి, మహర్షి పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని, బిజెపి పార్టీ గూడూరు మండల అధ్యక్షుడు రాసమల్ల వెంకటేశ్వర్లు నివాళులు అర్పించి, భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు చెల్పూరి వెంకన్న, మేరెడ్డి సురేందర్, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి రాంబాబు నాయక్, బీజేవైఎం మండల అధ్యక్షుడు చెల్పూరి రాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ మేరుగు మల్లయ్య గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి దేవేందర్, సీనియర్ నాయకులు చెల్పూరి శ్రీశైలం, పడాల నాగరాజు, బత్తుల లక్ష్మణ్, కోరే అనిల్, గుగులోతు దేవేందర్, భార్గవ చారి, గుగులోతు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)



కల్వకుర్తి ఎమ్మెల్యే శ్రీ కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన కప్పేరా ఆంజనేయులుకు ముఖ్యమంత్రి సహాయానిధి నుండి మంజూరు అయిన 26 వేల రూపాయల చెక్కును గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు ఒక గొప్ప వరం లాంటిదని, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు యడ్మ శేఖరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిజామోద్దీన్, సుధాకర్ రెడ్డి,శ్రీశైలం,పాండు, యాదయ్య, రవి,జంగయ్య గౌడ్, జక్కుల శ్రీశైలం,యువజన కాంగ్రెస్ నాయకులు శివ, శ్రీశైలం, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమాతకు అంగరంగ వైభవంగా బోనాల పండగ



వెల్గటూర్ సెప్టెంబర్ 25(తెలంగాణ పత్రిక)

వెల్గటూర్ మండలం స్తంభంపల్లి గ్రామంలో దుర్గమాతకు భక్తులు భక్తి శ్రద్దలతో ఉపవాసం ఉండి అమ్మవారికి బోనాలు నైవేద్యంగా సమర్పించారు.అనంతరం భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు.ఈ కార్యక్రమం లో పురోహితులు అహోబిలం దీపక్ శర్మ,భవాని దీక్ష స్వాములు వెంకటేష్,రాజేందర్,శ్రీకాంత్, తిరుపతి,మహిళ భక్తులు గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ ఏసీబీకి చిక్కిన అసిస్టెంట్ ఇంజనీర్

తెలంగాణ పత్రిక హనుమకొండ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 25



హనుమకొండలో ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అండ్ ఇన్స్పెక్టర్స్ విభాగాల్లో ఏసీబీ సోదాలు జరుగుతున్నాయి. కొడకండ్లతో స్కూల్ భవనం బిల్లుల మంజూరు కోసం రూ. 18 వేలు లంచం అడిగి. నేడు రూ. 8 వేలు తీసుకుంటుండగా అసిస్టెంట్ ఇంజనీర్ రమేష్ ఏసీకి పట్టుపడ్డాడు. గతంలో రూ. 10 వేలు తీసుకున్నట్లు సమాచారం. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## కూసుమంచి రామాలయానికి రూ. 5 లక్షల విరాళం అందజేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 25 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

కూసుమంచి : మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి రూ.5 లక్షల విరాళం అందజేశారు. గురువారం ఉదయం ఖమ్మం క్యాంపు కార్యాలయంలో కమిటీ సభ్యులకు ఆయన విరాళం అందజేశారు. కమిటీ సభ్యులు ఈ విరాళానికి కృతజ్ఞతలు తెలిపారు. సీతారామచంద్రుల దీవెనలు ఎల్లప్పుడూ మంత్రి శ్రీనివాస రెడ్డి పై ఉండాలని వారు కోరుకున్నారు.

## సిఐటియు నాయకుల ముందస్తు అరెస్ట్



రాజేంద్రనగర్ ప్రతినిధి సెప్టెంబర్ 25 తెలంగాణ పత్రిక.

అంగన్వాడీ టీచర్లు,ఆయాల సమస్యలపై ప్రశ్నిస్తే ప్రభుత్వం ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేయడం అన్యాయమని సిఐటియు జిల్లా నాయకుడు నీరటి మల్లేష్ ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు. అంగన్వాడీల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. అంగన్వాడీలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా అడిగేందుకు కూడా అవకాశం ఇవ్వకుండా అరెస్టు చేయడం ఈ ప్రభుత్వం చేతగానితనం అధికారంలోకి ఎక్కడానికి ఏ ఉద్యోగి నైనా ఈ టీచర్ నైనా ప్రజలను మభ్యపెట్టి లేనిపోని అబద్ధపు మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్వాడీలను అడిగినందుకు అడ్డుకోవడం అన్యాయమని అన్నారు.ఈ ప్రభుత్వం టీచర్స్ అంగన్వాడీలు తలుచుకుంటే ఎలాంటి అడ్డంకులకైనా వెనుకాడేది లేదని ఎలాంటి ఉద్యమానికైనా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేసి నీ అధికారాన్ని పీకి వేయడం ఖాయమని అన్నారు. అరెస్టు చేసిన వారిలో సిఐటియు మండల నాయకుడు జె సామెల్ మరియు సి ఐ టి యు జిల్లా నాయకుడు నీరటి మల్లేష్లు ఉన్నారు.

## అమ్మవారి దయ ఉంటే అన్నీ ఉన్నట్లే గోనే శ్రీనివాసరావు



కూకట్‌పల్లి సెప్టెంబర్ 25 (తెలంగాణ పత్రిక)

భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజిస్తే సకల శుభాలు, సిరిసంపదలు సమకూరతాయని సీనియర్ నాయకులు గోనే శ్రీనివాసరావు అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలాజీనగర్ లో దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బాలాజీనగర్ కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గోనె శ్రీనివాసరావు మాట్లాడుతూ, అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని, అమ్మవారి కృపకటాక్షంతో తెలంగాణ రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. బాలాజీనగర్ కల్చరల్ గ్రూప్ అసోసియేషన్ తరఫున గోనె శ్రీనివాసరావుకు కుటుంబ సభ్యులకు కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గొట్టుముక్కల భాస్కరరావు (జిబిఆర్), మహిళా కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు పలుస స్వరూపగౌడ్, మండలి గోపిగౌడ్, వెల్ది వెంకటేష్ చౌదరి, పెద్దసంఖ్యలో కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.

## మహిళలతో కలిసి ఉత్సాహంగా బతుకమ్మ ఆడిన ఎమ్మెల్యే సతీమణి నీలిమ







తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 25

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి సతీమణి శ్రీమతి నాయిని నీలిమ రెడ్డి ఈ రోజు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని 11 వ డివిజన్ రంగంపేట మరియు 30 వ డివిజన్ బాలసముద్రం ప్రాంతాలలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా, నీలిమ రెడ్డి స్థానిక మహిళలతో కలిసి సంతోషంగా బతుకమ్మ ఆడారు. తెలంగాణ సంస్కృతిలో అత్యంత ప్రీతికరమైన పండుగగా గుర్తింపబడిన బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు తమ సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ, సాంప్రదాయంగా ఈ వేడుకలను నిర్వహించారు. నీలిమ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ బతుకమ్మ పండుగ, తెలంగాణ సంస్కృతిలో ఒక ముఖ్యమైన పండుగ. ఇది మహిళల శక్తిని, వారి సమాజంలో ముఖ్యమైన పాత్రను గుర్తించడానికి గొప్ప అవకాశంగా మారింది. ఈ వేడుకలు మహిళలకు గౌరవం ఇచ్చేలా, వారికి ప్రాధాన్యత ఇచ్చేలా నిర్వహించాలి అని అన్నారు. ఈ వేడుకలలో ఆయా డివిజన్ కు సంబంధించిన ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు మహిళలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సోనాల మండలం లో డాడీస్ రోడ్ అప్ స్టిక్కర్ అవిష్కరణ

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- సెప్టెంబర్ 25 :-

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం లోని నూతన మండలం సోనాలలో బుధవారం రోజునా డాడీ సాఫ్ట్ రోడ్ స్టిక్కర్ను అదిలాబాద్ జిల్లా ప్రతినిధి రమేష్ వాహనాలు నడిపే వారికి డాడీ రోడ్ అఫ్ స్టిక్కర్ ఎలా ఉపయోగపడుతుందో ఆవిష్కరించారు . వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి డాడీ రోడ్డు స్టిక్కర్ రక్షణ కవచముల ఉపయోగపడుతుంది అని తెలిపారు.ఈ డాడీ రోడ్ క్యూఆర్ స్టిక్కర్ వల్ల 8 రకాల ప్రయోజనాలు ఉన్నాయి అని తెలియజేశారు. ప్రమాద సందేశం , రక్త నిధి , పార్కింగ్ సమస్య, పత్రములు భద్రపరుచుట , రిమైండర్లు, లాక్ హెచ్చరిక, బోయింగ్ హెచ్చరిక, లాంటి ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయ



స్థితిలో ఉన్న మనిషి ప్రాణాలు కాపాడడమే డాడీ రోడ్ ఆప్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రమాదాలు జరిగే సందర్భంలో ప్రాణపాస్థితి నుంచి మనకు మనము కాపాడుకునేందుకు డా డి రోడ్ క్యూఆర్ స్టిక్కర్ ఎంతో ఉపయోగపడుతుందని ఈ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని ,ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవడం ద్వారా ప్రమాదం జరిగిన వెంటనే బంధువులకు సమాచారం అందజేస్తుందని తెలిపారు. ఈ యాప్ ద్వారా బ్లడ్ అవసరమైన వైద్య సేవలు, వాహనాల రాంగ్ పార్కింగ్ చేసిన అలర్ట్ మెసేజ్ వస్తుందని అటువంటి యాప్ తయారుచేసిన యజమాన్యానికి అభినందనలు తెలిపారు. జిల్లా ప్రజలు అనుకోని ప్రమాదాల బారి నుండి మనల్ని మనం కాపాడుకునేందుకు డాడిస్ రోడ్ క్యూ ఆర్ స్టిక్కర్ను వాహనాలు ఈ స్టిక్కర్ ని వేసుకోవాలని ప్రసాద్, సుగుణాకర్, రమేష్ తెలిపారు.

## వైభవంగా నవరాత్రి ఉత్సవాలు

వాంకిడి, సెప్టెంబర్ 25 (తెలంగాణ పత్రిక) :-

వాంకిడి మండల కేంద్రంలో నవ రాత్రులు ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. నవరాత్రుల సందర్భంగా 4 వ రోజు హనుమాన్ బస్తీ మహిళలు ఉపవాసంతో దుర్గ దేవిని పూజించారు. 4 వ రోజు అమ్మవారు భక్తులకు కూష్మాండ దేవి రూపం లో దర్శనం ఇచ్చారు. కుంబ, దీపం, పుష్పాలు, శెనగ గుడాలతో నైవేద్యం సమర్పించారు. కూష్మాండా దేవి బ్రహ్మాండ సృష్టికర్తగా ఆరాధించబడుతుందని,పూజ వల్ల ఆరోగ్యం, శక్తి, ధనం లభిస్తాయని భక్తుల కోరికలు నెర వేరుతాయని భక్తులు పేర్కొన్నారు. మండలం



లో ఆకట్టు కుంటున్న పూల పండగ బతుకమ్మ ఉత్సవాలు మండలం లోని గ్రామాల్లో జోరుగా జరుగు తున్నాయి. నాలుగో రోజు నాన బియ్యం బతుకమ్మ గా కొలుస్తారు. తంగేడు, బంతి, గునుగు, చామంతి వంటి తీరొక్క పూలతో నాలుగంతరాల



బతుకమ్మను పేర్చి శిఖరంపై పసుపుతో తయారు చేసిన గౌరమ్మను ఉంచి, నానిన బియ్యం, పాలు, బెల్లంతో నైవేద్యం సమర్పించారు. స్త్రీలు సంప్రదాయ ప్రత్యేక వస్త్ర ధారణలతో పాటలు, నృత్యాలతో ఆకట్టుకుంటున్నారు.

## కంభంపాటి శ్రీనివాస్ చూపు సజీవం

-నేత్రదానం తో ఇద్దరు అందులకు చూపు..
-శ్రీనివాస్ కుటుంబ సభ్యులను అభినందించిన సదాశాయ ఫౌండేషన్...

హుజురాబాద్ సెప్టెంబర్ 25 (తెలంగాణ పత్రిక)

తాను మరణించిన తన కండ్లు మరొకరికి చూపు ను ఇవ్వాలని అతని కోరిక మేరకు జమ్మికుంట పట్టణానికి చెందిన కంభంపాటి శ్రీనివాస్ ఆదర్శప్రాయుడు అని అభినందించారు సదాసయ్య ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు మచ్చగిరి నరహరి. బుధవారం శ్రీనివాస్ గుండెపోటుతో మృతి చెందారు. శ్రీనివాస్ మృతి విషయాన్ని అతని సమీప బంధువు అయిత రాధాకృష్ణ,గర్రెపల్లి వెంకటేశ్వర్లు సమాచారం మేరకు వారి కుటుంబ సభ్యులను మచ్చగిరి నరహరి జిల్లా సదాశయ ఫౌండేషన్ అధ్యక్షుడు నేత్రదానంపై వారి కుటుంబసభ్యులకు అవగాహన కల్పించడంతో కుటుంబ సభ్యులు నేత్రదానానికి



అంగీకరించినారు.సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మచ్చగిరి నరహరి ఆధ్వర్యంలో, వరంగల్ ఎల్వి ప్రసాద్ టెక్నీషియన్ లక్ష్మణ్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ పంపడంజరిగింది.
ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన , భార్య కంభంపాటి భవాని. కుమారులు నీరజ్ యశ్వంత లకు సదాశాయ ఫౌండేషన్ సభ్యులు అభినందన పత్రం అందించారు.ఈ సందర్భంగా నేత్రదానానికి సహకరించిన కుటుంబ సభ్యులకు డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు,చిదురాల శ్రీనివాస్, ముత్యాల జగదీశ్వర్.చిటికేసి



శివానందయ్య,వంగల రమేష్ అశోక్ కు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి,ముఖ్య సలహాదారులు నూక రమేష్, అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,ప్రచార కార్యదర్శి వాసు జిల్లా అధ్యక్షుడు నరహరి,లగిశెట్టి చంద్రమౌళి, బంధు మిత్రులు అభినందనలు తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ వద్దిరాజు

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 25 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

జిల్లాలో అనారోగ్యం బారినపడ్డ బాధితులకు తన సిఫారసు మేరకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర గురువారం పంపిణీ చేశారు. జిల్లాలోని వివిధ నియోజకవర్గాలకు చెందిన సుమారు 12 మంది బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు విడుదల కాగా వాటిని బుర్హాన్ పురంలోని తన క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన అందజేశారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం నగర బీఆర్ఎస్ కార్పొరేటర్లు తోట రామారావు, తోట వీరభద్రం, తెలంగాణ ఉద్యమకారులు పసుపులేటి నాసరయ్య, పగడాల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్య కరమైన జీవన శైలిపై అవగాహన సదస్సు

**లక్షెట్టిపేట, సెప్టెంబర్ 25, తెలంగాణ పత్రిక :**

పోషణ మాసం లో భాగంగా మున్సిపాలిటీ లోని ఇటిక్యాల అంగన్వాడీ కేంద్రాల్లో గురువారం ఆరోగ్యకరమైన జీవన శైలి గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ మమత మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవన శైలిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. శారీరక వ్యాయామం, సరైన నిద్ర, ఒత్తిడి తగ్గించే పద్ధతులు గురించి తగు ఉదాహరణలతో వివరించారు. ఊబకాయం నివారణకు జీవన శైలి మార్పులు ఎందుకు ముఖ్యమో అవగాహన కల్పించారు. అధిక చక్కెర, కొవ్వు, ఫాస్ట్ ఫుడ్ వల్ల కలిగే కలిగే నష్టాలను తెలియజేస్తూ స్థానికంగా లభ్యమయ్యే పండ్లు, కూరగాయలు,





మిల్లెట్ల వినియోగం వల్ల కలిగే లాభాలను వివరించారు. పిల్లలు, మహిళలు, పెద్దలకు సాధారణ వ్యాయామాలు, ఆటలు చూపించాలని, రోజూ కనీసం 30 నిమిషాలు శారీరక చలనం అవసరమని పేర్కొన్నారు. అనంతరం కుటుంబ స్థాయిలో ఒబేసిటీ నియంత్రణకు తీసుకోవలసిన చర్యలు (ఇంట్లో ఆరోగ్యకరమైన వంట, స్క్రీన్ టైం తగ్గించడం, తల్లిదండ్రుల ఆదర్శం చూపడం). తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ విజయ, అక్షరాస్యత నిపుణురాలు లిప్సిక, అంగన్వాడీ టీచర్స్ శాంత, కృష్ణవేణి, జ్యోతి, కిషోర బాలికలు, తల్లులు పాల్గొన్నారు.

# ఓయూ లో డాక్టరేట్ పట్టా పొందిన ఘన్ముక్ల యాదవ బిడ్డ కాయిత సతీష్ యాదవ్

**-శుభాకాంక్షలు తెలిపిన ఘన్ముక్ల వాసులు..**

**వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 25 ( తెలంగాణ పత్రిక).**

ఉస్మానియా యూనివర్సిటీ సోషియాలజీ విభాగానికి చెందిన పరిశోధకుడు కాయిత సతీష్ యాదవ్ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఆయన 'గొల్లకురుమాస్ సోషల్ హిస్టరీ, కాంటెంపరరీ స్టేటస్ అండ్ ఫ్యూచర్ ప్రాస్పెక్ట్స్ %-% ఏ సోషియాలజికల్ స్టడీ ఆఫ్ పాలమూరు రీజియన్ ఇన్ తెలంగాణ స్టేట్' అనే అంశంపై సమగ్ర పరిశోధన చేశారు. ఈ పరిశోధనకు డాక్టర్ ఎన్.వి మాధురి ( హెచ్ సి యు అసోసియేట్ ప్రొఫెసర్) ప్రధాన పర్యవేక్షకురాలిగా, డాక్టర్ రామ్ షెఫర్డ్ భీనవేని (బోర్డ్ ఆఫ్ స్టడీస్%-%ఓయూ) సహ పర్యవేక్షకునిగా మార్గనిర్దేశం చేశారు. కరీంనగర్ జిల్లా వీణవంక మండలం ఘన్ముక్ల గ్రామానికి చెందిన వ్యవసాయ%-%గొర్రెల కాపరి కుటుంబంలో జన్మించిన సతీష్ యాదవ్, పాలమూరు ప్రాంత మేత కార్మికుల వలస జీవనాన్ని పరిశీలించి,



వారి చరిత్ర, వలసల కారణాలు, ప్రస్తుత పరిస్థితులు, అలాగేగ్లోబలైజేషన్,పారిశ్రామికీకరణ, పట్టణీకరణ ప్రభావాలను లోతుగా అధ్యయనం చేశారు. తన పరిశోధనలో గొల్లకురుమల సామాజిక చరిత్ర, వృత్తి, సాంస్కృతిక వారసత్వం, తాళపత్ర గ్రంథాలు, రాగిపలకల ఆధారాలు, అలాగే పెద్దిరాజు, పెద్దమ్మ, వారి కుమారుడు కాటమరాజు వంటి జానపద వీరుల గాథలను విశ్లేషించారు. అంతేకాకుండా ఆశ్రిత కులాలైన మంద హెచ్చులు, బైకాని, పొడపోతులు, బీరన్నలు తదితర ఉపకులాల సమాచారాన్ని కూడా నిక్షిప్తం చేశారు. ప్రభుత్వ పథకాలు, పశుసంరక్షణ సేవలు ఈ వృత్తిజీవులకు చేరడం లేదని, భవిష్యత్తులో ఇది తీవ్రమైన సమస్యలకు దారి తీస్తుందని తన పరిశోధనలో సతీష్ యాదవ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా తన తల్లిదండ్రులు కాయిత మల్లయ్య, స్వరూప, తన భార్య భార్గవి (సీడీపీఓ, అర్మూర్), తమ్ముళ్లు నాగరాజ్, కుమార్ (ఏ ఈ, ఇరిగేషన్ డిపార్ట్మెంట్) అందించిన మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రొఫెసర్లు రామ్ షెఫర్డ్ భీనవేణి, డాక్టర్ పరంధాములు, ప్రొఫెసర్ విష్ణుదేవ్, ప్రొఫెసర్ గణేష్ తో పాటు సహ పరిశోధకులు, మిత్రులు అందించిన సహకారాన్ని కృతజ్ఞతలు తెలియచేశారు.

# ప్రణవ్ తోనే హుజూరాబాద్ అభివృద్ధి సాధ్యం

- పట్టణాల అభివృద్ధికి కాంగ్రెస్ కృషి.
- నిధులు మంజూరు చేపించిన ప్రణవ్ కి కృతజ్ఞతలు తెలిపి,పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ శ్రేణులు.
- హుజూరాబాద్,జమ్మికుంట పట్టణాలకు చెరొక 15 కోట్లు మొత్తం 30 కోట్లు కేటాయింపు.
- హుజూరాబాద్ అంబేద్కర్ చౌరస్తా,జమ్మికుంట గాంధీ చౌక్ వద్ద బాణాసంచా కాల్చి సంబరాలు జరిపిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.

**హుజూరాబాద్ సెప్టెంబర్ 25 (తెలంగాణ పత్రిక)**

హుజూరాబాద్ నియోజకవర్గ అభివృద్ధి ప్రణవ్ తోనే సాధ్యమని,అందులో భాగంగా హుజూరాబాద్,జమ్మికుంట మున్సిపాలిటీలకు చెరొక 15 కోట్లు మొత్తం 30 కోట్ల నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేయించిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు.గురువారం రోజున హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో,జమ్మికుంట పట్టణంలోని గాంధీ






చౌరస్తాలో బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి,జిల్లా మంత్రులు పొన్నం,శ్రీధర్ బాబు,ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ హయంలో నగరాలకు ధీటుగా మున్సిపాలిటీలను తీర్చిదిద్దుతున్నామని ఇది కాంగ్రెస్ పార్టీ విధానమని,ఉప ఎన్నిక తర్వాత నిధులు మంజూరు కానీ హుజూరాబాద్ కు ప్రణవ్ నాయకత్వంలో నిధులు మంజూరు కావడం హర్షణీయమని,3ఏళ్లు ఎమ్మెల్సీగా,ప్రభుత్వ విప్ గా ఉన్న సమయంలో కౌశిక్ రెడ్డి నియోజకవర్గానికి నిధులు తీసుకురాలేదని ఇప్పుడు తీసుకొచ్చినట్టు మాట్లాడడం సిగ్గుచేటని,అంతలా నిధులు తీసుకొచ్చే విషయం ఉంటే ఫాం హౌస్ లో ఉన్న కేసీఆర్ ద్వారాఎన్నికల సమయంలో నియోజకవర్గానికి తీసుకొస్తా అన్న వెయ్యి కోట్లు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్,జమ్మికుంట పట్టణ,మండల అధ్యక్షులు,మహిళా అధ్యక్షురాళు ్ళ,బ్లాక్ కాంగ్రెస్,యూత్,యువజన కాంగ్రెస్,మైనారిటీ నాయకులు, సీనియర్ నాయకులు,బీసీ,ఎస్సీ సెల్,సేవాదళ్ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# హనుమకొండలో ఆర్టీఐ ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ




**తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 25**

హనుమకొండ జిల్లా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీఐ ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం గురువారం ఉదయం ఉమ్మడి వరంగల్ ప్రెస్ క్లబ్‌లో జరిగింది. జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డా. చంటి ముదిరాజ్ చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ అనేది భారత సమాచార హక్కు చట్టం, 2005 ప్రకారం, ప్రధాన సమాచార కమిషనర్, ఇతర సమాచార కమిషనర్ల నియామకానికి సిఫారసులు చేసే కమిటీ. ఈ కమిటీ ప్రధానంగా కేంద్రపాలకులు, ముఖ్యమంత్రి, పార్లమెంటులో ప్రతిపక్ష నేతలు మొదలైన వారు సభ్యులుగా ఉంటుంది. సమాచార హక్కు చట్టంలో సెక్షన్ 12 ప్రకారం, ఈ కమిటీకి ప్రధానం ఉంది. ప్రధానమంత్రి కమిటీ చైర్మన్‌గా ఉంటారు, తదితర సభ్యులు ఇందులో ఉంటారు. ఈ కమిటీ ప్రభుత్వ సమాచార కమిషనర్లను




నియమించి, సమగ్ర పర్యవేక్షణ చేస్తుంది. ఈ సందర్భంగా జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేష్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షురాలు సూరా స్రవంతి, రాష్ట్ర ఉపఅధ్యక్షులు గోపినాథ్ కట్టేకోల,మీసాల విజయ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు,జనగాని నాగరాజ్ జిల్లా ఇంచార్జ్. కొంగటి రాజ్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు. పల్లంకొండ విజయ్ సూర్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, పెరుమాండ్ల రవి కన్వీనర్, పసునూటి కుమార్ స్వామి కోఆర్డినేటర్, పోడేటి శివ ప్రధాన కార్యదర్శి, బైరగోని ధనుష్ కో కన్వీనర్, కాశ బోయిన అరవింద్ అధికార ప్రతినిధి మస్కా అన్వేష్ వర్కింగ్ ప్రెసిడెంట్. గోల్కొండ రజనీకాంత్ ఉపాధ్యక్షులు, జన్ను సదానందం కార్యదర్శి, కుమ్మరి కుమార్ స్వామి కార్యదర్శి, తుపాకుల దశరథం కార్యదర్శి,కోవరాజు సాగర్ కమలాపూర్ మండల అధ్యక్షులు, ఎల్కతుర్తి మండల అధ్యక్షులు ఎర్రోళ్ల సతీష్,తదితరులు పాల్గొన్నారు. అక్టోబర్ 12న హైదరాబాద్ రవీంద్రభారతిలో జరగనున్న ఆవిర్భావ దినోత్సవ మహాసభను విజయవంతం చేయాలని కమిటీ పిలుపునిచ్చింది.

## మెరుగైన భూగర్భ డ్రైనేజి వ్యవస్థే లక్ష్యంగా చర్యలు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ సెప్టెంబర్ 25 తెలంగాణ పత్రిక**

మల్లాపూర్ డివిజన్ పరిధిలోనిఅన్నపూర్ణ కాలనీ ( ఈస్ట్ ) లో 10 లక్షల రూపాయలతో కె.ఎల్.రెడ్డి నగర్ కాలనీలో 6.5 లక్షల రూపాయలతో భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మరెడ్డి కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో జలమండలి జీఎం సంతోష్ డిజిఎం సతీష్ మేనేజర్ సిరాజుద్దీన్ స్థానిక నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మాజీ మంత్రి రేణుక చౌదరిని కలిసిన

**-కొన్నిజర్ల మండల కాంగ్రెస్ నాయకులు**



**సెప్టెంబర్ 25 కొనిజర్ల తెలంగాణ పత్రిక**

కొనిజర్ల మండలం. మాజీ కేంద్ర మంత్రివర్యులు రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి ఢిల్లీ పర్యటన ముగించుకొని తిరిగి హైదరాబాదుకు చేరుకున్న తరుణంలో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు కొణిజర్ల మాజీ సర్పంచ్, వైరా మాజీ ఏఎంసీ చైర్మన్, ప్రజెంట్ పార్లమెంట్ ఎల్ డి ఎం కన్వీనర్ సూరంపల్లి రామారావు, మల్లుపల్లి మాజీ సర్పంచ్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మీనాక్షి కంటి హాస్పిటల్ ఖమ్మం వారి కంటి వైద్య శిబిరం

**సెప్టెంబర్ 25 కొనిజర్ల తెలంగాణ పత్రిక**

కొనిజర్ల మండలం గోపవరం గ్రామపంచాయతీ సెక్రెటరీ ఆధ్వర్యంలో సెక్రెటరీ కె రేఖ, డాక్టర్ వై.ఎన్. రాజు ఖమ్మం మీనాక్షి కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఘనంగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గోపవరం గ్రామ ప్రజలు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు కంటి వైద్య నిపుణులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## గ్రూప్1 ఫలితాలను ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం

**-తల్లాడలో గోపిశెట్టి సుస్మితకు ఎంపీడీవో ఉద్యోగం**

**తల్లాడ, తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 25**



రాష్ట్ర ప్రభుత్వం గ్రూపు 1 సర్వీసుల పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను అధికారికంగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఖమ్మం జిల్లా తల్లాడ పట్టణానికి చెందిన గోపిశెట్టి సుస్మిత ఉద్యోగంకు ఎంపికైంది. ఈ సందర్భంగా ప్రభుత్వం మార్కుల ఆధారంగా పోస్టులను ప్రకటించనున్నారు. ఈ మేరకు ఆమెకు ఎంపీడీవో ఉద్యోగం వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి. చిన్ననాటి నుండి ఎంతో కఠోర శ్రమతో చదివిన ఆమె గ్రూప్ వన్ ఉద్యోగానికి ఎంపికైంది. తల్లాడ పట్టణానికి చెందిన సుస్మితకు ఉద్యోగం రావడం పట్ల తల్లిదండ్రులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి దంపతులకు, కుమారుడు గోపిశెట్టి సుశ్రీత్ కు, పలువురు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

## మద్దిశెట్టిని పరామర్శించిన యాదవ్

**సత్తుపల్లి, సెప్టెంబర్ 25 (తెలంగాణ పత్రిక)**



భారతీయ యువ సేవా సంఘ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ మద్దిశెట్టి సామేలు తీవ్ర జ్వరంతో బాధపడుతున్నారని విషయం తెలుసుకొని బుధవారం భారతీయ జనతా పార్టీ మజ్దూర్ సంఘ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు నాలి మధుసూదన్ యాదవ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గూడూరు లక్ష్మీ వరప్రసాద్ స్వయంగా మద్దిశెట్టి సామేలు సొంత గ్రామానికి వెళ్లి ఆయనను ప్రత్యేకంగా కలుసుకొని పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పలగాని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## దేవీ నవరాత్రుల్లో పాల్గొన్న తుమ్మల తనయుడు

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 25 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



స్థానిక 42వా డివిజన్ నిజాంపేట్ రాతి దర్వాజ్ వద్ద దుర్గా దేవి నవరాత్రులలో భాగంగా మైసమ్మ త్రి శక్తి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామత మండపం వద్ద మహా అన్న ప్రసాద కార్యక్రమన్నీ ప్రారంభించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యంగ్ డైనమిక్ లీడర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తుమ్మల యుగందర్ స్థానిక డివిజన్ కార్పొరేటర్ పాకలపాటి విజయనిర్మల శేషగిరి ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంత రావు కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అశ్రీఫ్, డివిజన్ ప్రెసిడెంట్ గౌస్ పాషా, సామద్,రాంబాబు, రమేష్ షోకత్,రెహమాన్, నసీమ, పర్వీన్,తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు జరిపించిన కాంగ్రెస్ నేత శశిధర్ పట్వారి



కూకట్‌పల్లి సెప్టెంబర్ 25 (తెలంగాణ పత్రిక)

ఆల్విన్ కాలనీ 124 డివిజన్ ఎల్లమ్మబండలోని పి.జే.ఆర్ నగర్"లో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ నల్ల పోచమ్మ దేవాలయం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటైన శ్రీ దుర్గాదేవి 17వ శరన్నవరాత్రులు మహోత్సవ కార్యక్రమానికి 124 డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారీ శశిధర్ ముఖ్యఅతిథిగా హాజరై భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. తదనంతరం కొబ్బరికాయ కొట్టి ఆయన అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గం ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, అమ్మవారి కృపకటాక్షంతో తెలంగాణలో సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శశిధర్ పట్వారి టీం సభ్యులు, డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## సిద్ధార్థ పారామెడికల్ కళాశాలలో ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు

సదాశివపేట,సెప్టెంబర్ 25,(తెలంగాణ పత్రిక)




సదాశివపేట పట్టణంలో సిద్ధార్థ పారామెడికల్ కళాశాలలో ప్రిన్సిపాల్ మహేందర్ చారి ఆధ్వర్యంలోఎంగిలి పులా బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించరూ. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా కళాశాల చేర్మన్ ఠాకూర్ హరిసింగ్ పాల్గొని బతుకమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆడపడుచులు పవిత్రంగా భావించే పూల పండుగను బతుకమ్మ పండుగ అని పువ్వులను కూడా దైవంతో కొలిచే ఏకైక పండగ బతుకమ్మ పండగని పిలుచుకుంటారని ఈ తొమ్మిది రోజులు ఎంత ఆనందంతో బతుకమ్మ పండుగ సంబరాలు జరుపుకుంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు , విద్యార్థులు బతుకమ్మ ఆటలు ఆడి అందరిని అలరించారు.ı

## గోపాలపురం గ్రామం లో ఎస్సీ ఇళ్లల్లోకి వర్షపు నీరు.. పట్టించుకోని అధికారులు

( తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 25 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)





తిరుమలాయపాలెం మండల పరిధిలోని ఎర్రగడ్డ గ్రామపంచాయతీ పరిధిలో గోపాలపురం లో ఇటీవల భారీగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఇళ్లలోకి నీరు చేరాయి. వర్షపు నీరు ఇంట్లోకి రావడంతో పిల్లలతో ఆరుబయటకు వచ్చారు. వర్షపు నీరు తో గత కొంత కాలంగా ఇబ్బందులు పడుతున్నా పంచాయితీ అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షపు నీరు ఇళ్లలోకి రావడంతో పిల్లలు, తాము జ్వరాల బారిన పడుతున్నామని, ఆరుబయటే ఉండాల్సిన పరిస్థితి నెలకొందని వాపోయారు. ఇళ్లలోకి పాములు, తెల్లు, విష పురుగులు ఇల్లోకి వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంభందిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గోపాలపురం ఎస్సీ కాలనీవాసులు డిమాండ్ చేశారు.

# ఖమ్మంలో కదంతొక్కిన నిరుద్యోగ యువత

-రాహుల్ గాంధీ ఓట్ చోరీ అంటున్నారు. కానీ, అసలైన ఓట్ చోరీ తెలంగాణ లో జరిగింది అదే నిరుద్యోగు యువత ఓట్ల చోరీ. గ్రూప్ -1 ఉద్యోగాల చోరీ

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 25 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)







కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సొమ్ముతో నిరుద్యోగులను ఓడించడానికి లాయర్లకు కోట్లు ఖర్చు చేస్తుంది. జాబ్ జ్యాలెండర్ విడుదల చేయాలని, యూత్ డిక్లరేషన్, రెండు లక్షల ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని 1000 మంది నిరుద్యోగ యువత ఖమ్మం వీధుల్లో కవాతు ఖమ్మం నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరుద్యోగ ర్యాలీ కి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి హాజరై మద్దతుగా నిలవడం జరిగింది. ఈ సందర్భంగా రాకేష్ రెడ్డి మాట్లాడుతూ...ఖమ్మం నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరుద్యోగ ర్యాలీ కి హాజరవ్వడం జరిగింది. మొన్న మానుకోట లో, ఈ రోజు ఖమ్మంలో నిరుద్యోగ యువత రోడ్డెక్కిన తీరు చూస్తుంటే రేవంత్ రెడ్డి ఉద్యోగం త్వరలో ఓడిపోవడం ఖాయమనిపించింది. మొదటిసారి తెలంగాణ ఉద్యమం కూడా నిరుద్యోగ యువత నుండే, ముల్కీ నాన్ ముల్కీ ఉద్యమం నుండి ఇదే ఉమ్మడి ఖమ్మం లోనే పురుడుపోసుకుంది. రాహుల్ గాంధీ ఓట్ చోరీ జరిగిందని దేశమంతా ప్రచారం చేస్తున్నారు. కానీ, అసలైన ఓట్ చోరీ తెలంగాణ లో జరిగింది అదే నిరుద్యోగు యువత ఓట్ల చోరీ. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో 10 ఏళ్లు అధికారానికి దూరమైన కాంగ్రెస్ పార్టీ ఎక్కడ అధికారం పోతుందేమో అన్న భయంతో నోటికొచ్చిన హామీ ఇచ్చింది. కానీ, తమకు ఉద్యోగాలు రాగానే నిరుద్యోగులను మరిచిపోయారు. ఎన్నికల్లో ప్రచార సామగ్రిని ఎలా వాడుకొని వదిలేస్తారో అలాగే నిరుద్యోగులను సైతం ప్రచారానికి బస్సు యాత్రలకు వాడుకొని వదిలేశారు. గ్రూప్ -1 ఉద్యోగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ఉద్యోగాల చోరీ కూడా బట్టబయలు అయింది. ఇప్పుడు ఆ ఓట్ల చోరీని కప్పిపుచ్చుకోవడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సొమ్ముతో నిరుద్యోగులను ఓడించడానికి లాయర్లకు కోట్లు ఖర్చు చేస్తుంది. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చినట్టు యూత్ డిక్లరేషన్ ను తక్షణమే అమలు చేయాలి. 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలి. కానిస్టేబుల్,గురుకుల పోస్టులకు, గ్రూప్స్ ఉద్యోగ నోటిఫికేషన్ డీఎస్సీ, డీఎస్సీ స్పోర్ట్స్ కోటాలో జరిగిన అవినీతి పై విచారణ జరపాలి. జీవో 46 రద్దు చేయాలి. నిరుద్యోగ భృతి ఇవ్వాలని, విద్యార్థినిలకు ఉచిత స్కూటీ లు అందజేయాలని డిమాండ్ చేయడం జరిగింది.

# క్రీడాకారులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే జిఎంఆర్

-దక్షిణాది క్రీడా పోటీలకు హాజరవుతున్న క్రీడాకారులకు 70 వేల రూపాయల ఆర్థిక సహాయం

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 25 తెలంగాణ పత్రిక



ప్రతి విద్యార్థి జీవితంలో క్రీడలు భాగస్వామ్యం కావాలని.. నియోజకవర్గ పరిధిలోని క్రీడాకారుల అభివృద్ధికి అనునిత్యం అండగా నిలుస్తున్నామని పటాన్చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గుమ్మడిదల మండల పరిధిలోని కానుకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఫాతిమా, కీర్తన, ఆకాంక్ష, లావణ్య, స్మితిక విద్యార్థులు ఇటీవల జరిగిన ఖేలో ఇండియా ఉషా రాష్ట్ర స్థాయి పోటీలలో బంగారు, వెండి పతకాలతో సాధించారు. త్వరలో తమిళనాడులో జరగనున్న సౌత్ జోన్ నేషనల్ పోటీలలో పాల్గొనేందుకు ఎమ్మెల్యే జిఎంఆర్ అండగా నిలిచారు. బుధవారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో క్రీడాకారులను అభినందించడంతోపాటు.. 70 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పటాన్చెరు నియోజకవర్గాన్ని క్రీడలకు కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. విద్యతోపాటు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు.. మండల కేంద్రాల్లో అన్ని వసతులతో స్టేడియాలు నిర్మిస్తున్నామని తెలిపారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొని విద్యార్థులకు ఆర్థిక సహాయంతో పాటు అండగా నిలుస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయు రాలు విజేత కుమారిని అభినందించా రు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, అశోక్, పరమేష్ యాదవ్, పెద్ద రాజు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శరన్నవరాత్రోత్సవాలు - అమ్మవారిని దర్శించిన మాజీ ఎంపీ నామ

-శ్రీ రాజరాజేశ్వరి దేవి అవతారం లో అమ్మవారిని దర్శించిన మాజీ ఎంపీ నామ

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 25 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)





ఖమ్మం కార్పొరేషన్, గుట్టల బజార్‌లోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవ్యాలయములో 49వ శరన్నవరాత్రోత్సవముల నాల్గవ రోజు ఉత్సవాలు గురువారం భక్తి శ్రద్ధల మధ్య వైభవంగా కొనసాగాయి. ఈ సందర్భంగా అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి దేవి ఆలంకారంలో భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. దేవ్యాలయ పాలకవర్గ ఆహ్వానం మేరకు బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు దేవ్యాలయ అధ్యక్షులు మేళ్లచెరువు వెంకటేశ్వరరావు, పాలకవర్గ సభ్యులు, ఆలయ అర్చకులు నామకు ఘనస్వాగతం పలికారు. అమ్మవారి దర్శనానంతరం అర్చకులు నామకు గోత్ర నామాలతో ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలను అందజేశారు. రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు నామ తెలిపారు. ఈ కార్యక్రమంలో నామ వెంట దేవ్యాలయ పాలకవర్గ సభ్యులు నాయకులు కనకమేడల సత్యనారాయణ, గొడ్డేటి మాధవరావు, యువత రేగళ్ల కృష్ణప్రసాద్, మందడపు మహేష్ తదితరులు ఉన్నారు.

## జాతీయ మానవ హక్కుల కమిటీ ఆధ్వర్యంలో "అక్షర జ్యోతి" పత్రిక ఆవిష్కరణ

వనపర్తిజిల్లా తెలంగాణ పత్రిక చిన్నంబావి మండలం తేదీ24




చిన్నంబావి మండల పరిధిలోని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్జీవో)సభ్యులు హైదరాబాదులోని బీసీ సాధికారిక భవనంలోని జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ల భద్రయ్య ఆధ్వర్యంలో "అక్షర జ్యోతి పత్రిక" ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండలం నుంచి సభ్యులం పాల్గొనడం జరిగింది. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా సామాజిక వార్తలు అందించడమే లక్ష్యంగా "అక్షర జ్యోతి పత్రిక " వెలసినది అని అన్నారు. సమ సమాజం స్థాపనలో భాగస్వాములు కాబోతున్న "అక్షర జ్యోతి పత్రిక "కు ముఖ్య అతిథులుగా వచ్చిన వారందరూ శుభాభివందనములు తెలియజేశారు. నిజాన్ని నిర్భయంగా రాయడమే "అక్షర జ్యోతి పత్రిక" లక్ష్యం అని అన్నారు. ఈ యొక్క అక్షర జ్యోతి పత్రిక ఆవిష్కరణలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జాతీయ మానవ హక్కుల కమిటీ వివిధ రాష్ట్రల అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మొగుల భద్రయ్య, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కదిరి రాములు, కర్ణాటక రాష్ట్రా అధ్యక్షులు ప్రకాశ్ రెడ్డి పటేల్, రాష్ట్ర పొలిటికల్ జేఏసీ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ యాదవ్, అఖిలభారత జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు పోలిశెట్టి విశ్వనాథం రెడ్డి, హైకోర్టు మాజీ హోంశాఖ ఏజీపీ గౌతమ్ కుమార్, తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ శివ వీరారెడ్డి, తెలంగాణ జాయింట్ సెక్రటరీ చంద్రశేఖర్ రెడ్డి, బొమ్మిడాల మురళి, మాంచాలక్క వివిధ జిల్లాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, మేధావులు, జర్నలిస్టులు, మాజీ ఐఏఎస్, ఐపీఎస్, అధికారులు, న్యాయవాదులు, జాతీయ ప్రతినిధులు, జిల్లా ప్రతినిధులు, తాలూకా ప్రతినిధులు, అందులో భాగంగానే నాగర్ కర్నూల్ నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటి జిల్లా అధ్యక్షులు చారకొండ బాబు, వనపర్తి జిల్లా, చిన్నంబావి మండలం నాయకులు దేగ శేఖర్ యాదవ్, కోళ్ల అంజి, తగరం ఉగ్ర నరసింహ పాల్గొన్నారు. అక్షర జ్యోతి పత్రిక ఆవిష్కరణ వచ్చిన ఎన్ ఎచ్ ఆర్ సి కుటుంబ సభ్యులకు, మేధావులకు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## హెూటల్ కుక్ చేతిలో వెయిటర్ హత్య

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 25

ఇద్దరి మధ్యలో జరుగుతున్న గొడవను నిలువరించేందుకు వెళ్లిన హెూటల్ వెయిటర్ కుకింగ్ మాస్టర్ చేతిలో దారుణ హత్యకు గురైన ఘటన జగిత్యాలలో చోటుచేసుకుంది. జగిత్యాల పట్టణ శివారు లోని ఓ దాబాలో వంట మాస్టర్ గా పనిచేస్తున్న నేపాల్ కు చెందిన చరణ్ దీప్ సింగ్ హెూటల్ లో పనిచేసే మరో వ్యక్తితో గొడవపడుతున్నాడు. గొడవను గమనించిన వెయిటర్ వంగ శ్రీనివాస్ ఇరువురికి గొడవను ఆపేందుకు ప్రయత్నం చేస్తుండగా, కోపంతో ఊగిపోయిన వంట మాస్టర్ చరణ్ దీప్ సింగ్ బీరు బాటిల్‌తో శ్రీనివాస్ తలపై బాధడంతో శ్రీనివాస్ అక్కడిక్కడే మృతి చెందినట్లు మృతి చెందాడు. హెూటల్ నిర్వాహకులతో సమాచారం అందుకున్న జగిత్యాల టౌన్ పిఎస్ పోలీసులు శవ పంచనామా అనంతరం మృతదేహాన్ని జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. కాగా ఘటనపై జగిత్యాల టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అయితే ఇటీవల ఆటో కిరాయి విషయంలో బీహార్ కు చెందిన వలస కూలీల చేతిలో ఆటో డ్రైవర్ హత్యకు గురికాగా,20 రోజులు కూడా గడవకు ముందే నేపాల్ కు చెందిన వంట మాస్టర్ చేతిలో వెయిటర్ హత్యకు గురైన ఘటన స్థానికంగా కలకలం రేపింది.

# అంగన్వాడి లను అరెస్టు చేయడం సిగ్గుచేటు

తెలంగాణ దినపత్రిక: సెప్టెంబర్ 25.

బోధన్ పట్టణంలోని CITU డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ J శంకర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడి టీచర్లను అరెస్టు చేయడం సిగ్గుచేటు అని తెలియజేస్తూ. ఈ సందర్భంగా ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు అనేక హామీలను ఇచ్చిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం వచ్చి 21 నెలలు పూర్తి చేసుకున్నప్పటికీ ఇచ్చిన హామీలను ఏమాత్రం పరిష్కరించకుండా కాలయాపన చేయడం సరికాదని అన్నారు. అనేకసార్లు తమ సమస్యలను పరిష్కరించమని అధికారులకు మంత్రులకు విన్నవించుకున్నా ఉపయోగం లేని స్థితిలో తప్పనిసరి పరిస్థితుల్లో సిఐటియు ఆధ్వర్యంలో చలో సెక్రటేరియట్ పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విఫలం చేయడానికి అంగన్వాడీ టీచర్లను అరెస్టులు చేస్తూ భయపెట్టడం సరికాదని అన్నారు. అరెస్టులుచేయడం ద్వారా ఉద్యమాలు ఆపలేరని హెచ్చరించారు. ఈ విధానాన్ని





మానుకొని వెంటనే ఇచ్చిన హామీలను పరిష్కరించాలని అన్నారు. రిటైర్మెంట్ అయినా అంగన్వాడీ టీచర్లు ఆయాలకు వారికి వచ్చే బెనిఫిట్స్ ని 14 నెలలుగా ఇవ్వలేదని గుర్తు చేశారు. తమ బెనిఫిట్స్ ని అందుకోకుండానే కొద్దిమంది చనిపోవడం జరిగిందని అన్నారు. ప్రజా పాలన అంటే ఇదేనా అని ప్రశ్నించారు. ఇప్పటికే రైతులు,పేద, ప్రజలు అన్ని రంగాల కార్మికులు కాంగ్రెస్ ప్రభుత్వ విధానాల వల్ల ఇబ్బందులకు గురి అవుతున్నారని గుర్తు చేశారు. అంగన్వాడీ కార్మికులకు, రైతులకు పేద ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఎక్కువ రోజులు ఉండబోదని అన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, కార్మికులకు, ప్రజలకు, రైతులకు న్యాయం చేసి వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని రేవంత్ రెడ్డి సర్కార్ను కోరారు. అరెస్టు అయిన వారిలో రేణుక, విజయలక్ష్మి, శ్రీలక్ష్మి, నాగలక్ష్మి ఉన్నారు.

## వాస్తు పండితుడు బండారు గోవర్ధన్ సన్మానించిన నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 25 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం జిల్లా: వాస్తు శాస్త్రంలో నైపుణ్యంతో, దేవాలయ రూపకల్పనలో ప్రత్యేకతతో, సమాజ సేవలో అచంచలమైన తపనతో పేరు గాంచిన వాస్తు పండితుడు బండారు గోవర్ధన్ ని ఇటీవల నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ "బండారు గోవర్ధన్ జీవితం సమాజానికి స్ఫూర్తిదాయకం. విద్య, వాస్తు శాస్త్రం, దేవాలయ రూపకళ, సేవా విభాగాలలో ఆయన చూపించిన ప్రతిభ ప్రతి ఒక్కరికీ ఆదర్శం" అని కొనియాడారు. జననం మరియు విద్యాభ్యాసం జననం: కొనిజర్ల మండలం, గోపవరం గ్రామం తల్లిదండ్రులు: బండారు పరిపూర్ణయ్య - ఈశ్వరమ్మ విద్యా ప్రస్థానం: ప్రాథమిక విద్య - జిల్లా పరిషత్ హై స్కూల్, కొనిజర్ల ఇంటర్మీడియట్ - గ్రేస్ జూనియర్ కాలేజ్, తనికెళ్ల డిగ్రీ - ఎస్.ఆర్ - బి.జి.ఎన్.ఆర్ కాలేజ్, ఖమ్మం ఎం.ఏ (హిస్టరీ) - కాకతీయ యూనివర్సిటీ వాస్తు శిక్షణ - జ్యోతి వాస్తు కోర్సు, సురవరం ప్రతాప్ రెడ్డి విశ్వవిద్యాలయం, నాంపల్లి ప్రత్యేకత: పాఠ్యపుస్తకాల విజ్ఞానం మాత్రమే కాక, ఆధ్యాత్మికం, సాంస్కృతికం, భౌతిక రంగాలలోనూ పరిజ్ఞానం పెంపొందించుకున్నాడు. వాస్తు సేవలు



మరియు రూపకళ బండారు గోవర్ధన్ ప్రజల చేత 'వాస్తు పండితులు', 'వాస్తు సిద్ధాంతి', 'వాస్తు బ్రహ్మ' అనే బిరుదులు అందుకున్నారు. ఇప్పటి వరకు ఆయన సేవలతో: 1200కు పైగా గృహాలకు వాస్తు ముగ్గులు అమర్చడం గృహప్రవేశాలు, వివాహాలు, విగ్రహ ప్రతిష్ఠలు నిర్వహణ దేవాలయ రూపకల్పన, శిల్పకళా నైపుణ్యం అర్చక సేవలు జాతకాలు, నవగ్రహ పరిహారాలు చేయడం ప్రభావం మరియు ఫలితాలు ప్రజల గృహాలు, దేవాలయాలలో ఆధ్యాత్మిక శాంతి, సౌందర్యం, సౌభాగ్యం పెరిగాయి భౌతిక, మానసిక, ఆధ్యాత్మిక సమతౌల్యం ఏర్పడింది సాంప్రదాయ విలువలు పరిరక్షింపబడ్డాయి సేవల విస్తరణ బండారు గోవర్ధన్ సేవలు అనేక జిల్లాలకు విస్తరించాయి: ఖమ్మం, వరంగల్ ,కృష్ణా, గుంటూరు,మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం. లక్ష్యం: ప్రజలకు ఆధ్యాత్మిక శాంతి, భౌతిక సౌభాగ్యం కలిగించడం మరియు సాంప్రదాయ విలువల పరిరక్షణ. అవార్డులు మరియు గౌరవాలు 2019లో ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్, ఎస్పీ మహమ్మద్ ఇక్బాల్, జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ చేతుల మీదుగా ఉత్తమ విద్యార్థి అవార్డు అందుకున్నారు. ఈ అవార్డు ఆయన ప్రతిభను, సేవలను ప్రజలకు తెలియజేసే ప్రామాణిక గుర్తింపు అయింది. వ్యక్తిత్వం వినయపూర్వక, సహృదయతతో కూడిన వ్యక్తి పర్యావరణం, శిల్పకళా పరిరక్షకుడు సమాజానికి మల్టీడైమెన్షనల్ సేవలు అందిస్తున్న ప్రతీక అనేక జిల్లాల్లో ప్రజల విశ్వాసానికి నిత్య సహాయకుడు ముగింపు బండారు గోవర్ధన్ జీవితం విద్య, వాస్తు శాస్త్రం, దేవాలయ రూపకళ, సమాజ సేవల సమన్వయం. ఆయన కృషి ప్రజల జీవితాల్లో ఆధ్యాత్మిక శాంతి, సౌభాగ్యం నింపుతూ, సాంప్రదాయ విలువలకు నూతన బలం చేకూరుస్తోంది. సమాజానికి స్ఫూర్తి భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలుస్తున్న గోవర్ధన్ సేవలు ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయి.

## పురస్కారాల పులిపాటి

## సేవా శ్రద్ధతోనే విశిష్టత - జీ తెలుగు అచీవర్స్ అవార్డు గ్రహీత డాక్టర్ పులిపాటి ప్రసాద్

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 25 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ప్రతి కదలికలో నిస్వార్థం ఉంటే గుర్తింపు అనివార్యంగా వస్తుంది. సమాజానికి అంకితభావంతో సేవ చేయాలనే తపన కలవారికి ప్రశంసలు, గౌరవాలు వానజల్లుల్లా కురుస్తాయి. అలాంటి అరుదైన వ్యక్తుల్లో ఒకరు డాక్టర్ పులిపాటి ప్రసాద్. విద్యా రంగం నుంచి సామాజిక సేవ వరకు, పర్యావరణ పరిరక్షణ నుంచి రాజకీయ సేవ వరకు అనేక విభాగాల్లో ఆయన చేసిన విశిష్ట కృషికి గౌరవాలు వరుసగా లభిస్తున్నాయి. ఇటీవల ఆయనకు మరో గౌరవం దక్కింది. ప్రముఖ తెలుగు టెలివిజన్ ఛానల్ "జీ తెలుగు" వారు ప్రదానం చేసే అచీవర్స్ అవార్డును ఆయన అందుకున్నారు. హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లోని జలవిహార్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన ఈ వేడుకలో భారత మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్, సినీ దర్శకుడు హరి శంకర్, ఏఐజీ హాస్పిటల్ చైర్మన్ నాగేశ్వర రెడ్డి, జీ తెలుగు ఎడిటర్ భరత్ కుమార్ ఈ అవార్డును పులిపాటి ప్రసాద్‌కు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ, సినీ నటుడు తనికెళ్ళ భరణి, గాయని మంగ్లీ, మౌంటెనీర్ కళావత్ పూర్ణ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. కరోనా సమయంలో ఆపన్న హస్తం ప్రపంచం కరోనా మహమ్మారి వలన వణికిపోయిన సమయంలో డాక్టర్ పులిపాటి ప్రసాద్ చూపిన సేవలు మరువలేనివి. తన సొంత ఖర్చుతో పదిలక్షల రూపాయలు వెచ్చించి వందలాది నిరుపేదలకు నిత్యావసర వస్తువులు, మందులు అందజేశారు. అలాగే తన ఆధ్వర్యంలోని నర్సింగ్, పారా మెడికల్ కళాశాలలో





చదువుతున్న 72 మంది విద్యార్థులకు వారి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని 13 లక్షల రూపాయల మేర ఫీజులను తగ్గించారు. ఈ చర్యతో అనేక కుటుంబాలు ఊపిరి పీల్చుకున్నాయి. రాజకీయ రంగంలో విశిష్ట గుర్తింపు డాక్టర్ పులిపాటి ప్రసాద్ తన రాజకీయ జీవితంలోనూ ప్రత్యేక ముద్ర వేశారు. నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వినియోగదారుల భద్రతా మండలి రాష్ట్ర డైరెక్టర్గా పనిచేశారు. వినియోగదారుల హక్కులపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించారు. కోట్ల విజయభాస్కర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో మద్యపాన నిషేధ కమిటీ ఖమ్మం జిల్లా కన్వీనర్గా నియమితులై సమాజంలో స్ఫూర్తిదాయకమైన పనిని చేశారు. రాజకీయ రంగంలో టిడిపిలో ఉన్నప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆయన సేవలను గుర్తించి పలు అవార్డులు అందించడం విశేషం. పర్యావరణ పరిరక్షణలో అగ్రగామి "జనజాగృతి" పేరిట ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణ కోసం డాక్టర్ ప్రసాద్ విశేషంగా కృషి చేశారు. పద్మశ్రీ వనజీవి రామయ్యతో కలసి మూడు దశాబ్దాల క్రితమే ఐదు లక్షల మొక్కలు నాటారు. ఈ సేవలకు గుర్తింపుగా నాటి ప్రభుత్వం ఆయనకు పర్యావరణ పరిరక్షణ విశిష్ట సేవా అవార్డును బహూకరించింది. రాష్ట్ర గవర్నర్, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఈ అవార్డును స్వీకరించడం చారిత్రాత్మక ఘట్టంగా నిలిచింది. వరుసగా లభించిన అవార్డులు డాక్టర్ పులిపాటి ప్రసాద్ కృషికి ఇప్పటివరకు అనేక విశిష్ట అవార్డులు వరుసగా లభించాయి. 2006: ఉత్తమ విద్యా సంస్థల అవార్డు ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా. 2008: వాగ్దేవి నేషనల్ అవార్డు - ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ చేతుల మీదుగా. 2009: ఉత్తమ ఎడ్యుకేషనలిస్ట్ అవార్డు జిల్లా కలెక్టర్ శశిభూషణ్ కుమార్ చేతుల మీదుగా. 2019: మహాత్మా గాంధీ నేషనల్ అవార్డు గవర్నర్ తమిళిసై చేతుల మీదుగా. 2025: జీ తెలుగు అచీవర్స్ అవార్డు మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు చేతుల మీదుగా. ముగింపు సేవానిరతి, విద్యా దాతృత్వం, రాజకీయ నిజాయితీ, పర్యావరణ పరిరక్షణ ఈ నాలుగు రంగాల్లో డాక్టర్ పులిపాటి ప్రసాద్ కృషి విశేషమైనది. ఆయన అడుగుజాడల్లో నడిచే వారికి ఇది ప్రేరణ. అందుకే ఆయనకు అవార్డులు వరుసగా చేరుతూనే ఉన్నాయి. "సేవే శ్వాస"గా జీవనం సాగిస్తున్న పులిపాటి ప్రసాద్, పురస్కారాలతో కాకుండా ప్రజల మనసుల్లో స్థానం సంపాదించుకున్న గొప్ప వ్యక్తిగా నిలిచారు.

## తాడ్వాయి శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయం పరిశీలన



మునగాల - ప్రతినిధి, సెప్టెంబర్ 25, తెలంగాణ పత్రిక

తాడ్వాయి గ్రామంలో గల శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయాన్ని ఉమ్మడి నల్లగొండ జిల్లా దేవాదాయ శాఖ ఏఈ కిరణ్, సహాయ సంపత్తి సంజీవ్ లు బుధవారం పరిశీలించారు. ఎండోమెంట్ కి సంబంధించి దేవాలయం నిర్మాణం చేపట్టేందుకు కొలతలు వేశారు. త్వరలో దేవాలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మాతంగి బసవయ్య, గోపి, రామి రెడ్డి, కృష్ణ ప్రసాద్, సొసైటీ మాజీ డైరెక్టర్ గట్టు ఉపేందర్ రావు, వట్యావుల సైదులు,దేవరం సుధీర్ రెడ్డి, సోమయ్య, బిక్షం, బాలు, జిల్లేపల్లి శీను, బాలకృష్ణ, ఆలయ పూజారి వారణాసి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ఎస్ గాలిపెల్లి విద్యార్థుల రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 25 తెలంగాణ పత్రిక:




తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న 35వ రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ కబడ్డీ పోటీలకు ఇల్లంతకుంట మండలంలోని గాలి పెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేకల పావని, ఫిజికల్ డైరెక్టర్ సాన బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలుర విభాగంలో 10వ తరగతి విద్యార్థులు బుర్ర హర్షవర్ధన్, సుధగోని అఖిల్, చక్రాల వినయ్, బాలికల విభాగంలో కేశవేని అన్విత, ఎంద్ర సంజన రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు.ఈ నెల 18న సిరిసిల్లలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచి, ఈ నెల 25 నుండి 28 వరకు నిజామాబాద్ జిల్లా ముప్కాల్ మండల కేంద్రంలో జరగనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో వీరు పాల్గొననున్నారు. ఎంపికైన విద్యార్థులను అమ్మ ఆదర్శ కమిటీ చైర్పర్సన్ బట్టు పద్మ శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, ఈ తరం యువజన సంఘం ప్రతినిధులు గోవికారి నరేష్, ఎంద్ర సాయి గణేష్, సీనియర్ క్రీడాకారుడు కేశవేని శ్రీనివాస్, గ్రామ పెద్దలు అభినందించారు.

## కేంద్రమంత్రి 'బండి'ని మర్యాదపూర్వకంగా కలసిన బిజెపి నేత అల్లూరి రామరాజు

కూకట్‌పల్లి సెప్టెంబర్ 25 (తెలంగాణ పత్రిక)



కేంద్రమంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ ను మేడ్చల్ జిల్లా భారతీయ జనతా పార్టీ మాజీ ఉపాధ్యక్షులు అల్లూరి రామరాజు గురువారం మహాశక్తి ఆలయంలో మర్యాదపూర్వకంగా కలిసి దసరా శరన్నవరాత్రి ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అల్లూరి రామరాజు మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీని తెలంగాణ రాష్ట్రంలో తిరుగులేని శక్తిలా బలోపేతం చేయడంలో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కృషి ఎనలేనిదన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంలో బండి సంజయ్ భాగస్వాములవ్వడంతోపాటు రాష్ట్రంలో బిజెపిని మరింత పటిష్టపరిచేందుకు ఆయన విశేషంగా కృషి చేస్తున్నారని కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా, ఆల్విన్ కాలనీ 124 డివిజన్ చెందిన పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ი

## జడ్పీటీసీ బరిలో యువకేరటం అంజి

మునగాల - ప్రతినిధి, సెప్టెంబర్ 25, (తెలంగాణ పత్రిక)



రానున్న స్థానిక ఎన్నికలో మునగాల జడ్పీటీసీ జనసేన పార్టీ అభ్యర్థిగా బాదే అంజి పోటీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మునగాల మండలం జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అభ్యర్థిగా మండల జడ్పీటీసీ గా పోటీచేస్తున్నట్లు తెలిపారు. ఈ మండల జడ్పీటీసీ ఎస్సీ రిజర్వేషన్ వచ్చే అవకాశం ఉందన్నారు. మండల వ్యాప్తంగా బీసీ, ఎస్సీ అణగారిన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారు. పార్టీలకతీతంగా అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. మండలంలో ఉన్న వివిధ సమస్యల పరిష్కారానికి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేందుకు ప్రజల తరఫున పోరాడే వ్యక్తిగా ప్రశ్నించే గొంతుగా, అన్నివేళలా అండగా ఉంటానని తెలిపారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## ఇల్లంతకుంట పేరుకే పెద్ద మండలం అభివృద్ధి లో శూన్యం

-సావనపెల్లి రాకేష్ - సామాజిక ఉద్యమ కారుడు

ఇల్లంతకుంట సెప్టెంబర్ 25 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట మండల కేంద్రంలో సామాజిక ఉద్యమ కారుడు సావనపెల్లి రాకేష్ గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో “ఇల్లంతకుంట పేరుకే పెద్ద మండలం, అభివృద్ధిలో శూన్యం” అని పేర్కొన్నారు.ప్రభుత్వాలు మారుతున్నా, మండలం అభివృద్ధి చెందడం లేదని తెలిపారు. అధికార పార్టీ నాయకులు వ్యక్తిగత స్వార్ధ రాజకీయాలకు బానిసలుగా మారి ప్రజా సమస్యలను విస్మరించడం సరియని కాదని చెప్పారు. రానున్న రోజుల్లో స్వార్ధ రాజకీయ నాయకులను ప్రజలు నమ్మి ఓట్లు వేయలేరు అని హెచ్చరించారు. మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ ఇల్లంతకుంటలో డబల్ బెడ్ రూమ్ ఇళ్లను దసరా పండుగ సందర్భంగా లబ్ధిదారులకు వెంటనే పంపిణీ చేసి, మండల అభివృద్ధికి కృషి చేయాలని సావనపెల్లి రాకేష్ డిమాండ్ చేశారు. లేకపోతే, పెద్ద ఎత్తున లబ్ధిదారులు, ప్రజలను ఏకీకృతం చేసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు పాటుపడాలి

-డీఆర్ డిఓ కిషన్




లక్షెట్టిపేట,సెప్టెంబర్ 25,తెలంగాణ పత్రిక:

పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి ఎస్. కిషన్ పిలుపునిచ్చారు. గురువారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీడీఓ సరోజ,గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్, ఐకేపీ సిబ్బంది తో కలిసి శ్రమదానం నిర్వహించారు. ఆవరణలోని పిచ్చిమొక్కలను తొలగించారు. వారంలో రెండు గంటలు ప్రభుత్వ సిబ్బంది శ్రమాధానం నిర్వహించాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సరోజ, జిల్లా అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ కిరణ్, సోషల్ ఆడిట్ ఎస్టిఎం వేణు, ఏపిఓ వేణుగోపాల్, ఏపీఎం భూమక్క, ఈసీలు స్వామి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులో ప్రయాణించండి బహుమతులు పొందండి

నర్సంపేట సెప్టెంబర్ 26 తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు బతకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రయాణికుల కోసం ప్రత్యేక లక్కీడ్రా స్కీం నిర్వహిస్తోందని నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ గురువారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. ఈనెల 27 నుంచి అక్టోబర్ 6 వరకు ఆర్టీసీ సెమీడీలక్స్, డీలక్స్, మెట్రో డీలక్స్, సూపర్ లగ్జరీ, లహరి, అన్ని ఏసీ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణి కులు తమ టికెట్ పైన పేరు, ఫోన్ నెంబర్, చిరునామా రాసి నర్సంపేట బస్టాండ్ లో ఏర్పాటు చేసిన బాక్స్ లో వేయాలన్నారు. అక్టోబర్ 8వ తేదిన ప్రాంతీయ కార్యాలయంలో జిల్లా స్థాయి అధికారుల సమక్షంలో లక్కీ డ్రా నిర్వహించబడుతుందన్నారు. ముగ్గురు విజేతలను ఎంపిక చేసి నగదు బహుమతులు అందజేస్తారు. మొదటి బహుమతి రూ.25వేలు, రెండో బహుమతి రూ. 15వేలు, మూడో బహుమతి రూ.10 వేలు నగదు రూపంలో అందిస్తామన్నారు. ఈ అవకాశాన్ని ఆర్టీసీ ప్రయాణి కులు సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ సూచించారు.

## ఉపాధిపనులు పారదర్శకంగా నిర్వహించాలి

-డీఆర్ డిఓ ఎస్. కిషన్

లక్షెట్టిపేట, సెప్టెంబర్ 25,తెలంగాణ పత్రిక:



మహాత్మ గాంధీ జాతీయ ఉపాధిహామీ పనులు పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎస్. కిషన్ అన్నారు. మండలం లోని 18 గ్రామ 2024-2025ఆర్థిక సంవత్సరం రూ. 3.75 కోట్ల తో చేపట్టిన ఉపాధిహామీ పనులకు గాను ఈనెల 17 నుంచి 23 వరకు సోషల్ ఆడిట్ టీమ్ గ్రామాల్లో తనికీలు నిర్వహించారు.కాగా గురువారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావేదికలో అయన పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం కూలీలకు పనులు కలిపించాలని, వేతనాల చెల్లింపులో ఎలాంటి అవకతవకలు జరిగిన ఉపేక్షించేదిలేదని పేర్కొన్నారు. కొన్ని ప్రొసీజర్స్ లోపం వల్ల రూ. 4వేలు పెనాల్టీలు,రూ. 1839 రికవరీ మొత్తం రూ. 5839 రికవరీ కి ఆదేశించారు.ఈకార్యక్రమం లో ఎంపీడీఓ సరోజ, అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ కిరణ్,సోషల్ ఎస్ టీ ఎం వేణు, ఏపీఓ వేణుగోపాల్, ఎస్ ఆర్పీ సాయిలు, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది ఉన్నారు.

## అంగన్వాడి టీచర్ల అరెస్టును ఖండిస్తూ సంఘీభావం

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 25 తెలంగాణ పత్రిక




తెల్లాపూర్ మున్సిపాలిటీ ఉస్మాన్ నగర్ 11వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ అంతగిరిపల్లె చిట్టి ఉమేశ్వర్, నాయకులు దోకూరి రవీందర్ రెడ్డి, అంతగిరిపల్లె ప్రేమ్ కుమార్, కుమ్మరి అనిల్ కుమార్, కుమ్మరి రాజు తదితరులు అంగన్వాడి టీచర్ల అరెస్టులను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ - అంగన్వాడి టీచర్లు తమ న్యాయమైన డిమాండ్ల కోసం శాంతియుతంగా ఉద్యమం చేస్తున్న సమయంలో వారిని అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. సమస్యలను పరిష్కరించకుండా పోలీసులను ఉపయోగించి అణచివేయాలనుకోవడం సరైంది కాదని పేర్కొన్నారు. అంగన్వాడి టీచర్లు పేద పిల్లలకు విద్యతో పాటు పౌష్టికాహారం అందించే గొప్ప సేవ చేస్తుంటే, వారిని ఇబ్బందులకు గురిచేయడం అన్యాయం అని వ్యాఖ్యానించారు. టీచర్లకు తమ సంపూర్ణ సంఘీభావం ఉంటుందని, వారి పోరాటంలో మద్దతుగా నిలుస్తామని స్పష్టం చేశారు.

## డిపో మేనేజర్ ని కలిసిన ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 25 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



టి జి ఎస్ ఆర్ టి సి ఖమ్మం డిపో నూతనంగా మహబూబాబాద్ నుండి ఖమ్మం బదిలీగా వచ్చిన డిపో మేనేజర్ శివప్రసాదని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి పిల్లి రమేష్ డిపో కార్యదర్శి బుచ్చిబాబు టిఐ 3 రామకృష్ణ మెకానిక్ కృష్ణ జెకె కుమార్ సి ఆర్ సి రెడ్డి భాష తహర్ బాషా నాగరాజు పెంటయ్య డిపో మేనేజర్ శివప్రసాద్ను మర్యాదపూర్వకంగా కలుసుకొని వారికి పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికే ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిపో మేనేజర్ గా నూతన బాధ్యతలు చేపట్టినటువంటి శివప్రసాద్ సారుద్యములో ఉద్యోగులందరికీ మేలు జరగాలని వారు కూడావిధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసే మంచి గుర్తింపు తెచ్చుకొని ఎంప్లాయిస్ యూనియన్ నాయకుల ద్వారా మంచి ప్రశంసల పొందాలని వారు ఆకాంక్షించారు.

## అంతర్ ప్రాంగణ క్రీడా పోటీలలో గీతం హైదరాబాద్ విద్యార్థుల ప్రతిభ

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 25 తెలంగాణ పత్రిక




గీతం వ్యవస్థాపకుడు డాక్టర్ ఎం.వి.వి.ఎస్. మూర్తి స్మారక అంతర్ ప్రాంగణ క్రీడా పోటీలు (ఇంటర్ క్యాంపస్ టోర్నమెంట్)లో గీతం హైదరాబాద్ ప్రాంగణ విద్యార్థులు తమ క్రీడా సత్తాను చాటిచెప్పారు. విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాల ప్రతిభావంతులైన విద్యార్థి అథ్లెట్లను ఒకచోట చేర్చిన ఈ పోటీల్లో హైదరాబాద్ జట్లు అథ్లెటిక్స్, టీమ్ గేమ్స్, రాకెట్ స్పోర్ట్స్లో పతకాలు సాధించి ప్రత్యేక గుర్తింపు పొందాయి. అథ్లెటిక్స్ విభాగంలో 100, 200, 1500 మీటర్ల పరుగు, షాట్పుట్, పురుషులు-మహిళల 4x100 మీటర్ల రిలేల్లో పతకాలు గెలుచుకున్నారు. జట్టుగా పోటీపడే క్రీడల్లో హైదరాబాద్ పురుషుల జట్లు క్రికెట్, ఫుట్బాల్, బాస్కెట్బాల్లో రజతం, మహిళల జట్టు వాలీబాల్లో రజతం సాధించాయి. కబడ్డీలో పురుషులు స్వర్ణం, మహిళలు రజతంతో మెరిశారు. రాకెట్ క్రీడల్లో మహిళలు పికిల్బాల్, బ్యాడ్మింటన్లో స్వర్ణం గెలిచారు. పురుషుల విభాగంలో పికిల్బాల్, టేబుల్ టెన్నిస్, చెస్లలో రజతం సాధించారు. మొత్తంగా, హైదరాబాద్ ప్రాంగణం నుంచి 33 మంది విద్యార్థులు దక్షిణ భారత ప్రాంతీయ (సౌత్ జోన్) పోటీలకు ఎంపికై గీతం యూనివర్సిటీకి ప్రాతినిధ్యం వహించనున్నారు.

## రక్తదానం దాతలకూ మేలుచేస్తుంది : డా. వినయ్ గుప్తా

-గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ ఫార్మసిస్ట్ దినోత్సవం

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 25 తెలంగాణ పత్రిక







రక్తదానం చేయడం దాతలకు కూడా ఆరోగ్యప్రదమేనని, ఇది రక్తపోటు తగ్గించడంతో పాటు కొత్త రక్తాన్ని ఉత్పత్తి చేసి చురుకుగా ఉండేలా చేస్తుందని కేంద్ర ఔషధ నియంత్రణ మండలి (సీడీఎస్సీవో) అసిస్టెంట్ డ్రగ్ కంట్రోలర్ డా. వినయ్ కుమార్ గుప్తా అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో నాలుగు రోజుల పాటు జరిగిన ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవం వేడుకలు గురువారం ముగిశాయి. ముగింపు సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డా. గుప్తా మాట్లాడుతూ, దేశంలో 145 కోట్ల మంది ప్రజలు ఉన్నప్పటికీ వియత్నాం వంటి చిన్న దేశాల నుంచి ప్లాస్మాను దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఉందని విచారం వ్యక్తం చేశారు. సగం మంది ప్రజలు ముందుకొచ్చి రక్తదానం చేస్తే, భారత్నే రక్త ఎగుమతి చేసే స్థాయికి తీసుకెళ్లవచ్చని అభిప్రాయపడ్డారు. ఔషధాలను కొనుగోలు చేసే సమయంలో వినియోగదారులు తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. ఫార్మా పరిశ్రమలో కష్టపడి పనిచేసిన అనుభవం వల్లే తాను యూపీఎస్సీ పరీక్షలో ద్వితీయ స్థానం సాధించి డ్రగ్ కంట్రోలర్ స్థాయికి ఎదిగానని గుర్తుచేశారు. గీతం ఫార్మసీ స్కూల్ జాతీయ ర్యాంకింగ్స్లో మరింత అగ్రస్థానంలో నిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐఐసీటీ సీనియర్ సైంటిస్ట్ డా. టి. కుమారగురు, యశోద ఆసుపత్రి క్లినికల్ ఫార్మసిస్ట్ డా. రేష్మా అజయ్ తదితరులు ఫార్మసీ రంగంలో అవకాశాలు, అనుభవాలను పంచుకున్నారు. వేడుకలలో భాగంగా వక్తృత్వం, పోస్టర్ ప్రజెంటేషన్, వ్యాసరచన, మోడల్ ఎగ్జిబిషన్, సృజనాత్మక పోటీలు, క్రీడా కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించగా, విజేతలకు పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

## శ్రీ పద్మనాభ డిగ్రీ కళాశాల లో బతుకమ్మ సంబరాలు

సదాశివపేట, సెప్టెంబర్ 25,(తెలంగాణ పత్రిక )



సదాశివపేట పట్టణంలోని శ్రీ పద్మనాభ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో బతుకమ్మ సంబురాలు అంగరంగా వైభవంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ అనిల్ కుమార్ అన్నారు. కళాశాల లో విద్యార్థులు తిరొక్క పువ్వులను సేకరించి తెలంగాణ సాంప్రదాయం ఉట్టిపడేలా బతుకమ్మ ను సిద్ధం చేసుకుని పూజ కార్యక్రమం నిర్వహించి విద్యార్థినిలు బతుకమ్మ పాటలు పాడుతూ బతకమ్మ పాటలు ఆడుతూ బతుకమ్మ సంబరాలను ఘనంగా సంతోషంగా నిర్వహించుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ అన్నారు. తెలంగాణ ప్రాంతంలో పుట్టి ఎల్లలు ధాటి ప్రపంచానికే పరిచయమైన గొప్ప పండుగ ఈ బతుకమ్మ పండుగను కళాశాల ప్రాంగణంలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ నాగరాజు, కళాశాల అధ్యాపకులు అరవింద్ రావు, ప్రవీణ్ కుమార్, నర్సింలు, సతీష్ కుమార్, సంగమేశ్వర్ రెడ్డి,, జంగం మహేష్ స్వామి, రవీందర్, నర్సింలు, మౌనిక, సౌజన్య, శ్రావణి, వైష్ణవి మరియు కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బైరం బాలరాజు తన కూతుర్ని దేవుని సన్నిధిలో సేవకు అప్పగించటం అభినందనయం..ప్రముఖ జర్నలిస్ట్ బాబురావు

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 25 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం పెద్ద మునగాల గ్రామానికి చెందిన బైరం బాలరాజు తన కుమార్తెను ప్రభు సన్నిధిలో సేవ చేయుటకు సిస్టర్ గా అప్పగించటం అభినందనీయమని ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ ఇండియన్ జర్నలిస్టుల యూనియన్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ ఎంపీ బాబురావు పేర్కొన్నారు.బుధవారం బాబురావువారి స్వగ్రామానికి వెళ్లి బాలరాజు కుమార్తె సిస్టర్ అశ్వినినీ దుస్సాల్వాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు.అనంతరం బాలరాజ్ మరియమ్మ దంపతులను కుమార్తెను సిస్టర్ గా దేవుని సేవకు అప్పగించిన విధానం పట్ల వారిని అభినందిస్తూ సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సిస్టర్ అశ్విని నిండు నూరేళ్లు ప్రభువు సేవకు అంకితం కావాలని దేవుని ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఉన్నతమైన శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.ఎంతో కష్టపడి తమ తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకొచ్చి దేవుని సేవలో నిమగ్నమై దేవుని సేవ చేయాలని అంకితమైనటువంటి అశ్విని పలువురు యువతీ యువకులు ఆదర్శంగా తీసుకొని సమాజంలో తోటి వారి పట్ల దయ జాలి కరుణ కలిగి జీవించాలని ఆకాంక్షించారు.వారి తల్లిదండ్రులకు ప్రేమపూర్వకమైనటువంటి కృతజ్ఞతలు తెలియజేశారు.

# శబరిమల కొండకు మహా పాదయాత్రలో 40 మంది అయ్యప్ప భక్తులు

**ఇల్లంతకుంట, సెప్టెంబర్ 25, తెలంగాణ పత్రిక:**

రాజన్న సిరిసిల్ల: ముస్తాబాద్ హరిహర పుత్ర అయ్యప్ప దేవాలయం నుంచి రాజు గురుస్వామి సారథ్యంలో 40 మంది భక్తులు శబరిమల మహా పాదయాత్ర కొనసాగిస్తున్నారు. ఆగస్టు 20న ప్రారంభమైన ఈ యాత్రలో భక్తులు ఇప్పటికే 800 కిలోమీటర్లు నడిచి, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలను దాటి తమిళనాడులో అడుగుపెట్టారు. మహా పాదయాత్ర చేస్తున్న ఇల్లంతకుంట గ్రామానికి చెందిన అంతటి రామచంద్రం స్వామి ఒక ప్రకటనలో తెలిపారు, మరో 20 రోజుల్లో శబరిమల చేరుకుని హరిహర



పుత్ర అయ్యప్ప స్వామి దర్శనం చేసుకోబోతున్నామని తెలిపారు.పాదయాత్రలో పాల్గొంటున్న భక్తులురాజు గురుస్వామి శాంతి స్వరూపులు, నారాయణ గురు స్వామి, డాకూరి నాగరాజ్ స్వామి, చీటి జితేందర్ రావు, నర్సింగరావు, సత్యము గురుస్వామి, జనగామ శరత్ రావు, దావతి పండరి, మెరుగు అంజాగౌడ్, కాల్వ బాలాజీ, వెంకన్న జుకంటి, సడిమేల ఎల్లం, మాదవనేని ఆనందరావు, నారాయణస్వామి, రాచమడుగు వెంకన్న, జుకంటి వెంకట కిషన్, అరుట్ల మహేష్ రెడ్డి, ఉప్పల కృష్ణ, చీటి వేణురావు, పులి నర్సింలు, కృష్ణమూర్తి, అన్నమయ్య శ్రీను, కదిరే స్వామిగౌడ్, జింక తిరుపతి, తిరుపతిరావు, పుట్ట మల్లేశం, రాజు, బొప్ప వెంకటరమణ, ఎర్రుల రాజు, కంపెల్లి శ్రీనివాస్, అంతటి రామచంద్రం, రమేష్ రెడ్డి, గునిగంటిరాజ్ కుమార్, వంశీకృష్ణ, మెంట్ల రాజిరెడ్డి, పుట్ట దేవరాజ్, లింగాల జనార్ధన్ రెడ్డి, రాఘవేంద్ర నాయుడు, దేవయ్య, దొనకుల కరుణాకర్.

# ఇల్లంతకుంటలో శ్రీ పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి

**ఇల్లంతకుంట, సెప్టెంబర్ 25 (తెలంగాణ పత్రిక)**

ఇల్లంతకుంట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీ పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భూమల్ల అనిల్ కుమార్ అన్నారు, శ్రీ పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయులు జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్నప్పటికీ అత్యంత సామాన్య జీవనం, క్రమశిక్షణతో, నియమ నిబంధనలతో జీవించారని. వారి ఆచరణ పద్ధతులు అనేక నాయకులు, కార్యకర్తలకు ప్రేరణగా నిలిచాయని



తెలిపారు. ఉపాధ్యాయులు ఉన్నత విద్య పూర్తి చేసిన తర్వాత దేశమాత సేవలో ప్రచారకుడిగా పనిచేసి, జనసంఘంలో చేరారని. వారి "ఇంటిగ్రల్ హ్యూమనిజం" మరియు అంత్యోదయ సిద్ధాంతాలు నేటి సమాజానికి ఎంతో మేలు చేశాయని తెలిపారు. జాతీయ స్థాయి నాయకుడిగా ఉండి, అనుమానాస్పద పరిస్థితుల్లో మరణించిన ఆయన మృతి నేటికి మిస్టరీగా ఉంది అని పేర్కొన్నారు.వేడుకల్లో రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం, జిల్లా కౌన్సిల్ సభ్యుడు బత్తిని సాయి గౌడ్, జిల్లా నాయకులు దేశెట్టి శ్రీనివాస్, అసెంబ్లీ కో-కన్వీనర్ బత్తిని స్వామి, మాజీ మండల అధ్యక్షులు నాగసముద్రల సంతోష్, మండల ఉపాధ్యక్షులు చిమ్మనగొట్టు శ్రీనివాస్, భూత్ అధ్యక్షులు మిట్టపల్లి మధు, పినికాశి అనిల్, కనకయ్య, శేఖర్ మరియు అనేక కార్యకర్తలు పాల్గొన్నారు.

# సొసైటీలో భారీ అక్రమాలే !

**-గత ఐదు సంవత్సరాల ఆడిట్ అంతా నిరాధారమే?**
**-ఎంక్వయిరీ ఆఫీసర్లు అంత అవినీతి పరులే!**
**-ధాన్యం విక్రయాలలో లక్షలు చేతులు మారినట్లు నిర్ధారణ**
**-కుండ బద్దలు కొట్టిన నారాయణపురం డిసిసిబీ డైరెక్టర్!**

**అశ్వరావుపేట సెప్టెంబర్ 25 తెలంగాణ పత్రిక**







భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొసైటీలోని 2020-21 -22, సంవత్సరంల నందు భారీ నుండి అతి భారీగా అక్రమాలు జరిగాయని అప్పటి ఎంక్వైరీ అధికారులు సీఈఓ వద్ద భారీ స్థాయిలో ముడుపులు తీసుకుని ఆడిట్ నిర్వహించారని గత ఐదు సంవత్సరాలలో అనేక అక్రమాలుగా రైతులకు లోన్లు మంజూరు చేశారని అంతేకాకుండా ప్రతి ఏటా 40 నుండి 50 లక్షల రూపాయలు డి సి సి బి డైరెక్టర్ గా నిధులు మంజూరు చేస్తే భారీగా అక్రమాలకు పాల్పడతారా! అంటూ నారాయణపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు మరియు డిసిసిబి డైరెక్టర్ ఖమ్మం నిర్మల పుల్లారావు నిరాధారమైన ఆరోపణలు మండలంలో సంచలనం సృష్టిస్తున్నాయి. పట్టణం పరిధిలోని సొసైటీ నందు గత నాలుగు రోజులుగా సీఈవో సస్పెన్షన్ పై కొందరు డైరెక్టర్లు రహస్యంగా సమావేశం ఏర్పడి కొత్తగా సీఈఓ వివరాలతో చర్చించినట్లు విశ్వసనీయ సమాచారం ఇటువంటి సందర్భంలో డిసిసిబి డైరెక్టర్ నిర్మల పుల్లారావు మాట్లాడుతూ గత సంవత్సరాలలో సొసైటీ నందు అనేక అక్రమాలు జరిగాయని దానిపై విచారణ నిర్వహించిన అధికారి యంత్రాంగం అప్పటి సొసైటీ సీఈఓ గా విధుల్లో కొనసాగుతున్న ఉద్యోగు వద్ద భారీగా ముడుపులు తీసుకొని మూడు సంవత్సరాల సంబంధించిన ఆడిట్ అంతా తప్పుడు నివేదికను సమర్పించారని భారీగా కుంభకోణం జరిగితే వెలుకులు తీయాల్సిన అధికార యంత్రాంగం అవినీతికి పాల్పడ్డారని అటువంటివారిని నేటికీ విధుల్లో జిల్లాలో కొనసాగించడం రైతులు చేసుకున్న శాపం అంటూ డిసిసిబి డైరెక్టర్ నిర్మల పుల్లారావు మండిపడ్డారు. ఎరువులు విత్తనాల కుంభకోణాలలో భారీగా లక్షల రూపాయలు పక్కదారి పట్టాయని విచారించవలసిన అధికార యంత్రాంగం ఎందుకు మౌనంగా ఉందో తెలియని పరిస్థితిలో ఉందంటూ ధ్వజమెత్తారు. పేట సొసైటీ కార్యాలయంలో మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అంత అవినీతిపరులే అంటూ డి సి సి బి డైరెక్టర్ మాట్లాడడంపై డైరెక్టర్లు కాకుండా రైతులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలకు అనేక అనుమానాలు లేవనెత్తుతున్నాయి ఏది ఏమైనా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లో 51 ఎంక్వయిరీ కొనసాగిస్తే భారీ స్థాయిలో అవినీతి వెలికలు తీసే అవకాశం ఉన్నట్లు కొందరు రైతులు మీడియా ముఖంగా తెలుపుతున్నారు. ఇటువంటి అవినీతి కార్యాలయంలో జరిగిన రైతుల సొమ్ము దోపిడీపై విచారణ కొనసాగిస్తారా! గతంలో అవినీతికి పాల్పడిన అధికారులను సైతం విచారిస్తారా! అన్న సందేహాలు సైతం మండలంలో పలు అనుమానాలకు దారితీస్తుంది.

# గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పథకం పై సామాజిక తనిఖీ

**వాంకిడి, సెప్టెంబర్ 25 (తెలంగాణ పత్రిక):**

వాంకిడి గ్రామ పంచాయతీలో ఏ.పి.ఓ శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం పై జిల్లా అధికారులు గురువారం 15 వ సామాజిక తనిఖీ నిర్వహించారు. 2024 ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు పథకం అమలును జిల్లా అధికారులు డి.ఆర్.పి చందు,టీ ఏ సంబాజీ లు పరిశీలించారు. పనిదినాలు, వేతన చెల్లింపుల రికార్డులు ధృవీకరించారు. 2024 ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు పథకం అమలులో రూ.37,28,798 ఖర్చు అయినట్టు మండల ఏ.పి.ఓ తెలిపారు. కూలీలకు



సమయానికి వేతనాలు చెల్లించ బడ్డాయా, పనుల నాణ్యత ఎలా ఉందన్న విషయాలను పరిశీలించారు. లబ్ధిదారుల ఫిర్యాదులు స్వీకరించారు. ఆధార్



అప్‌డేట్, కొత్త జాబ్ కార్డులపై సూచనలు ఇచ్చారు. గ్రామ కార్యదర్శి శివకుమార్, కారోబారి శంకర్,ప్రభాకర్ గ్రామ పంచాయతీ సిబ్బంది, ఉపాధి హామీ కూలీలు సమావేశంలో పాల్గొన్నారు.

# మై భారత్ ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి

**తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 25 పెద్దపెల్లి**

ఈరోజు మై భారత్ పెద్దపల్లి మరియు సుభాష్ చంద్రబోస్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో పెద్దపల్లి మహిళా జూనియర్ కళాశాలలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మహిళా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి రవీందర్ గారు ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ నరహరి గారు ఇంచార్జ్ టీచర్ రమాదేవి రామకృష్ణ గారు మాట్లాడుతూ దీనదయాళ్ ఉపాధ్యాయ (25 సెప్టెంబరు 1916 - 11 ఫిబ్రవరి 1968), పండిట్జీ అనే పేరు ద్వారా పిలువబడే ఒక భారతీయ రాజకీయ



నాయకుడు, సమగ్ర మానవతావాద భావజాలం యొక్క ప్రతిపాదకుడు మరియు భారతీయ జనతా పార్టీ (BJP) యొక్క పూర్వగామి అయిన రాజకీయ పార్టీ భారతీయ జనసంఘ్ (BJS) నాయకుడు .విద్యార్థులకు వ్యాసరచన పోటీలు మరియు ఉపన్యాస పోటీలు నిర్వహించడం జరిగింది. గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి మరియు ద్వితీయ బహుమతి తృతీయ బహుమతులు అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలోప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు సంతోష్ రెడ్డి ప్రసన్న రామకృష్ణ అశ్విని దీప నవ్య రాజమణి శ్రీలత కుమారస్వామి మరియు మై భారత్ పెద్దపల్లి ప్రతినిధి రేషవేణి మహేష్ గారు మరియు యూత్ క్లబ్ సభ్యులు సాయి కుమార్ రాకేష్ ధీరజ్ విద్యార్థులు పాల్గొన్నారు

## అంగన్వాడిలో ఘనంగా పోషణ మాస ఉత్సవాలు



**దేవరుప్పుల, సెప్టెంబర్ 25 (తెలంగాణ పత్రిక):**

మండలంలోని సీతారాంపురం అంగన్వాడీ కేంద్రంలో గురువారం పోషణ మాస ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. అంగన్వాడి కేంద్రంలో కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, పుష్పాలతో బతుకమ్మలను చాలా చక్కగా అలంకరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంగన్వాడీ సూపర్వైజర్ శ్రీదేవి హాజరయ్యారు. ఆలంకరించిన బతుకమ్మలను అంగన్వాడి కేంద్రం ముందు ఉంచి బతుకమ్మ ఆటలు ఆడారు. ఈ సందర్భంగా టీచర్లతో పాటు, పిల్లల తల్లిదండ్రులు సాంప్రదాయ నృత్యాలను అలరించారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు అన్నపూర్ణ, సువర్ణ, యాకమ్మ ఆయాలు తదితరులు పాల్గొన్నారు.ు

## జల్లేపల్లి వృద్ధాశ్రమానికి పీఎస్ఆర్ ట్రస్టు ద్వారా 25 వేల నగదు బహుకరణ



**(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 25 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)**

తిరుమలాయపాలెం మండల పరిధిలోని జల్లేపల్లి గ్రామంలో కల్వరి మహిమా స్వరం చర్చి వృద్ధాశ్రమానికి పి ఎస్ ఆర్ ట్రస్టు ద్వారా 25 వేల రూపాయల నగదును గురువారం నాడు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంస్థ నిర్వాహకురాలు వసంతమ్మకు ఖమ్మం క్యాంపు కార్యాలయంలో అందజేసినారు. సంస్థ నిర్వాహకులను అభినందిస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా కొనసాగించాలని ఈ సందర్భంగా మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో పోట్ల కిరణ్ కుమార్, నాగండ్ల ప్రసాద్, దడిదల రమేష్, చిప్పరపల్లి రమేష్, తురక వేణు, తదితరులు పాల్గొన్నారు.

## స్వస్థ నారి కార్యక్రమం లో పాల్గొన్న వైద్యులు

**భిక్నూర్, సెప్టెంబర్ 25 ( తెలంగాణ పత్రిక )**

భిక్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాను కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పరిధిలోని రామేశ్వర్ పల్లి, ఇస్సన్నపల్లి, కాచపూర్ పల్లె దవఖానా లొ స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని డా. యామీమా ఆధ్వర్యంలో కాచపూర్ లో ఎం ల్ ఎచ్ పి పూజా, శ్యామల ఏ ఎన్ ఏం మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. రామేశ్వర్ పల్లెలో డా. అమిత మాధవి ఏ ఎన్ ఏం మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. ఇస్సనపల్లి గ్రామంలో లో ఎం ల్ ఎచ్ పి ప్రశాంత్ యశోద ఏ ఎన్ ఏం పాల్గొని క్యాంపులను విజయవంతంగా నిర్వహించారు.

## కాకరవాయి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో

**-దేవి శరన్నవరాత్రోత్సవముల సందర్భంగా అన్నదాన కార్యక్రమం.**



**(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 25 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)**

మండల పరిధిలోని కాకరవాయి లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యం లో దుర్గా దేవి శరన్నవరాత్రోత్సవముల భాగంగా శ్రీ దుర్గాదేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో అమ్మవారికి ప్రతేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నమ్మన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత నల్లగట్టు శ్రీనివాస్ స్వప్న దంపతులు అన్నదాన ధాత గా భాష పొంగు రవి లక్ష్మీ దంపతులు కమిటీ సభ్యులు నల్ల గట్టు నవీన్ నల్లగట్టు వేణు నల్లగట్టు రాజు నల్లగట్టు మధు నల్ల గట్టు నిఖిల్ నల్లగట్టు నగేష్ నల్లగట్టు శ్రీను నల్లగట్టు నాగయ్య నల్లగట్టు జనార్ధన్ నల్లగట్టు దయాకర్ నల్లగట్టు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదలతో అన్ని సాధ్యం

గుండాల, తెలంగాణ పత్రిక ప్రతినిధి:( యాదాద్రి)



మండల పరిధిలోని వెల్మజాల గ్రామానికి చెందిన జోలం పాండు - స్వరూప కుమారుడు నగేష్ ఎంబీబీఎస్ సీటు సాధించాడు. స్టేట్ లెవెల్ ర్యాంకు 2028 రావడంతో చదువుకు పేదరికం అడ్డు కాదని తల్లిదండ్రులు చాలా సంతోషాన్ని వ్యక్తం చేశారు. నగేష్ మాట్లాడుతూ తనకొచ్చిన స్టేట్ లెవెల్ ర్యాంకుతో భద్రాద్రి కొత్తగూడెం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు వచ్చిందని నాకు మొదటి నుండి విద్యను అందించిన దేవరుప్పుల మండల కేంద్రంలోని శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ కరస్పాండెంట్ తోటకూరి పాండుకృష్ణకు,ప్రిన్సిపాల్ తోటకూరి స్వప్న ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం గ్రామస్తులు నగేష్ కుఅభినందనలు తెలిపారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నాలుగవ రోజు శ్రీ కాత్యాయని దేవిగా దర్శనమిచ్చిన దుర్గామాత అమ్మవారు



(తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 25

వెల్దుర్తి మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. మండల పరిధిలోని కుకునూరు,మన్నె వారి జలాల్పూర్, వెల్దుర్తి,శేరిలా గ్రామాలలో దుర్గామాత మాలాదరణ స్వీకరించిన భక్తులు అమ్మవారిని ప్రతిష్టించి నిత్య పూజలు చేస్తున్నారు. ఉత్సవాలు నాలుగవ రోజు అమ్మవారు భక్తులకు కాత్యాయని దేవి రూపంలో దర్శనమిచ్చారు అమ్మవారి సన్నిధిలో మాతలు అఖండ భజనలు చేయడంతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.

## 'విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలి'

-ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రాజారెడ్డి.



సదాశివనగర్, సెప్టెంబర్25(తెలంగాణ పత్రిక):

విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలని,క్రమం తప్పకుండా,క్రమశిక్షణతో కళాశాలకు హాజరు కావాలని సదాశివనగర్ మండల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రాజారెడ్డి అన్నారు.కామారెడ్డి పట్టణంలోని హైటెక్ కంప్యూటర్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత వృత్తి,విద్యపై ఇంటర్న్షిఫ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సాధారణ పాఠశాల రోజుల్లో కాకుండా సెలవులో శిక్షణ ఇవ్వడం ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను పెరుగుతాయన్నారు.శిక్షణ నేర్చుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాలను వినియోగించుకోవాలని కోరారు.విద్యార్థులు మొదటి నుంచే తమ లక్ష్యాన్ని ఎంచుకొని,దాని సార్థకతకు కష్టపడాలని సూచించారు.

## ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు

-కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తెలిపారు

సెప్టెంబర్25(తెలంగాణ పత్రిక):



మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని శ్రీమతి రాయ రావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం టీచర్స్, పేరెంట్స్ సమావేశం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు కళాశాల ఆవరణలో సమావేశం ఏర్పాటు చేస్తామని విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య, మేఘన సౌకర్యాలు సమకూరుస్తున్నామని పేర్కొన్నారు. తల్లిదండ్రుల అభిప్రాయం మీదకు వారి సూచనలు సలహాలు స్వీకరించి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కళాశాల మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

# పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు



పెద్దపల్లి, నియోజకవర్గ సెప్టెంబర్ 25 (తెలంగాణ పత్రిక)



పండిట్ దీనదయల్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకుని సుల్తానాబాద్ మండలం కనుకుల గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్, బిజెవైఎం నాయకులు వడ్లకొండ శశి వర్ధన్ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగినది. అనంతరం సేవా పక్వాడా అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమంలో భాగంగా కనుకుల పెద్దమ్మ తల్లి ఆలయ ఆవరణలో సేవా పక్వడా జిల్లా కన్వీనర్ నల్ల మనోహర్ రెడ్డి, కొకన్వీనర్ మిట్టపల్లి ప్రవీణ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సౌదరి మహేందర్ యాదవ్ లతో కలిసి మొక్కలు నాటడం జరిగింది.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ మాట్లాడుతూ, దేశానికి ఆయన చేసిన అద్భుత సేవలను స్మరించుకుంటూ ఆయన చూపిన అంత్యోదయ సిద్ధాంతం, ఏకాత్మ మానవతావాద మార్గాన్ని అనుసరించాలన్న సంకల్పం వ్యక్తమైంది.భారతీయ జన సంఘ్ వ్యవస్థాపణలో కీలక పాత్ర పోషించడం జరిగిందని, ఉత్తరప్రదేశ్ లోని బెగుసరాయ్ రైల్వేస్టేషన్ సమీపంలో వారిని అత్యంత కిరాతకంగా చంపడం జరిగిందని, వారి జ్ఞాపకార్ధం రైల్వేస్టేషన్ కి వారి పేరు పెట్టడం జరిగిందని,వారి సేవలను త్యాగాలను స్మరించుకుని వారి ఆశయసాధనకు బీజేపీ నాయకులు కృషిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చాతరాజు రమేష్, ఎల్లంకి రాజు, కోట నాగేశ్వర్, ఎర్రం సంతోష్ రెడ్డి, కొమ్మిడి రాజేందర్ రెడ్డి,భూసరపు సంపత్, యెల్లయ్య, శేఖర్ మాస్టర్,ఆకుల లక్ష్మణ్, సదయ్య, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రజెండా ద్వారానే ప్రజా సమస్యల పరిష్కారం: సీపీఎం

-ప్రజా సమస్యలు పరిష్కారం కాకపోతే పోరాటాలు ఉధృతం

-సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్...

-మల్లేపల్లి నుండి కూసుమంచి వరకు పాదయాత్ర

(తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 25కూసుకుమంచి





ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా పోరాటాలు నిర్వహించి పోరాటాల ద్వారా పాలకుల మెడలు వంచి ప్రజా సమస్యల పరిష్కార దిశగా పోరాటాలు నిర్వహించేదే ఎర్రజెండా అని, ఎర్రజెండా ద్వారానే ప్రజా సమస్యల పరిష్కారం అవుతాయని, ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ హెచ్చరించారు. గురువారం మండలంలోని మల్లేపల్లి గ్రామంలో ఉన్న సమస్యలను సమస్యల పరిష్కారానికై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భారీ పాదయాత్ర నిర్వహించారు. ముందుగా మల్లేపల్లి గ్రామ సిపిఎం సీనియర్ నాయకులు చీర్ల ముత్తయ్య పార్టీ జెండాను ఊపి పాదయాత్ర ప్రారంభించారు. గ్రామంలో ప్రారంభమైన పాదయాత్ర 9 కిలోమీటర్లు పాదయాత్ర చేసి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ రాముకి వినతిపత్రం అందజేశారు. చీర్ల రాధాకృష్ణ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన 6 గ్యాలరీలను అమలు చేయడంలో,. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. మల్లేపల్లి గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ విషయంలో రాజకీయాలు చేస్తున్నారని, గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ అర్హత లిస్టు 16 మందికి స్వయాన కలెక్టర్ ఆర్డర్లు ఇచ్చినా కూడా గ్రామంలో రాజకీయాలు చేసి వారికి నిరుపేదలకు ఇండ్లు ఇవ్వడంలో అధికారులువిఫలమయ్యారని, గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు అర్హత కలిగిన వారికి ఇవ్వాలని, అలాకాకుండా గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ జెండా కడితేనే ఇందిరమ్మ ఇళు ్ల ఇస్తామని ప్రచారం చేస్తున్నారని ,ఈ పద్ధతి మార్చుకోవాలని కాంగ్రెస్ నాయకులకు హెచ్చరించారు. రైతులకు యూరియాను ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేస్తుందని, దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే రైతులకు సరిపడ యూరియా ను అందించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మల్లేపల్లి గ్రామ ప్రజలు స్ఫూర్తిదాయకమైన పాదయాత్ర నిర్వహించారని, మండలంలో ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా గ్రామాల నుండి పాదయాత్రలు నిర్వహించాల్సి వస్తుందని తెలిపారు. మాజీ సర్పంచ్ తాళ్లూరి రవి మాట్లాడుతూ... గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేదని, సమస్యలను పరిష్కరించాలని ఎన్నిసార్లు చెప్పినా అధికారులు పట్టించుకోవడంలేదని, అలానే రాత్రి వేళల్లో వీధిలైట్లు వెల్లడం లేదని ఇలా ఎన్నో సమస్యల గ్రామంలో నెలకొని ఉన్నాయని ఏ ఒక్క అధికారి పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మల్లెల సన్మతరావు, బిక్కసాని గంగాధర్, యడవల్లి రమణారెడ్డి, కర్ణబాబు, మాజీ సర్పంచ్ భానోత్ భారతి, కెపిఎస్ కెవిపిఎస్ జిల్లా నాయకులు పాపిట్ల సత్యనారాయణ,డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మధు, సిపిఎం మండల కమిటీ సభ్యులు గోపి వెకన్న, జవ్వాజి శీను, చిట్టూరి వెంకటేశ్వర్లు, నెల్లూరు వెంగళరావు, ఎస్ కే బాబు, సిపిఎం మల్లెపల్లి గ్రామ శాఖ సభ్యులు మాదాల చిన్న వెంకటేశ్వర్లు కాస్తాల వీరబాబు పొట్ట పెంజర ప్రసాద్, కోటమ్మ, ప్రతాప్, వెంకటేశ్వర్లు, కోటయ్య ఉపేందర్ చిన్న ముత్యాలు, మాధవరావు, , గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# లోకాన్ని వీడిన పొంగులేటి వీరాభిమాని

(తెలంగాణ పత్రిక)సెప్టెంబర్ 25కూసుమంచి





కూసుమంచి మండల కేంద్రానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు పొంగులేటి శ్రీనన్న వీరాభిమాని వేముల సాయికుమార్ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున తుది శ్వాస విడిచారు ఆది నుండి తుది శ్వాస వరకు శ్రీనన్న అడుగుజాడల్లో నడిచిన వేముల సాయి కుమార్ శోక సంద్రంలో కుటుంబ సభ్యులు,సన్నిహితులు నూనూగు మీసాల యవ్వనం,కొత్తగా వచ్చిన ఓటు హక్కు, ఆ సమయంలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని,ఉమ్మడి ఖమ్మం జిల్లాకి వైఎస్సార్ సీపీ పార్టీ జెండాను పరిచయం చేస్తూ శ్రీనన్నఏపొంగులేటి శ్రీనివాస రెడ్డి రాజకీయ అరంగేట్రం చేశారు శ్రీనన్న అడుగు జాడల్లోనే తొలి అడుగు వేసి నడుస్తానని,తొలి ఓటు శ్రీనన్న కేనని వైఎస్సార్ సీపీ జెండాను పట్టిన యువకుడు వేముల సాయి కుమార్. కూసుమంచిలో అప్పటికే స్థానికంగా పాతుకుపోయిన రాజకీయ నాయకులు బెదిరించిన,వారందరినీ ఎదిరించి శ్రీనన్నకి జై కొట్టాడు సాయి. ఓ వైపు గుమాస్తాగా చిరుద్యోగం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తూనే, మరో వైపు గుండెల నిండా పొంగులేటి శ్రీనన్న పై అభిమానంతో ఆయనతోనే పయనించాడు. రైతు కుటుంబంలో జన్మించి ఆది నుండి తుది శ్వాస విడిచే వరకూ శ్రీనన్న పై చాటుకున్న అభిమానం అజరామరం

# జర్నలిస్ట్ రమేష్ గౌడ్ ను సన్మానించిన గౌడ సంఘాల నాయకులు

నర్సంపేట సెప్టెంబర్ 26 తెలంగాణ పత్రిక



నర్సంపేట పట్టణంలో తెలంగాణా వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (TWJF) జాతీయ కౌన్సిల్ మెంబెర్ గా ఎన్నికైన అనంతుల రమేష్ గౌడ్ ను పట్టణ గౌడ సంఘం, గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ, గౌడ జర్నలిస్ట్ సోదరులు గురువారం షాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా సన్మాన గ్రహీత రమేష్ గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికులు, జర్నలిస్ట్ ల సమస్యల సాధన కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమం లో పట్టణ గౌడ సంఘ నూతన అధ్యక్ష కార్యదర్శి కోల వెంకటేశ్వర్లు గౌడ్, మద్దెల శ్రీనివాస్ గౌడ్,ఉపాధ్యక్షులు గాదగోని సాంబయ్య గౌడ్,ఆర్థిక కార్యదర్శులు గిరగాని కిరణ్ గౌడ్, నాతి సదానందం గౌడ్,కమిటీ సభ్యులు తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్ వేముల కృష్ణ గౌడ్,నాగెల్లి ప్రమోద్ గౌడ్, మొగలగాని సురేష్ గౌడ్, సుక్క రవి గౌడ్, గిరగాని రమేష్ గౌడ్, సంఘ పెద్ద మనుషులు కొయ్యడి కిరణ్ గౌడ్, నాగెల్లి సారంగం గౌడ్,గాదెగోని సాంబయ్య గౌడ్, తాబేటి లక్ష్మణ్, గౌడ్ ఏకాంతం గౌడ్,మల్లేష్ గౌడ్,కుమారస్వామి గౌడ్, మోకుదెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోడిశాల సదానందం గౌడ్, కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకటేశ్వర్లు గౌడ్, సలహాదారులు రామగోని సుధాకర్ గౌడ్,జిల్లా కార్యదర్శి శీలం వీరన్న గౌడ్, ఉపాధ్యక్షులు జూలూరి హరిప్రసాద్ గౌడ్, జునూరు నరేష్ గౌడ్, గంధసిరి సాం బ్రాజ్యం గౌడ్, డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటూరి భద్రమ్మ దశదిన కర్మలో పాల్గొన్న మాజీ ఎంపీ నామ

**-ఇంటూరి శేఖర్ మాతృమూర్తికి నామ ఘన నివాళ్లు**

**(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 25 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)**

కూసుమంచి మండలం, గోపాలరావుపేట లో జరిగిన జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ మాతృమూర్తి భద్రమ్మ దశదిన కర్మకు గురువారం బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్, ఎమ్మెల్సీ తాత మధు, మాజీ ఎమ్మెల్యేలు కందాల ఉపేందర్ రెడ్డి, చంద్రావతి హాజరై భద్రమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం శేఖర్ కుటుంబ సభ్యులను నామ పరామర్శించినారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్జెసి కృష్ణ, బానోతు మంజుల బిఆర్ఎస్ నాయకులు పగడాల నాగరాజు



బి రెడ్డి నాగచంద్రారెడ్డి, మల్లిడి వెంకటేశ్వర్లు, బెల్లం వేణుగోపాల్, ఉన్నం బ్రహ్మయ్య, వరప్రసాద్, భాషబోయిన వీరన్న, ఆసిఫ్ పాషా, మరికంటి రేణుబాబు, గొడ్డేటి మాధవరావు, జర్పుల బాలాజీ, బానోతు కిషన్ నాయక్, బజ్జూరి రామిరెడ్డి, మోహన్,కాసాని సైదులు, పడి శాల గోపి, ఉడుగు



వెంకటేశ్వర్లు, దాసరి వెంకన్న, బాలకృష్ణ, కొండ సత్యం, కిరణ్ రెడ్డి, రేగళ్ల కృష్ణ ప్రసాద్, సోషల్ మీడియా బాలకృష్ణ, ఆర్మీ రవి, మాదాసు ఆదాం తో పాటు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు హాజరై భద్రమ్మ కు ఘన నివాళ్లు అర్పించారు.

# ఎన్నో ఏళ్లుగా వెల్దుర్తి మెదక్ రోడ్డు అధ్వానమైన దుస్థితిలో ఉంది

**-ఎందరో పాలకులు మారిన ఈ రోడ్డు తలరాత మారలేదు**

**-వెల్దుర్తి మండల సిపిఎం కార్యదర్శి గౌరీ**

**వెల్దుర్తిమండలప్రతిని సెప్టెంబర్,25(తెలంగాణ పత్రిక):**

వెల్దుర్తి నుండి జిల్లా కేంద్రమైన మెదక్ రోడ్డును బాగు చేయాలని గురువారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. స్థానికంగారోడ్డు వద్దే నాయకులు రోడ్డు దుస్థితి చూపుతు ఆందోళన చేశారు. పాలకులు ఎందరు మారిన ఎన్నో ఎళ్లుగా మెదక్ రోడ్డు మరమ్మతులు జరగడంలేదని సిపిఎం



మండల కార్యదర్శి గౌరి ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు.ప్రస్తుతం రోడ్డుకు తాత్కాలిక మరమ్మత్తులుచేపట్టి రెండు వరుసల రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని డిమాండ్



చేశారు. కార్యక్రమంలో లక్ష్మణ్ వెంకటి బాబు సురేష్ వెంకటి బాబు సత్తయ్య నరసింహులు బ్రహ్మం రవిలు పాల్గొన్నారు.

# బిక్కనూరు పట్టణంలో బతుకమ్మ సంబరాలు

**-ముఖ్య అతిథిగా వస్తున్న షబ్బీర్ అలీ**

**భిక్నూర్, సెప్టెంబర్ 25 ( తెలంగాణ పత్రిక )**

బిక్కనూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ వారి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగానున్నాయి. దీనిలో భాగంగా ముఖ్యఅతిథిగా మన రాష్ట్రప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ విచ్చేస్తున్నారు అని 27/09/2025 (శనివారము) రోజున సాయంత్రం 5 గంటలకు ఎస్ వి గార్డెన్ లో పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుంది కావున పట్టణంలోని సోదరిమణులు



ఎక్కువ మొత్తంలో పాల్గొని ఈ బతుకమ్మ సంబరాలలో ఆటపాటలతో విజయవంతం చేయగలరు అని కాంగ్రెస్ నాయకులు కోరారు. బతుకమ్మను ఎవరైతే సాంప్రదాయ పుష్పలతో చూడముచ్చటగా అలంకరిస్తారో వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతుల ప్రధానము ఉంటుంది మరియు బతుకమ్మ పండుగ విశేషత గురించి సాంగ్స్ పాడిన వారికి ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులు ప్రధానము ఉంటుంది.. అని తెలిపారు.

# వెలగని లైట్స్ పట్టించుకోని అధికారులు

**-స్వయంబూ సిద్దరామేశ్వర కమన్ చీకటి మాయం**

**-దారి తెలియక భక్తుల అగచాట్లు**

**-పండగల వేళ పనికిరాని లైట్స్**

**భిక్నూర్, సెప్టెంబర్ 25 ( తెలంగాణ పత్రిక )**

బిక్కనూరు పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి స్వయంభు సిద్ధ రామేశ్వర ఆలయం ఎంతో ప్రతిష్ట కలిగినటువంటి ఆలయం. నిత్యం ఎంతోమంది భక్తులు ఆ దేవదేవుని దర్శించుకుని ఆశీర్వచనాలు పొందుతూ ఉంటారు. గత కొంతకాలంగా సిద్ధ రామేశ్వర కమాన్ వద్ద ఉన్నటువంటి సెంట్రల్ లైటింగ్ పనిచేయలేనటువంటి స్థితిలో ఉంది. రాత్రిపూట వెలుగు లేక భక్తులు చాలా రకాలుగా ఇబ్బంది పడుతున్నారు. సిద్ధ రామేశ్వర కమాన్ వద్ద బ్యాంకు దుకాణాలు షోరూంలు వెలసి నిత్యం రద్దీగా మారింది అలాంటి రద్దీగా ఉన్నటువంటి స్థలంలో



సెంట్రల్ లైటింగ్ లేక ఆరు దాటిన తర్వాత స్థలమంతా చీకటిగా మారిపోతుంది. శ్రీరామ్ నగర్ కాలనీ వాసులకు మెయిన్ రోడ్డు కమాన్ వద్ద నుంచే ఉంది. నిత్యం ఆ రోడ్డు వెంటే తిరుగుతూ ఉంటారు సెంట్రల్ లైటింగ్ లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నామని శ్రీరామ్ నగర్ కాలనీ వాసులు వాపోతున్నారు. భక్తులకు రూట్ తెలియక ముందుకు వెళ్లి మళ్లీ వెనక్కు రావాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అధికారులు ఇప్పటికైనా కళ్ళు తెరిచి సెంట్రల్ లైటింగ్ రిపేర్ చేయవలసిందిగా శ్రీరామ్ నగర్ కాలనీ వాసులు కోరుతున్నారు. అన్ని లక్షలు పెట్టి లైటింగ్ పెట్టి సరియైన మెయింటెనెన్స్ లేక కనీసం ఒక రెండు సంవత్సరాలు కూడా సరిగ్గా వెలగలేదని ప్రజలు వాపోతున్నారు. వచ్చేది దసరా పండుగ బతుకమ్మ పండుగ కాబట్టి ఈ పెద్ద పండుగలు జరుపుకోవడానికి ప్రజలు గుడికి వెళ్తారు. వచ్చే పండుగల లోపల సెంట్రల్ లైటింగ్ రిపేర్ చేయించాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.

# కోసా” కు కన్నీటి వీడ్కోలు...

**-స్వగ్రామంలో ముగిసిన అంత్యక్రియలు...**

**-తరలివచ్చిన ప్రజా సంఘాల నేతలు,అభిమానులు,గ్రామస్తులు...**

**-నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్సీ దేవి ప్రసాద్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆగయ్య,**

**తంగళ్ళపల్లి ( తెలంగాణ పత్రిక), సెప్టెంబర్ 25:**

ఇటీవలే ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలో కేంద్ర బలగాలు జరిపిన కాల్పుల్లో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు కడారి సత్యనారాయణరెడ్డి అలియాస్ కోసా,అలియాస్ సాధు (69) మృతిచెందగా గురువారం ఆయన అంత్యక్రియలను రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలంలోని తన స్వగ్రామమైన గోపాలరావుపల్లెలో నిర్వహించారు.గురువారం ఉదయమే స్వగ్రామానికి కోసా భౌతికకాయం చేరడంతో కుటుంబ సభ్యుల రోదనలు



మిన్నంటాయి.కోసా మరణ వార్తతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. ఆయన భౌతికకాయాన్ని చివరిసారిగా చూసేందుకు గ్రామస్తులు, ప్రజా సంఘాల నేతలు, అభిమానులు పలువురు నాయకులు పెద్ద సంఖ్యలో గోపాలరావు పల్లెకు చేరుకున్నారు. అంత్యక్రియలకు హాజరైన ప్రజాసంఘాల నేతలు లాల్ సలాం కోసా అంటూ నినాదాలను చేశారు. జోరువానను సైతం లెక్క చేయకుండా అంతక్రియలను పూర్తి చేశారు.కడారి సత్యనారాయణరెడ్డితో కలిసి చదివిన మాజీ ఎమ్మెల్సీ దేవి ప్రసాద్,బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య,బిఅర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజన్న,పలువురు ప్రజా సంఘాల నేతలు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రవీణ్ టోనీ,సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు,పలు పార్టీల నేతలు చివరి మజిలికి హాజరై ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 45 ఏళ్లుగా ఊరికి కుటుంబానికి దూరంగా ఉన్న కోసాఏసత్యనారాయణ రెడ్డికి గ్రామస్తులంతా కన్నీటి వీడ్కోలు పలికారు.

# కళాశాలలో కన్నుల పండుగగా పూల బతుకమ్మ సంబురాలు



**కామారెడ్డి, సెప్టెంబర్ 25 ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి లో గల శ్రీ ఆర్యభట్ట జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున విద్యార్థినీలు పాల్గొని తమ యొక్క నృత్య ప్రదర్శనలతో అందరిని అలరింపజేశారు చేశారు బతకమ్మ ఆటపాటలను పాడుకుంటూ చాలా సరదాగా గడిపారు ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ శ్రీ కేశిరెడ్డి గురువేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంప్రదాయానికి ఒక ప్రతీక అని తెలంగాణ ప్రజలు బతుకమ్మ పండుగను చాల ప్రతిష్టాత్మకంగా నిర్వహించుకుంటారు అని బతుకమ్మ పండుగ ద్వార తెలంగాణ ప్రజలు ప్రపంచానికి ఒక మంచి ఆదర్శాన్ని చాటుతారు అని తెలియజేశారు అదే విదంగా ఈ కార్యక్రమంలోకళాశాల ప్రిన్సిపాల్ శ్రీ హన్మంత్ రావు వైస్ ప్రిన్సిపాల్ కొలిమి సురేష్ రెడ్డి , వెంకటేష్ , కోఆర్డినెట్ రవి అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మొగుడంపల్లిలో తొమ్మిది లీటర్ల సారా పట్టివేత



**జహీరాబాద్ నియోజకవర్గం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 25,**

ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన తనిఖీల్లో నాటుసారా తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి బైక్ సీజ్ చేశారు..ఈ ఘటన మొగుడంపల్లి మండలంలోని జాడి మల్కాపూర్ మార్గమధ్యలో తరలిస్తున్న అక్రమంగా తరలిస్తున్న 9 లీటర్లు పట్టుకొని,అక్రమంగా నాటుసారా తరలిస్తున్న పాండు చౌహాన్ ను అరెస్ట్ చేసి అతని నుండి బైక్ ను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు.

# షేక్ బాల సైదా మృతి బాధాకరం బొల్లం మల్లయ్య యాదవ్



**మునగాల - ప్రతినిధి, సెప్టెంబర్ 24, తెలంగాణ పత్రిక**

మునగాల మండలం నర్సింహులగూడెం గ్రామానికి చెందిన బీర్ఎస్ నాయకులు షేక్ బాల సైదా అకాల మరణం తీవ్ర బాధాకరమని కోదాడ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మునగాల మండలం నర్సింహులగూడెం గ్రామానికి చెందిన షేక్ సైదా బుధవారం అనారోగ్యంతో మృతి చెందడంతో వారి భౌతికకాయంపై పూలమాలవేసి నివాళి అర్పించి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల సైదా బిఆర్ఎస్ పార్టీలో ముఖ్య నాయకుడిగా పనిచేస్తూ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవాడని అన్నారు. బిఆర్ఎస్ పార్టీకి బాల సైదా చేసిన సేవలు మరువలేనివని వారి మృతి పార్టీకి తీరని లోటు అని అన్నారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి సంతాపం, సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తోగరు రమేష్, మాజీ జడ్పిటిసి కోల ఉపేందర్ ఎల్పి రామయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా, మారం సుధాకర్ రెడ్డి, కొప్పు మంగయ్య, లక్ష్మినారాయణ, కోటేష్, హనుమయ్య తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్ తో బేకరీ దగ్గం

**గరిడేపల్లి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ (25)**



షార్ట్ సర్క్యూట్ తో బేకరీ పూర్తిగా దగ్ధమైన ఘటన గరిడేపల్లి మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది బాధితులు తెలిపిన వివరాల ప్రకారం భూక్య నాగరాజు అనే వ్యక్తి మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో నందిని బేకరీ పేరుతో బేకరీ షాప్ నిర్వహిస్తున్నాడు. నాగరాజు అతని భార్య ఇద్దరు కలిసి బేకరీ షాప్ లో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. అయితే సోమవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో అకస్మాత్తుగా షాప్ నుంచి పొగ రావడంతో షాప్ షట్టర్ తీసి చూడగా విద్యుత్ వైర్ల వల్ల షాక్ సర్క్యూట్ అయ్యి అప్పటికే షాప్ మొత్తం దగమైంది. ప్రమాదంలో షాపులోని ఫర్నిచర్ తో పాటు తయారుచేసిన పదార్థాలు మొత్తం సుమారు 5 లక్షల విలువైన వస్తువులు కాలిపోయాయని, కావున ప్రభుత్వం అధికారులు తమను ఆదుకోవాలని వారు కోరారు.

# ఐఏఎస్ స్మితాసబర్వాల్‌కు హైకోర్టులో ఊరట

-మొదటిపేజీ తరువాయి: నివేదిక ఆధారంగా ఆమెపై చర్యలు తీసుకోవద్దని ప్రభుత్వానికి స్పష్టం చేసింది. ఘోష్ కమిషన్ ఆధారంగా చర్యలు తీసుకోవద్దు.. స్మితా సభర్వాల్‌కు హైకోర్టులో ఊరట సీనియర్ ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్‌కు హైకోర్టులో ఊరట లభించింది. ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా ఆమెపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని న్యాయస్థానం ఆదేశాలు జారీచేసింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఘోష్ కమిషన్ విచారణ జరిపి ప్రభుత్వానికి సమర్పించిన నివేదిక అమలును నిలిపివేయాలంటూ స్మితా సభర్వాల్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. విచారణ కమిషన్ చట్టం-1952లోని 8బీ, 8సీ సెక్షన్ల ప్రకారం నోటీసు ఇచ్చి వివరణ తీసుకోవాలన్న నిబంధనలను కమిషన్ అమలు చేయలేదని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, రాష్ట్ర ప్రభుత్వ అధికారిగా ఆ నిర్మాణ పురోగతిని సమీక్షించానని తెలిపారు. సీఎంవో ప్రత్యేక కార్యదర్శి హెూదాలో మూడు బ్యారేజీల నిర్మాణ స్థలాలను కూడా సందర్శించినట్టుగా కమిషన్ నివేదికలో ఉన్నదని పేర్కొన్నారు. మేడిగడ్డ, అ న్నారం, సుందిల్ల బ్యారేజీల నిర్మాణానికి పరిపాలనా అనుమతి, ఆమోదాల మంజూరులో తన ప్రమేయం లేదని తెలిపారు. తనకు వ్యతిరేకంగా వాంగ్మూలం ఇచ్చిన సాక్షులను విచారించే అవకాశం కూడా కల్పించకపోవడం చట్ట వ్యతిరేకమని ప్రకటించాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో తన పాత్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు లోబడి ఉన్నదని తెలిపారు. క్యాబినెట్ ఎదుట ఫైళ్లు ఉంచలేదు కాబట్టి చర్యలు తీసుకోవాలని కమిషన్ పేరొనడం చెల్లదని తెలిపారు. కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటే తన ప్రతిష్ఠకు భంగం వాటిల్లుతుందని తెలిపారు. నివేదిక రద్దు చేయాలనని, తుది ఉత్తర్వులు వెలువరించే వరకు నివేదిక అమలును నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.

# నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించు కోలేరు

-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 25



మహిళలను తరచూ వెంబడిస్తూ, లైంగిక కోరికలు తీర్చమని శారీరకంగా,మానసికంగా వేధిస్తూ, ఫోన్ కాల్స్ ద్వారా అసభ్యంగా మాట్లాడి,బెదిరింపులకు పాల్పడి ఆత్మహత్య చేసుకునేందుకు కారణమైన నిందితుడు మొహమ్మద్ రహీం తండ్రి పేరు ఇస్మాయిల్, వయసు 38 సంవత్సరాలు,జొగాపూర్ గ్రామం రాజన్న సిరిసిల్ల జిల్లా కి చెందిన వ్యక్తి పై నమోదు అయిన రెండు వేరు వేరు కేసు లలో నిందితుడికి జైలు శిక్ష విదిస్తూ న్యాయమూర్తి నాగేశ్వర్ రావు,సీనియర్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి ,మెట్ పల్లి కీలక తీర్పులు వెలువరించారు. మెట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిదికి చెందిన బాదిత మహిళను నిందితుడు మొహమ్మద్ రహీం తరచు వెంబడిస్తూ తన లైంగిక కోరికలు తీర్చమని శారిరకముగా మరియు మానసికముగా వేదిస్తూ, అలాగే తరచు అట్టి మహిళకు, ఫోన్ కాల్స్ చేస్తూ కూడా, అసబ్యకరంగా మాట్లాడడం మరియు బెదిరించడ%శీ% జరిగినది. ఇట్టి వేదింపుల గురించి బాదిత మహిళా 2018 సంవత్సరం ఒకటవ తేదీ రోజున మెట్ పల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్.ఐ శంకర్ రావు, గారు నిందితుడిపై కేసు నమోదు చేసి కోర్ట్ లో ఛార్జ్ షీట్ దాఖలు చేయగా నిందితుడు మొహమ్మద్.రహీం కు 2 సంవత్సరముల జైలు శిక్ష 2,000 రూపాయలు జరిమానా ను విదిస్తూ ఈ రోజు తీర్పు ను వెల్లడించడ0 జరిగినది.శారీరకంగా, మానసికంగా వేదించడం వంటి కేసు లు నమోదు అయిన తరువాత కూడా నిందితుడు తన ప్రవర్తనలో మార్పు రాకపోగా బాధితురాలిని, ఆమె భర్తను, కుటుంబ సభ్యులను ఫోన్ ద్వారా వేధించడం వంటివి చేయడం జరిగినది. బాదిత మహిళ ఇట్టి అవమానం తట్టుకోలేక 2018 మార్చి 25న ఉదయం 9 గంటలకు ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకోవడం జరిగినది. ఈ సంఘటనపై మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు నిందితుడిపై మరొక కేసు నమోదు చేసి దర్యాప్తు పూర్తిచేసిన పోలీసులు,కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేయడం జరిగినది.విచారణ అనంతరం, సాక్ష్యాలు,వాంగ్మూలాలు సమీక్షించిన న్యాయమూర్తి నాగేశ్వర్ రావు, సీనియర్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి,మెట్ పల్లి గారు నిందితుడు మొహమ్మద్ రహీం కు 5 సంవత్సరాల జైలు శిక్ష మరియు 2,000 రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించు కోలేరని పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ, న్యాయ నిరూపణ జరిపి ఖచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు.ఈ కేస్ లో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

## జంపింగ్ ఎమ్మెల్యేలతో పాటు కంప్లయింట్ చేసిన ఎమ్మెల్యేలు కూడా ఇబ్బంది పడుతున్నారా...?

-ఇప్పుడు వాళ్లకొచ్చిన కష్టమేంటి...?

-తెలంగాణలో ఫిరాయింపు ఎమ్మెల్యేలపై పెద్ద ఎత్తున చర్చ.

తెలంగాణ పత్రిక బ్యూరో (తెలంగాణ పత్రిక)



తెలంగాణ వ్యాప్తంగా పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్చ జరుగుతున్న విషయం అందరికి తెలిసిందే. బీఆర్ఎస్ లో గెలిచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు ఇచ్చిన విషయము తెలిసిందే, అయితే ఆ నోటీసులు అందుకున్న ఎమ్మెల్యేలతో పాటు వాళ్లపై కంప్లయింట్ చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా ఇబ్బంది పడుతున్నారట.అసలు ఆ ఎమ్మెల్యేలు ఎందుకు ఇబ్బంది పడుతున్నారు,ఇప్పుడు వాళ్లకొచ్చిన ఆ కష్టమేంటి? అని తెలంగాణలో ఫిరాయింపు ఎమ్మెల్యేలపై పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది.సుప్రీంకోర్టు ఇచ్చిన గైడ్లెన్స్ ప్రకారం వాళ్ల దగ్గర నుంచి వివరాలు తీసుకునేందుకు స్పీకర్ కార్యాలయం నోటీసులు ఇచ్చింది. వారిచ్చిన సమాధానాల కాపీలను వారిపై కంప్లైంట్ ఇచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు పంపించింది స్పీకర్ కార్యాలయం.దానితోపాటు వాళ్ల రిప్లై తప్పని చెప్పడానికి ఇంకా ఏమైనా వివరాలు ఉంటే అందజేయండి అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు కూడా నోటీసులు ఇచ్చింది స్పీకర్ కార్యాలయం.కానీ పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంపై తమ దగ్గర చాలా ఆధారాలు ఉన్నాయంటూ స్పీకర్ కార్యాలయానికి పంపించారు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.అయితే ఆధారాలను కేవలం పేపర్ల రూపంలో కాకుండా అఫిడవిట్ రూపంలో ఇవ్వాలని స్పీకర్ ఆఫీసు నుంచి మరోసారి రిప్లై వచ్చింది. అయితే ఇక్కడే అసలు ఇబ్బందులు మొదలైపోయాయి అంటున్నారు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.పదిమంది ఫిరాయింపు ఎమ్మెల్యేలలో 8 మందికి సంబంధించిన ఫిరాయింపు ఎమ్మెల్యేల పై వివరాలు ఇవ్వాలని నోటీసులు ఇచ్చింది స్పీకర్ కార్యాలయం.అలా ఆ ఎనిమిది మందిపై కంప్లైంట్ ఇచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమ ఆధారాలను అఫిడవిట్ రూపంలో ఇస్తూ వస్తున్నారు.ఈ ఆధారాల ఆఫిడవిట్లను ఇవ్వడానికి చాలా ప్రాసెస్ ఉంది అంటోంది బీఆర్ఎస్. స్పీకర్ కార్యాలయం రూపంలో అడిగింది కాబట్టి పకడ్బందీగా ఉండేందుకు ఏర్పాట్లు చేసుకుంటోంది.ఒక్కొక్క అఫిడవిట్ దాదాపు 50 నుంచి 60 పేజీలు ఉన్నాయి.ఆ 50 నుంచి 60 పేజీలలో ముందు,వెనుక వైపు రెండు వైపులా ఈ కంప్లైంట్ ఇచ్చిన ఎమ్మెల్యేలుగా తమ సంతకం చేయాల్సి ఉంటుంది అంటున్నారు. ఇలా ఒక అఫిడఫిట్ కు 100 కు పైగానే సంతకాలు చేయాల్సి వస్తుందంటున్నారు.అలా మూడు కాపీలను సబ్మిట్ చేయాలి కాబట్టి మొత్తం 300కు పైగానే సంతకాలు చేయాల్సి వచ్చింది అని చెబుతున్నారు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.కంప్లైంట్ అయితే ఇచ్చాము కానీ ఈ సంతకాలు పెట్టలేక విసిగిపోతున్నామని వాపోతున్నారు.ఇలా కంప్లైంట్ ఇచ్చిన ఎమ్మెల్యేల్లో గతంలో మంత్రులుగా పనిచేసిన వాళ్ళు కూడా ఉన్నారు.అలా పని చేసిన మాజీ మంత్రులైతే తాము మంత్రిగా ఉన్న సమయంలో కూడా ఇన్ని సంతకాలు పెట్టలేదని,ఇప్పుడు అఫిడవిట్ల కోసం ఇన్ని సంతకాలు పెడుతున్నాం అంటున్నారు. తమకు ఎన్ని ఇబ్బందులు ఎదురైనా సరే ఎన్ని సంతకాలు పెట్టాల్సిన అవసరం ఉన్నా సరే అన్నిటికి సిద్ధంగా ఉన్నామని చెప్తున్నారు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు. స్పీకర్ కార్యాలయం నుంచి అడిగిన విధంగానే పూర్తిస్థాయిలో తమ అఫిడవిట్లను సంతకాలు చేసి సబ్మిట్ చేస్తున్నామంటున్నారు. స్పీకర్ కార్యాలయం నుంచి వచ్చిన విధంగా తాము రిప్లై ఇచ్చాం కాబట్టి కచ్చితంగా ఆ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వేటుపడుతుంది అని చెబుతున్నారు.పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఇప్పటికిప్పుడు సంతోష పడవచ్చు కానీ వాళ్లపై వేటు వేసేందుకు పకడ్బందీగా అఫిడవిట్లో సంతకాలు చేసి మరి తయారు చేసామంటున్నారు వాళ్లు.త్వరలోనే స్పీకర్ వారిపై అనర్హత వేటు వేస్తారనేది వారి భావన.అందుకే కష్టమైనా సరే ఇష్టంగానే అన్ని సంతకాలు పెట్టి సబ్మిట్ చేస్తున్నామని చెబుతున్నారు.

# బతుకమ్మ చీరల పంపిణీ ఎప్పుడు..? పట్టింపు లేని కాంగ్రెస్ ప్రభుత్వం

-ములుగు బి ఆర్ ఎస్ నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న"

ఏటూరునాగారం(ములుగు) సెప్టెంబర్25 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:



బతుకమ్మ పండుగ సమీపిస్తుండగా రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చీరల పంపిణీపై ప్రభుత్వం ఇంకా స్పష్టత ఇవ్వకపోవడాన్ని బిఆర్ఎస్ జిల్లా నాయకుడు భూక్య జంపన్న తీవ్రంగా విమర్శించారు. ప్రతి సంవత్సరం బతుకమ్మ వేళ చీరల పంపిణీ కోసం పూర్వ ప్రభుత్వం బి ఆర్ ఎస్ ముందుగానే చర్యలు తీసుకుని, గ్రామాల వరకు చీరలు చేరేలా చూసేవని గుర్తుచేశారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం మహిళల పండుగపై ఎలాంటి పట్టింపు చూపకపోవడం ఆడబిడ్డలలో తీవ్ర అసంతృప్తి కలిగించిందని ఆయన అన్నారు. పండుగ రోజులు దగ్గరపడుతున్నా చీరల పంపిణీపై ఒక్క ప్రకటన కూడా వెలువడకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని జంపన్న ఆరోపించారు. మహిళల ఆత్మీయ పండుగ బతుకమ్మను చిన్నచూపు చూడకుండా, తక్షణమే చీరల పంపిణీ ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

# అమ్మవారిని పూజిస్తే అన్ని శుభాలే



ఎలిగేడు, సెప్టెంబర్25, (తెలంగాణ పత్రిక) –

ఎలిగేడు మండలంలోని ఆయా గ్రామాలలో దుర్గాదేవి నవరాత్రుల ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. ఎలిగేడు మండల్ ముప్పిరితోట గ్రామంలో గురువారం రోజున భక్తులకు అమ్మవారు కాత్యాయని దేవి రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారు. గణేష్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించినారు..

# స్వచ్ఛత హి స్వచ్ఛోత్సవం




గుండాల తెలంగాణ పత్రిక ప్రతినిధి:( యాదాద్రి)

గుండాల మండలంలో ని అంబాల గుండాల గ్రామాల్లో గురువారం ఎంపిడిఓ డి దేవేందర్ రావు స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా అందరూ ఒక రోజు ఒక గంట పని లో భాగంగా శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఎంఎస్ సలీం పంచాయతీ కార్యదర్శి సైదులు, ఎండి మునావర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ నాయకుల ఓదార్పు



దేవరుప్పుల, సెప్టెంబర్ 25 (తెలంగాణ పత్రిక):

మండలంలోని పెద్దమడూరు శివారులోని తండాలో గురువారం తండాకు చెందిన బానోత్ బాలు నాయక్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి బాలు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.దేవరుప్పుల మండల బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు బానోత్ నవీన్ నాయక్ ను ఆయన తాత బానోత్ బాలు నాయక్ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు గడ్డం రాజు,మార్కెట్ మాజీ డైరెక్టర్ కుతాటి నర్సింహులు, మాజీ ఎంపీటీసీ పానుగంటి గిరిబాబు, మేకపోతుల నర్సింహులు, పానుగంటి కృష్ణ, రచ్చ ఎల్లప్ప, రాపాక రోషాలు, ఎడ్ల రవి తదితరులు పాల్గొన్నారు.

# మద్యం దుకాణాల కేటాయింపు షెడ్యూల్ ఖరారు

-మొదటిపేజీ తరువాయి: 2025 డిసెంబర్ 1 నుంచి 2027 నవంబర్ 30వ తేదీ వరకు అంటే రెండేళ్ల కాలానికి అనుమతులతో ఎక్సైజ్ శాఖ కొత్త లైసెన్సులు జారీ చేయనుంది. కొత్త మద్యం దుకాణాలకు దరఖాస్తు రుసుం రూ. 3 లక్షలుగా నిర్ధారించారు. ఎక్సైజ్ చట్టం 1968 ప్రకారం శిక్ష పడిన వారు, ప్రభుత్వానికి బకాయిలు పడి సక్రమంగా చెల్లింపులు చేయని వారు దుకాణాలు పొందేందుకు అనర్హులు. ఇక మద్యం దుకాణాల కేటాయింపుల్లో గౌడ సామాజిక వర్గానికి 15 శాతం, ఎస్సీలకు 10, ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించనున్నారు. ఈ నేపథ్యంలో రిజర్వేషన్ దరఖాస్తుదారులకు కుల ధ్రువీకరణ పత్రాన్ని తప్పనిసరి చేశారు అధికారులు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

## పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి జరుపుకున్న బోధన్ బిజెపి పార్టీ నాయకులు





తెలంగాణ దినపత్రిక: సెప్టెంబర్ 25.
బోధన్ పట్టణంలో ఉన్న ఎం.పీ.ఆర్. బిజెపి కార్యాలయంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు పసుపులేటి గోపి కిషన్, ఆధ్వర్యంలోని జన సంఘ వ్యవస్థాపకులు అయినా శ్రీ పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ సెప్టెంబర్ 25న జయంతి పురస్కరించుకొని ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి గారు దీన్ ద యాల్ ఉపాధ్యాయ చిత్ర పటానికి నమస్కరించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది తదుపరి కార్యక్రమానికి పట్టణంలోని 57వ. బూత్ లో పర్యవేక్షించి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చేతుల మీదుగా గంజ్ వార్డులో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. అదేవిధంగా బోధనలోని వివిధ వార్డులలో కూడా మొక్కలు నాటే కార్యక్రమాన్ని బిజెపి పార్టీ బూత్ అధ్యక్షులు నిర్వహించారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వడ్డీ మోహన్ రెడ్డి స్థానిక గంజ్ లోని దేవి నవరాత్రుల సందర్భంగా ప్రతిష్టించిన దుర్గా మాతను అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు పసుపులేటి గోపి కిషన్, మాజీ కౌన్సిలర్ గొడుగు ధర్మపురి, కొలిపాక బాలరాజు, ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, హన్మండ్లు చారి, బిజెవైఎం అధ్యక్షులు ఎనుగంటి గౌతమ్, కిసాన్ మోర్చా అధ్యక్షులు ఏషాల సూరి, దళిత మోర్చా అధ్యక్షులు కలిగోట్ కృష్ణ, పడాల శ్రీనివాస్, లో శ్రీ అనిల్, పుల్లెలవాడ్,రాజు,రమణ ,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోనే జనగామలో ఘనంగా నవరాత్రి వేడుకలు





**– రాత్రి అయితే కోలాటాలు, దండి ఆటలతో సందడి**

**– ప్రముఖ వ్యాపారవేత్తతిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉత్సవాలు**

కామారెడ్డి ,సెప్టెంబర్ 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)
బతుకమ్మ దసరా పండుగ వచ్చిందంటే ఆ గ్రామంలో సందడి సందడిగా ఉంటుంది. ఆ గ్రామ నివాసి అయిన ప్రముఖ వ్యాపారవేత్త, విద్యాదాత, సంఘ సేవకులు తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ క్రమ్ంలో దుర్గామాత సెట్టింగ్ వేయించి, లక్షల ఖర్చు చేసి అత్యంత వైభవంగా కామారెడ్డి జిల్లాలోని ఏ గ్రామంలో జరగని విధంగా ఆ గ్రామంలో ఈ దసరా ఉత్సవాలను నిర్వహిస్తారు. గత కొన్ని సంవత్సరాల నుంచి ఇదే పద్ధతిగా కొనసాగిస్తున్నారు. దాండియా మాస్టర్ లతో గ్రామస్తులకు ఆటలు.. పతిరోజు, రాత్రి ప్రత్యేకంగా దాండియాను గ్రామ ప్రజలకు నేర్పేందుకు ప్రత్యేకంగా మాస్టర్లులను పిలిపించి గ్రామస్తులతో దండి ఆటలు నేర్పిస్తూ.. ఆడిస్తూ ఉంటారు. 30 నుండి 50 మందికి పైగా దీక్ష మాలాధారణ ప్రతి సంవత్సరమా గ్రామంలోని యువకులు 30 నుండి 50 మందికి పైగా నవరాత్రి ఉత్సవాలకు దీక్ష మాలదరణ చేస్తారు. అక్కడ ఉండే హనుమాన్ ఆలయంలోని వారికి ఉదయం సాయంత్రం అల్పాహారం, భోజనం ఏర్పాటు చేస్తారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు రాక. ఆ గ్రామంలోని ప్రజలే కాకుండా గ్రామ చుట్టూ ఉన్న బిబిపేట్, మాందాపూర్, దోమకొండ, అంబర్పేట్, కామారెడ్డి తదితర గ్రామాల నుండి సైతం ఇక్కడ ఉత్సవాలంటులకించడానికి వందలాదిమంది ప్రతిరోజు వస్తూ ఉంటారు

## కల తప్పిన గ్రామాలు - మోహన్ రావు

ఎలిగేడు, సెప్టెంబర్25, (తెలంగాణ పత్రిక) –
తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలబడి ఆడపడుచులకు ఆత్మగౌరవ ప్రతీకగా ప్రపంచ ప్రఖ్యాతి పొందిన బతుకమ్మ పండుగ నేడు గ్రామంలో కల తప్పిందని ఎలిగేడు మండల టిఆర్ఎస్ నాయకుడు తానిపర్తి మోహన్ రావు మాట్లాడుతూ, ప్రభుత్వం బతుకమ్మ ఉత్సవాలకు సరిపడే నిధులు కేటాయించకపోవడంతో గ్రామాలలో ఉన్న పంచాయతీ కార్యదర్శి చందాల ద్వారా గ్రామ పెద్దల ద్వారా నిధులు సేకరించి బతుకమ్మ ఉత్సవాలకు ఏర్పాట్లు చేసుకునే దుస్థితి నేడు తెలంగాణ రాష్ట్రంలో కనబడుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అసమార్థత పాలన వలన గ్రామపంచాయతీ కార్యదర్శులు



సిబ్బంది అప్పులు తెచ్చి గ్రామాలలో పారిశుద్ధ పనులు చేస్తున్నారు. డీజిల్ కు డబ్బులు లేక ట్రాక్టర్లు నడపడం లేదు, బ్లీచింగ్ పౌడర్ చల్లడం లేదు, వీధిలైట్లు మరమ్మత్తులు పట్టించుకుని వారే లేరు. గ్రామాలలో బతుకమ్మ ఉత్సవాలకు ఏర్పాటు చేయలేమని ప్రభుత్వానికి తెలియజేసినప్పటికీ పండుగ కోసం సరిపడే నిధులు కేటాయించలేదు గత పాలనలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బతుకమ్మ ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రపంచానికి బతుకమ్మ ప్రాముఖ్యతను చాటి చెప్పే విధంగా నిర్వహించినారు. గత బిఆర్ఎస్ పాలలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బతుకమ్మ ఉత్సవాలను అంగరంగ వైభవంగా ప్రపంచానికి బతుకమ్మ ప్రాముఖ్యతను చాటి చెప్పే విధంగా నిర్వహించినారు. గ్రామాలలో పంచాయతీ సిబ్బందికి జీతాలు ఇవ్వలేకపోవడంతో గ్రామాలు కలతప్పినవి.

## స్కూల్ బిల్డింగ్ బ్యాలెన్స్ పని కొరకు సడిఎఫ్ నిధుల నుండి మంజూరైన ఐదు లక్షలు విడుదల

**–మాజీ జెడ్పిటిసి గోక గణేష్ రెడ్డి.**

తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ–సెప్టెంబర్ 25 :–
అదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని ఉమ్రి పాఠశాలలో స్కూల్ బిల్డింగ్ బ్యాలెన్స్ పని కొరకు సడిఎఫ్ నిధుల నుండి మంజూరైన 5 లక్షల ప్రొసిడింగ్ కాపీని.మరియు పల్సిబీ తండాలో సేవాలాల్ మందిర్ దగ్గర బోర్వెల్ కొరకు 1 లక్ష రూపాయల ప్రొసీడింగ్ కాపీ లను గ్రామస్తులకు అందజేసి. రుయ్యడి గ్రామంలో బీసీ కాలనీలో నీటి ఇబ్బంది ఉండడంతో బోరుకు మోటారు బిగించి నీటిట్యాంకు పెట్టించి పూజలు చేసి కాలనీ వాసులకు నీటి సరఫరను ప్రారంభించిన మాజీ జెడ్పిటిసి గోక గణేష్ రెడ్డి. నిధులు మంజూరుకు సహకరించిన




జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు కి. జిల్లా కలెక్టర్ రాజర్శి షా కి. బోత్ నియోజకవర్గ ఇన్చార్జి ఆడే గజేందర్ గారికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెంకన్న యాదవ్. గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ అశోక్. ఎల్ ప్రవీణ్ రెడ్డి. టీ గంగారెడ్డి. కె వెంకటేష్. జీ సాంబశివ. ఈ దివాకర్. సి సాయి కిరణ్. బి రమాకాంత్. జె ఉత్తం. పి గంగన్న. టీ రాకేష్. వై మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హీ సేవలో అందరూ భాగస్వామ్యం కావాలి

తెలంగాణ పత్రిక మొగుడంపల్లి సెప్టెంబర్ 25,
మండల కేంద్రంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాక్సుధ్ పేర్కొన్నారు.గురువారం అధికారులతో కలిసి పరిశుద్ధ కార్మికులు స్వయం సహాయక సంఘాల సభ్యులు, తదితరులతో కలిసి పరిసరాలను పరిశుభ్రం చేసారు.శుభ్రతను ఒక రోజు పనిగా కాకుండా అలవాటు చేసుకోవాలని,అది ఆరోగ్యం కోసం అత్యంత ముఖ్యమని ఈ సందర్భంగా మాక్సుధ్ పేర్కొన్నారు.ఎంపీడీవో మహేష్ మాట్లాడుతూ పరిశుభ్రమైన గ్రామాలు నిర్మించుకోవడమే స్వేచ్ఛతాహి సేవ లక్ష్యం




కార్యక్రమంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం అన్ని అన్నారు. పంచాయతీ కార్యదర్శి మారుతి మాట్లాడుతూ..గ్రామ స్థాయిలో చెత్త సమస్యను నివారించడానికి ప్రజల సహకారం అత్యంత అవసరం. అధికారులు మాత్రమే కృషి చేస్తే ఫలితం ఉండదు.ప్రతి ఇంటి,ప్రతి కుటుంబం బాధ్యత వహించాలి కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సంజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



తెలంగాణ పత్రిక/ కౌల్చారం/
సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే మెదక్ జిల్లా కౌల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామానికి చెందినటువంటి నాలుగు కుటుంబాలకు గురువారం రోజు 85 వేల రూపాయల చెక్కులు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా అందజేశారు చెక్కులు తీసుకున్న వారి వివరాలు చింతకుంట వెంకమ్మ మంగలి గంగమ్మ బుట్ట మంజుల సాయిని శ్రీజ ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ ప్రజలకు మరెన్నో మంచి సేవా కార్యక్రమాలు చేస్తుందంటూ టిఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గౌరీ శంకర్ మాజీ ఎంపీపీ మంజుల మాజీ ఎంపీటీసీ భాగ్యలక్ష్మి సిద్ధిరాములు గౌరీ శంకర్ యాద గౌడ్ గిరిజల్ల నరేష్ రాజేష్ ఏగొండ రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## పనుల పరిశీలన



గుండాల, తెలంగాణ పత్రిక ప్రతినిధి:( యాదాద్రి)
త్వరితగతిన ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని ఎంపీడీఓ డి దేవేందర్ రావు అన్నారు. గురువారం మండలంలోని అంబాల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వివిధ దశల్లో నిర్మాణాల్లో ఉన్న ఇండ్లను పరిశీలించి లబ్ధిదారులకు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## వేరుశనగ విత్తనాల పంపిణీ

**–కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**




తెలంగాణ పత్రిక ( కల్వకుర్తి ప్రతినిధి)
తలకొండపల్లి మండల కేంద్రంలో వందశాతం వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమంలో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా మండలంలోని రైతులకు ఉచిత పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది, ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ రేపటి నుండి పేర్లు నమోదు చేసుకున్న రైతులు మరియు వేరుశెనగ సాగు చేసే నూతన రైతులు వారి యొక్క పాసు బుక్ జిరాక్స్ మరియు ఆధార్ కార్డు జీరాక్స్ సహకారంతో అగ్రికల్చర్ ఆఫీసర్ ద్వారా టోకెన్ తీసుకొని వేరుశనగ విత్తనాలను పొందగలరని ఎమ్మెల్యే సూచించారు.ఇట్టి కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ఏఎంసి చైర్మన్ యాట గీతా నరసింహ, వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి, శతాబ్ది టౌన్షిప్ కాసు శ్రీనివాస్ రెడ్డి, మోహన్ రెడ్డి, డీసీసీ కార్యదర్శి రవీందర్,నాలుగు మండలాల చెందిన రైతులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సబ్ కోర్ట్ ఏపీపీని సన్మానించిన మాజీ ఏజీపీ గుడిసె సదానందం

వేములవాడ, సెప్టెంబర్,25, తెలంగాణ పత్రిక.
వేములవాడ సబ్ కోర్ట్ ఏపీపీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన న్యాయవాది అవధూత రజనీకాంత్ ను గురువారం జూనియర్ సివిల్ కోర్టు మాజీ ఏజీపీ గుడిసె సదానందం శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ



కార్యక్రమంలో ఆయన వెంట సబ్ కోర్ట్ ఏజిపి బొడ్డు ప్రశాంత్ కుమార్ ఉన్నారు.

## ఘనంగా దీన్ దయాల్ జయంతి వేడుకలు



వేములవాడ, సెప్టెంబర్,25, తెలంగాణ పత్రిక.

వేములవాడ పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో దీన్ దయాల్ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించిన పట్టణ శాఖ ఈ సందర్భంగా అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ వారు ఆర్ఎస్ఎస్ అధ్యక్షుడిగా మరియు భారతీయ జనతా సంఘ ఉపాధ్యక్షుడిగా ఉంటూ శ్యామ్ ప్రకాశ్ ముఖర్జీ గారి మరణ అనంతరం ఆపద సమయంలో పార్టీ అధ్యక్షుడిగా సేవలు అందించి భారతదేశానికి బిజెపి సేవలందించేందుకు పునాదులు వేశారని గుర్తు చేస్తూ వారి అడుగుజాడల్లో యువత నడుచుకోవాలని సూచించారు కార్యక్రమం కన్వీనర్ పిన్నింటి హనుమాన్లు మాట్లాడుతూ ఉపాధ్యాయునిగా పండిట్ గా తను చేసిన సేవలు మరువలేని అని కొనియాడారు రేగుల రాజ్ కుమార్ మాట్లాడుతూ వారి పుట్టుక దేశానికి గర్వ కారణమని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకన్న జవ్వాజి శేఖర్ అన్నం నరసయ్య గుడిసె మనోజ్ నేరెళ్ల సాయి సగ్గు రాహుల్ కిరణ్ బిల్లా కృష్ణ మంత్రి రమేష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం



గుండాల,తెలంగాణ పత్రిక ప్రతినిధి:( యాదాద్రి)

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గుండాలలో మండల వైద్యాధికారి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహిళల ఆరోగ్య పరిరక్షణ పోషకాహారం, సురక్షిత ప్రసవాలు పౌష్టికాహారం, ఆహారపు అలవాట్లు తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్, అర్చిత రెడ్డి ఉమా వెంకట సాయి, సి హెచ్ ఓ వెంకటేశం, కరుణ,రవి ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత రంగంపై జీఎస్టీ రద్దు చేయాలి

-రాష్ట్రపతికి లేఖ రాసిన ఎమ్మెల్సీ ఎల్ రమణ

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 25

చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న కష్టాలను తన లేఖలో వివరించారు. 2017లో ముడి సరుకులపై విధించిన 5 శాతం జీఎస్టీ, ఇప్పుడు చేనేత ఉత్పత్తులపై పెంచిన 18 శాతం జీఎస్టీ వల్ల లక్షలాది చేనేత కుటుంబాల జీవనోపాధి దెబ్బతిందని ఆయన పేర్కొన్నారు. ఈ పన్ను పెంపు నిర్ణయం చేనేత కార్మికులతో సంప్రదింపులు లేకుండానే జరిగిందని, ఇది వారి రాజ్యాంగ హక్కులను ఉల్లంఘిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.చేనేత రంగం భారతీయ సంస్కృతికి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు అత్యంత కీలకమైనదిగా అభివర్ణించారు. ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ బోర్డు రద్దు, ఖాదీకి ఉన్న పన్ను మినహాయింపు చేనేతకు లేకపోవడం వంటి అంశాలను ఆయన తన లేఖలో ప్రస్తావించారు.చేనేత ఉత్పత్తులు మరియు ముడి సరుకులపై జీరో జీఎస్టీని అమలు చేయాలని, చేనేత సంబంధించిన నిర్ణయాలు తీసుకునేటప్పుడు కార్మికులను భాగస్వాములను చేయాలని,హ్యాండ్లూమ్ బోర్డును పునరుద్ధరించాలని రాష్ట్రపతిని అభ్యర్థించారు.ఈ అంశంపై రాష్ట్రపతి తక్షణమే జోక్యం చేసుకుని,వేలాది కుటుంబాలను రక్షించాలని ఎల్. రమణ విజ్ఞప్తి చేశారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

-మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కాసు శ్రీనివాస్ రెడ్డి..

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)



తలకొండపల్లి మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన మార్ల నర్సమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది చనిపోవడం జరిగింది విషయాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్ ద్వారా తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని 3000 వేల రూపాయలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శతాబ్ది టౌన్షిప్ చైర్మన్ కాసు శ్రీనివాస్ రెడ్డి మృతుడి కుటుంబ సభ్యుల ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 4,000 వేల రూపాయలు మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంజన్ రెడ్డి మాజీ వార్డు సభ్యులు పబ్బతి వెంకటయ్య,శ్రీపతి, కార్యకర్తలు తిరుపతయ్య, లకుమాళ్ళ చెన్నయ్య, పబ్బతి రాంచెందర్, పబ్బతి రాజు, మేకల శ్రీను, పబ్బతి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అంజన్ రెడ్డి మాజీ వార్డు సభ్యులు పబ్బతి వెంకటయ్య,శ్రీపతి, కార్యకర్తలు తిరుపతయ్య,లకుమాళ్ళ చెన్నయ్య, పబ్బబతి రాంచెందర్, పబ్బతి రాజు, మేకల శ్రీను, పబ్బతి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల సేవలు అభినందనీయం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

తెలంగాణ పత్రిక/కొల్చారం





గ్రామాలలో ప్రజలకు సాధారణ వసతులు కల్పించడంలో ఇలాంటి లోటుపాట్లు ఉండకుండా చర్యలు తీసుకోవాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె మండల కేంద్రమైన కొల్చారం ఎంపీడీవో కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలలో వీధి దీపాలు, చెత్త, డ్రైనేజీల సమస్యలు ఉండకుండా చూడాలన్నారు. మంచినీటి సమస్యలు పరిష్కరించాలన్నారు. వర్షాలు నేపథ్యంలో చెరువు కుంటలు, రోడ్లు, కల్వర్టులు ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్తు స్తంభాల సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు. గ్రామాలలో బతుకమ్మ సంబరాలకు ఏర్పాట్లు చేయాలని, బతుకమ్మ ఘాట్లను సిద్ధం చేయాలన్నారు. వర్షాలకు శిథిలమైన ఇళ్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం స్థితిగతులపై ఆరా తీశారు. పలువురు పంచాయతీ సెక్రటరీలు స్వంత ఖర్చులతో పారిశుద్ధ్య పనులు చేపట్టినట్లు తెలిపారు. ఒక్కో సెక్రటరీ సుమారు నాలుగు ఐదు లక్షలు వరకు ఖర్చు చేసినట్లు తెలిపారు. దీంతో ఎమ్మెల్యే వారిని అభినందించి వారి పెండింగ్ బిల్లులు చెల్లించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, డీఈవో రాధా కిషన్ తాసిల్దార్ శ్రీనివాస్ చారి, ఎంపీడీవో రఫీకున్నిస, ఎంఈఓ సత్యనారాయణ, ఎలక్ట్రిసిటీ ఏఈ హైమద్ అలీ, డిప్యూటీ తాసిల్దార్ నాగవర్ధన్, ఎంపీ ఓ కృష్ణవేణి, ఆయా గ్రామాల పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేటలో ఘనంగా గడి మైసమ్మ విగ్రహం ప్రతిష్టపన

– విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న నాయకులు

నర్సంపేట సెప్టెంబర్ 25 తెలంగాణ పత్రిక





నర్సంపేట పట్టణంలోని చేర్యాక్రాస్ నందు శ్రీ వెంకటేశ్వర దేవాలయం ఎదురుగ గడి మైసమ్మ విగ్రహం ప్రతిష్టపన గురువారం రోజు ఉదయం వేద మంత్రలనడుమ వేద పండితులు ఐనవోలు కృష్ణమూర్తిశర్మ చేతుల మీదుగా ప్రతిష్టాపించారు. అనంతరం వారు మాట్లాడుతూ... నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా వెలిసిన గడి మైసమ్మ తల్లి మనందరికీ శుభసూచికం అమ్మవారి సన్నిధిలో అన్నిరకాల పూజలు, వివాహాలు,వాహనాల పూజలు జరుపుకోవాలని అన్నారు. విజయదశమి రోజున జమ్మి పూజ, సొరకాయ బలి వంటి కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. తదుపరి గుడి పూజారులు చిలువేరు కొమురయ్య,కోమ్మాలు, కుమారస్వామి, వెంకటేశ్వర్లు,మాట్లాడుతూ.. గడి మైసమ్మ ప్రతిష్టాపనకి సహకరించిన అన్ని కులాల బంధువులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.. గత ఐదు సంవత్సరాల కిందటే విగ్రహప్రతిష్టాపన జరిగేది కరోనా కారణంగా రెండు మూడు సంవత్సరాలు పొడిగించి ఈ ఏడాది తల్లి అనుగ్రహంతో ప్రతి స్థాపించడం జరిగిందని అమ్మవారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరికీ ఎల్లవేళలా ఉండాలని, సిరి సంపదలతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు. విగ్రహ ప్రతిష్టాపనకు ఎంతో సహకరించిన పాలయి రవికుమార్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తదుపరి పాలయి రవికుమార్ మాట్లాడుతూ... గడి మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన చేయడం చాలా సంతోషకరమైన విషయం అని కొన్ని సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న మా కల నేడు ఫలించిందని అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనకు తోడ్పడిన అన్ని కుల పెద్దలందరికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. తక్కువ సమయంలో వర్షాలను కూడా లెక్కచేయకుండా విగ్రహ ప్రతిష్టాపనకు భారీ ఎత్తున వచ్చిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు అందించారు. ప్రతి సంవత్సరం దసరా ఉత్సవాలు ఈ ప్రదేశంలోనే నిర్వహిస్తామని ఈ సంవత్సరం అమ్మవారి సమక్షంలో దసరా ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించబోతున్నామని నియోజవర్గం లోని ప్రజలందరూ పాల్గొనాలని తెలియపరిచారు.తదుపరి శివాంజనేయ దేవాలయ వ్యవస్థాపకులు నల్ల మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం దసరా ఉత్సవలలో చిలువేరు వంశస్థులు కొమురయ్య, కొమ్మలు, కుమారస్వామి,వెంకటేశ్వర్లు, నుండి అఖండ దీపం ఆనవాయితీ ప్రకారం విజయదశమి రోజు తీసుకొని వచ్చి గడి మైసమ్మ దేవాలయంలో వెలిగించలని తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులు ఎర్ర జగన్మోహన్ రెడ్డి, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పొలబోయిన మురళిధర్, రెడ్డి సంఘం పెద్దలు, బుర్ర మోహన్ రెడ్డి, ఎర్ర యాకుబ్ రెడ్డి, రెమిడీ శ్రీనివాస్ రెడ్డి,రజక సంఘం పెద్ద మనుషులు, పద్మశాలి సంఘం పెద్ద మనుషులు, గౌడ సంఘం పెద్ద మనుషులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ నాయకులు, వాణిజ్య వ్యాపారవేత్తలు తోట అశోక్, గణపురం సురేష్,పబ్బ శ్యామ్, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాలకు లక్ష యాభై వేల రూపాయల విరాళం

-మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ అందజేత

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 25. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో దసరా ఉత్సవాల సందర్భంగా, దసరా పండుగ వేడుకలకు హిందూ ఉత్సవ కమిటీ బాధ్యులకు, ఒక లక్ష యాభై వేల రూపాయలు విరాళంగా అందజేసిన మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్. వారితోపాటు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాసమల్ల యాకయ్య, ప్రచార కమిటీ అధ్యక్షుడు ఎలమందల శ్రీనివాస్, గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాసమల్ల రాములు, పొన్నం వెంకన్న, డాక్టర్ ఓర్స్ రాజేందర్, టౌన్ కార్యదర్శి సూర శ్రీను, తంగళ్ళపల్లి సునీల్, కుంచపు సాంబయ్య, నాగెల్లి వీరస్వామి, షాజహాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఖబర్దార్ అంబేద్కర్ వ్యతిరేకులారా

-నవ భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పరచడంలో అడ్డగించడంలో అర్థం ఏంటి....

-తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్

సెప్టెంబర్ 25. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



అక్కన్నపేట మండల లోని గోవర్ధనగిరి గ్రామంలో గత ఐదు సంవత్సరాల క్రితం బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికై భూమి పూజ చేసిన అప్పటి ప్రజాప్రతినిధులు ఈరోజు కావాలనే గద్దెను కూల్చే ప్రయత్నం చేస్తున్నారు దీనిని మా అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ పక్షాన వీరిపైన ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని ప్రకాష్ మాట్లాడారు. అదేవిదంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా ఈ దేశం ఇన్ని సంవత్సరాలు ప్రజాస్వామ్యం బద్దంగా నిలకడగా ఎలాంటి అవకతవకలు లేకుండా పాలన జరుగుతుంది .అంబేద్కర్ దేశంలోని అన్ని వర్గాలకు, అన్ని మతాలకు, అన్ని కులాలకు కావలసిన హక్కులను, జీవించే హక్కు, స్వేచ్ఛ, సమానత్వంగా ఉండాలి అందరి కోసం తను రాయడం జరిగినది, అలాంటి మహానుభావుని విగ్రహాన్ని పెట్టనీయకుండా అడ్డుకోవడం చాలా దారుణం ఇప్పటికైనా స్థానిక అన్ని వర్గాల ప్రజలు ఇదే గద్దెపై అంబేద్కర్ గారి విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్, తొందూరి ఎల్లయ్య, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 29న సీఎం సొంత ఊరుకు మంత్రుల రాక...

**-నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్...**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)





ఈ నెల 29వ తేదీ సోమవారం జిల్లాలో రాష్ట్ర మంత్రుల పర్యటన విజయవంతం కావాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా, అచ్చంపేట అసెంబ్లీ నియోజకవర్గంలోని వంగూర్ మండలానికి చెందిన కొండారెడ్డిపల్లి గ్రామం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 91.71 కోట్లు (రూ. 9,171 లక్షలు) రూపాయల అంచనా వ్యయంతో 18 రకాల అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలను రాష్ట్ర మంత్రులు ప్రజాప్రతినిధుల సమక్షంలో నిర్వహించనున్నారని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వాకాటి శ్రీహరి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మరియు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొననున్నారు. గురువారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, అదనపు కలెక్టర్, అభివృద్ధి పనుల ప్రత్యేక అధికారి దేవ సహాయంలతో కలిసి కొండారెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం కావాలని, ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రతి శాఖ కృషి చేయాలని ఆదేశించారు. గత నెలలుగా కొన్ని శాఖలు చురుకుగా పనులు పూర్తి చేసినందుకు ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. మంత్రుల పర్యటనలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రోటోకాల్ సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పనుల పురోగతి వివరాలతో అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రధానంగా పాల శీతలీకరణ కేంద్రం ప్రారంభోత్సవం, నూతనంగా ఏర్పాటు చేసిన బ్యాంక్ ప్రారంభం, చిల్డ్రన్స్ పార్క్, వ్యాయామశాల, ఆర్‌ఎంపీ రోడ్డు వంటి అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, అదనంగా చేపట్టబోయే వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనలకు పక్కాగా ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు. అభివృద్ధి పనుల నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రజలకు అందే సౌకర్యాలు అన్ని విధాలుగా ఉపయోగకరంగా ఉండేలా ప్రతి శాఖ అధికారి ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమాల ద్వారా కొండారెడ్డిపల్లి గ్రామం సమగ్రాభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారు

**-ఏఐకేఎఫ్ కిసాన్ ఫెడరేషన్**

**-రాష్ట్ర కమిటీ కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య**

ఉమ్మడి వరంగల్ జిల్లా సెప్టెంబర్ తెలంగాణ పత్రిక



ఏఐకే ఎఫ్అఖిలభారత రైతు సమాఖ్య ఆధ్వర్యంలో ములుగు జిల్లా కలెక్టర్ కి మెమోరాండం సమర్పించనైనది, ఈ సందర్భంగా అఖిల భారత ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య మాట్లాడుతూ 2025 వ్యవసాయ సీజన్లో గడిచిన మూడు మాసాలు ప్రస్తుత వ్యవసాయ సీజన్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందారని అన్నారు ఈ సీజన్లో వ్యవసాయ ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయకపోవడం వల్ల రైతాంగం ఎరువులు రుణాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు పంట పెట్టుబడికి రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీకి రుణాలు తెచ్చి పెట్టుబడి పెట్టినప్పటికీ యూరియా సరిగ్గా అందక అధిక వర్షాలతో పంట దిగుబడి పై తీవ్ర ప్రభావం పడుతున్నది అని అన్నారు ముఖ్యంగా ములుగు జిల్లాలు మొక్కజొన్న ప్రతి వరి అధికంగా సాగు చేసినారు ముందుచూపు లేకుండా ప్రణాళిక ప్రణాళిక బద్ధంగా ఎరువులు విత్తనాలు రుణాలు రైతులకు అందించడంలో విఫలం చెందిన ప్రభుత్వాలు అని అన్నారు ఈ క్రమంలో అష్ట కష్టాలు పడి రైతులు కొద్ది గొప్ప పత్తి దిగుబడి వచ్చే దశలో కేంద్రం ప్రభుత్వం సుంకాలు తీసేయడం మూలంగా విదేశీ పత్తి దేశంలోకి పెద్ద ఎత్తున వస్త్ర పరిశ్రమలు దిగుమతి చేసుకుని దేశీయ రైతులకు గిట్టుబాటు ధర అందక తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు కేంద్ర ప్రభుత్వం వెంటనే 11% సుంకాన్ని విధించాలని విదేశీ పత్తి దేశంలోకి తక్కువ ధరకు దిగుమతి ఆపు చేయాలనిభారత పత్తి రైతులను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు ఇప్పటికే మహారాష్ట్ర తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ కర్ణాటక రాష్ట్రాల్లో పత్తి రైతు పత్తి దిగుబడి రాక పెట్టుబడులు పెరిగిపోయి మధ్య దళారి వ్యవస్థ మూలంగా సిసిఐ పత్తి కొనుగోలు గిట్టుబాటు ధర రైతులకు అందక ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు యా సంగీ వరి కొనుగోలు 500 బోనస్ ఇప్పటికీ రైతు ఖాతాలు జమ కాలేదని అన్నారు బోనస్ డబ్బులు వెంటనే వేయాలని డిమాండ్ చేసినారు రాష్ట్రంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందుచూపు లేకుండా ఎరువులు ముఖ్యంగా యూరియా పంటలకు సరిపడా సప్లై చేయలేకపోయారని దిగుబడిపై తీవ్ర ప్రభావం పడి ప్రస్తుత సీజన్లో రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉన్నదని వెంటనే తగినంత యూరియా గ్రామాల్లో అన్ని పాటిలైజర్ షాపులకు ప్రభుత్వ సహకార సంఘాలకు అందుబాటులో ఉంచి రైతులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు రాష్ట్రంలో కవులు రైతులు గుర్తింపు కార్డులు తక్షణమే అందజేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల ముందు హామీలో భాగంగా కౌలు రైతుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చినారు కానీ ఈరోజు వరకు కౌలు రైతుల గురించి రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదని వారికి రావలసిన బెనిఫిట్స్ అందటం లేదని ఇందు మూలంగా కౌలు రైతులు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వెంటనే గుర్తింపు కార్డులు ఇవ్వాలని అన్ని బెనిఫిట్స్ అందే విధంగా చూడాలని అన్నారు వివిధ డిమాండ్లతో ప్రభుత్వానికి ములుగు జిల్లా కలెక్టర్ ద్వారా మెమోరాండం సమర్పించినది ,డిమాండ్లు , యాసంగి సీజన్లో వరి ధాన్యం బోనస్ డబ్బులు వెంటనే 500 రైతు ఖాతాలో ఎయ్యాలి ,రాష్ట్ర రైతాంగానికి యూరియా సరిపడా సప్లై చేయాలి , విదేశీ పత్తి దిగుమతి సుంకం విధించాలి భారత, పత్తి రైతులను కాపాడాలి పత్తి రైతులకు మద్దతు ధర 8110 అందే విధంగా వెంటనే సిసిఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి, స్లాట్ బుకింగ్ పత్తి రైతులకు బుకింగ్ చేయకపోయినా పత్తికరీ దుచేయాలి కౌలు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా గుర్తింపు కార్డులు ఇచ్చి వారిని ఆదుకోవాలి . ఆల్ ఇండియా కిసాన్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య పాల్గొన్న సభ్యులు 1 రాస రాజన్న 2 ముఖముల మల్లయ్య 3 వడ్లూరి వెంకన్న 4 వేముల శ్రీనాథ్ 5 కామ రవి 6 ఉప్ప నుతుల సంజీవయ్య7 శ చెవుల సమ్మయ్య8 జంగిల్ సుధాకర్ తదితరులు హాజరైన

# నిజాంపేట్ కార్పొరేషన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

**-బిఆర్ఎస్ ఎల్పీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 25:



నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని డివిజన్లు, కాలనీలలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై నిజాంపేట్ మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంజీరా నీటి నిర్వహణ, బిల్లులు, వీధి దీపాల నిర్వహణ, సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజ్, చెరువుల అభివృద్ధి, వర్షపు నీటి కాలనీలలో నిలిచిపోవడం, నత్త నడకన సాగుతున్న బాచుపల్లి ఫ్లై ఓవర్ పనులతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎమ్మెల్యే అధికారులతో సమీక్షించారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...గత పదకొండేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని అన్నీ డివిజన్లు, కాలనీలలో సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, మంజీరా నీటి సరఫరా, వీధి దీపాల ఏర్పాటుతో పాటు చెరువుల పునరుద్దరణకు కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో కూడా నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని అన్నీ ప్రాంతాలను అభివృద్ధి పరుస్తున్నారు. బాచుపల్లి ఫ్లై ఓవర్ పనులను త్వరితగతిన పూర్తిచేసి ట్రాఫిక్ రద్దీని తగ్గించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మౌలిక వసతుల కల్పనలో భాగంగా టెండర్లు పూర్తయిన పనులను త్వరగా ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. చెరువుల సుందరీకరణలో భాగంగా నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని ఎనిమిది చెరువులకు 22 కోట్లు, ఐదు పార్కుల అభివృద్ధికి 10 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని ఈ పనులను త్వరితగతిన ప్రారంభించాలన్నారు. నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని స్మశాన వాటికల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అభివృద్ధి పరచాలని సూచించారు. నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని అన్నీ డివిజన్లలో పెరుగుతున్న దోమల వ్యాప్తిని నివారించేందుకు ఫాగింగ్ ను విధిగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీ, ఎమ్మార్వో పూల్ సింగ్, వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిపిఎఫ్ ప్రతిపాదనలు జిల్లా పరిషత్ కార్యాలయంలో స్వీకరించాలి

**-పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ వినతి.**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 25



జగిత్యాల జిల్లాలోని జిల్లా పరిషత్ ఆధీనంలో పనిచేస్తున్న దాదాపు1600 మంది ఉపాధ్యాయుల జిపిఎఫ్ లోన్స్ పార్ట్ ఫైనల్స్, ఫైనల్ పేమెంట్ జిల్లా విద్యాధికారి కార్యాలయం ద్వారా కాకుండా నేరుగా జిల్లా పరిషత్ కార్యాలయంలో స్వీకరించాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి గౌతమ్ రెడ్డికి పిఆర్టియుటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనందరావు యాల్ల అమర్నాథ్ రెడ్డిలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో మాదిరిగానే జీవో ఎంఎస్ నెంబర్ 40 ప్రకారం ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారుల మంజూరు చేసిన జిపిఎఫ్ లోన్స్ మరియు పార్ట్ ఫైనల్స్ ప్రతిపాదనలు నేరుగా జిల్లా పరిషత్ కార్యాలయంలో స్వీకరించాలి అని వారు తెలిపారు.

# అమ్మవారికి ప్రత్యేక పూజలు

**-తలకొండపల్లి మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి...**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)





తలకొండపల్లి మండల కేంద్రంలో ఫ్రెండ్స్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా యువజన సంఘం సభ్యుల పిలుపు మేరకు ఆలయ కమిటీ నిర్వాహకులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో దేవి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుపుకోవాలని అమ్మవారి దీవెనలతో మండల ప్రజలు పాడి పంటలతో సంతోషంగా ఉండాలని దోకూరి ప్రభాకర్ రెడ్డి కోరారు. అనంతరం భక్తులు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో, ఏఎంసి డైరెక్టర్ అంజయ్య గుప్తా, కాంగ్రెస్ పార్టీ నాయకులు రేణు రెడ్డి, యాదయ్య, చెన్నకేశవులు, పుట్ట పాండు, మీసేవ మల్లేష్, నర్సింహారెడ్డి, రాజేందర్ నాయక్, శివకుమార్ గౌడ్, బొల్లా యాదిగిరి, శేఖర్, ప్రవీణ్ రెడ్డి, పవన్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ కి భారత రత్న అవార్డు ఇవ్వాలి

**-బిసి సబ్ ప్లాన్ తాలూకా అధ్యక్షుడు మేకల రాజేందర్..**




తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)

కల్వకుర్తి పట్టణంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాబూజీ 110 వ జయంతి ఉత్సవాలు మార్కండేయ కమిటీ పట్టణ అధ్యక్షుడు మేకల రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ రాష్ట్రం పట్ల ఆయన నిబద్ధతను ఆయన పోరాటపటిమను కొనియాడుతూ రానున్న భవిష్యత్ తరాలకు బాపూజీ చరిత్రను స్ఫూర్తి పొందేలా సామాజిక తెలంగాణ ఉత్సవాలలో పాల్గొంటూ కార్యక్రమాలను విజయవంతం చేస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో, కొండా లక్ష్మణ్ బాపూజీ చైర్మన్ రాపోలు జ్ఞానేశ్వర్ సామాజిక తెలంగాణ పట్ల మన సమాజం ఇతర బీసీ కుల సంఘాలతో కలిసి ప్రయాణం చేస్తూ సామాజిక తెలంగాణ సాధించే దిశగా అందరూ భాగస్వాములు కావాలని ఇతర బీసీ కులాలతో మమేకమవుతూ కార్యాచరణ చేపట్టాలని చెప్పి కోరారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి మకం రమేష్ , కోశాధికారి గంజి ప్రసాద్, కుల పెద్దలు గంజి మురళి, బోడ నరసింహ, కర్నె జంగయ్య , గోషికే అమరేందర్, నామాని రమేష్, ప్రకాష్ , కోట ఆనంద్ , హరీష్ ,స్వాతిన్ రవికుమార్ జిల్లా నరేందర్ కర్నాట లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి




పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 25 తెలంగాణ పత్రిక

అమీన్పూర్ మండలం పటేల్‌గూడలో కేంద్ర ప్రభుత్వ సంస్థ కాయర్ బోర్డు ఆధ్వర్యంలో మహిళా ఎంట్రప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మైత్రి ఫౌండేషన్ చైర్మన్ చెన్నంశెట్టి ఉదయ్‌కుమార్ పాల్గొని మహిళలు పారిశ్రామిక రంగంలోకి ముందుకు వచ్చి విజయాలు సాధించాలని సూచించారు.దమహిళల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టిందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాయర్ బోర్డు మేనేజర్ టన్సీబ్, ప్రోగ్రాం మేనేజర్ ప్రసాద్, ట్రైనర్ మీనా, ఏపీఎం రవిశంకర్ తో పాటు పటేల్‌గూడ మహిళలు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలి

కోదాడ : సెప్టెంబర్ 25 (తెలంగాణ పత్రిక )



రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని క్రిబ్కో కంపెనీ ఎండి. ఎస్ఎస్ యాదవ్, చైర్మన్ సుధాకర్ చౌదరి లను పిఎసిఎస్ చైర్మన్ లు నంబూరీ సూర్యం, డేగ బాబు, బజ్జూరు వెంకటరెడ్డి లు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో నిర్వహించిన క్రిబ్కో వార్షికోత్సవ సాధారణ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ. రైతులు పడుతున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకుని వెళ్లారు. ఎకరాకు ఒక్క యూరియా బస్తా కూడా దొరకని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. యూరియాను పెద్ద మొత్తంలో సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. అనంతరం వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు పిఎసిఎస్ చైర్మన్లు, తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి పట్టణంలో మున్సిపల్ సిబ్బందితో సహా వర్కర్స్ సమాధానం ఒక గంట



సంగారెడ్డి సెప్టెంబర్ 26 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

సంగారెడ్డి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో గురువారం సంగారెడ్డి కలెక్టరేట్ వెనక పార్కులో శ్రమదాన కార్యక్రమం జరిగింది. యొక్క శ్రమదాన కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి నేతోత్రంలో మున్సిపల్ సిబ్బంది పార్క్ లోని చెత్త పిచ్చి మొక్కలను తొలగించారు. వారికి సహకారంగా రోజు వాకింగ్ చేసినటువంటి ప్రజలు కూడా వారికి తోడై పిచ్చి మొక్కలను పీకేసి తొలగించి శ్రమదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ యొక్క పార్కు దానికి అనుకూలంగా చేయడమే మా యొక్క వంతని అలాంటప్పుడు సెటిల్ ఆడే వారు కూడా వచ్చి అందరూ కలిసి కట్టుగా శ్రమదాన కార్యక్రమంలో పాల్గొని ఆ యొక్క ప్రారంభం శుభ్రం చేయడం జరిగినది. ఏక్ దిన్ కా దివాస్ అనే కార్యక్రమం ప్రధానమంత్రి పెట్టడంతో ఒక్కరోజులోనే శ్రమదాన కార్యక్రమంతో ఒక పార్కు శుభ్రం కావడం అభినందనీయమని శ్రీనివాసరెడ్డి తెలిపారు. అలాగే అదనం కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో జరిగినటువంటి ఈ యొక్క పని అభినందన వలసిన విషయమని ఆయన తెలిపారు. ప్రజలందరూ ఉంటారు కానీ పని చేసే మనసులు ఉండాలి ఎందుకు వాకింగ్ చేసేటటువంటి పెద్ద మనసులు కూడా పనిచేయడం గర్వకారణం అని ఆయన తెలిపారు. రోజు ఒక గంట సేపు వాకింగ్ చేసేటువంటి మనుషులు ఒక గంట సేపు పని చేస్తే ఏమి కాదని నిరూపించినటువంటి సంగారెడ్డి సిబ్బంది.

## శ్రీ సాయి నగర్ కాలనీలో బస్తీ దర్శన్



పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 25 తెలంగాణ పత్రిక

రామచంద్రపురం డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యుడు బురుగడ్డ పుష్పనగేష్ శ్రీ సాయి నగర్ కాలనీ బస్తీ దర్శన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా, కాలనీ ప్రాంతంలోని సమస్యలను స్థానిక ప్రజలతో చర్చించారు. కాలనీ లో గతం నుండి స్ట్రీట్‌లైట్లు మరియు కరెంటు సరఫరా సమస్యలు ఉన్నాయని నివాసితులు చెప్పారు. ఈ మేరకు, ఎలక్ట్రిసిటీ విభాగ అధికారులు డీ.ఈ భాస్కర్, ఏ.ఇ. రాజేష్ మరియు లైన్‌మెన్‌లతో కలిసి పరిశీలన జరిపి, వెంటనే కరెంటు సమస్యను పరిష్కరించే విధంగా హామీ ఇచ్చారు. అదనంగా, ఇంటర్నెట్ కేబుల్స్ కారణంగా సమస్యలు ఎదురవుతున్నాయని వారు వివరించారు. అంతేకాక, కాలనీ లోని రోడ్లలో ఉన్న గుంతలను పూడ్చి, రోడ్లను సురక్షితంగా మార్చే పనులు కూడా చేపట్టారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు వీరశెట్టి, గోవర్ధన్ రెడ్డి, బ్రహ్మ రాజు, రాజ్ కుమార్, నాగేశ్వర్, చంద్రమౌళి, మురళి మనోహర్, కాలనీ సొసైటీ సభ్యులు మరియు మహిళలు పాల్గొన్నారు.

## మంజీరా తీర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- కొల్చారం ఎస్సై మొహీనుద్దీన్...

కొల్చారం, సెప్టెంబర్ 24 (తెలంగాణ పత్రిక కొల్చారం)




సింగూరు నుంచి దిగువకు నీరు విడుదల చేసినందున మంజీరా తీర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొల్చారం కొల్చారం ఎస్సై మొహీనుద్దీన్ గురువారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు. సింగూర్ ప్రాజెక్టు నుండి సుమారు 80 క్యూసెక్కుల నీరు దిగువకు పెంచడం జరుగుతుందని, నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారని, దీంతో మంజీరా గ్రామాల ప్రజలు, ముఖ్యంగా పశువులు, గొర్రెల కాపర్లు, చేపల వేటకు వెళ్లేవారు మంజీరా నది వైపు వెళ్ళకూడదని, అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉన్నందున మండలంలోని మంజీరా తీర గ్రామాల ప్రజలుఅప్రమత్తంగా ఉండాలని, మంజీరా నది వైపు వరద ఉధృతితగ్గేవరకు వెళ్లొద్దని ఈ సందర్భంగా కొల్చారం ఎస్సై మొహినుద్దీన్ తెలిపారు.

# ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

-పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నాం
-పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం నిలుస్తుంది
-ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

పరకాల నియోజకవర్గం సెప్టెంబర్ 25 తెలంగాణ పత్రిక



పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఆత్మకూరు, దామెర, నడి కూడా, పరకాల టౌన్ మరియు మండలాలకు చెందిన అర్హులైన 70 మంది లబ్ధిదారులకు 20 లక్షల 50వేల రూపాయల చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిలుస్తుందని, పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని, సీఎంఆర్ఎఫ్ ద్వారా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే తమ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు కనీసం సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెండింగ్ వాటిని కూడా మంజూరు చేసామన్నారు.అలాగే 200 యూనిట్ల ఉచిత కరెంట్, 500 రూ గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, డైట్ చార్జీల పెంపు, సన్న బియ్యం పంపిణీ,తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నమన్నారు.

# ప్రభుత్వ భూములను కాపాడమన్ని అడగటం నేరమా...?

-కాపాడమని అధికారుల వద్దకు వెళితే కేసులు పెడతారా...?
-ప్రభుత్వ భూములు కబ్జా చేసిన వారి నుండి లక్షలు వసూలు చేసిన ఫారెస్ట్ అధికారులు
-ఇదేంటని ప్రశ్నించిన వారిపై కేసులు నమోదు చేసిన ఫారెస్ట్ అధికారులు

కథలాపూర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 25

ఇప్పపెల్లి గ్రామం లోనీ ప్రభుత్వానికి సంబంధించిన అడవిలోని భూమిని 5 సంవత్సరాల నుండి కబ్జాచేసి గ్రామంలో ధనవంతులు ఫారెస్ట్ అధికారులకు సుమారు లక్షల రూపాయలు చేతులున్నానిపి సుమారు 500 నుండి 700 ఎకరాల ప్రభుత్వ భూములను జె.సి.బి లతో కొన్ని వేల చెట్లను తొలిగించి కబ్జా చేస్తే ఇప్పపల్లి ప్రజలు, జగిత్యాల జిల్లా బిసి యువజన సంఘం అధ్యక్షుడు రమేష్ గౌడ్ వెళ్ళి అధికారులను,కబ్జా దారులను అడిగినందుకు వారిపై ఆ గ్రామ ప్రజల పై,జిల్లా బిసి యువజన అధ్యక్షుడు రమేష్ గౌడ్ పై కేసులు నమోదు చేశారు.గతంలో ఫారెస్ట్ అధికారులు గ్రామ ప్రజల నుండి కూడా డబ్బులు వసూలు చేశారని ఆ గ్రామ ప్రజలు చెపుతున్నారు.

# అంతర్ రాష్ట్ర దొంగల ముఠాపై పిడిఎఫ్ నమోదు

-కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

కామారెడ్డి, సెప్టెంబర్ 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




నేరపూరిత చర్యలతో ప్రజలలో భయం, ఆందోళనలు కలిగిస్తూ సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న వారిపై పీడీ యాక్ట్? నమోదు చేస్తామని ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. ఈ మేరకు గురువారం ప్రకటన విడుదల చేశారు. జాతీయ రహదారులపై దారి దోపిడీకి పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠా సభ్యులపై కామారెడ్డి పోలీసు లు పీడీ యాక్టు నమోదు చేశారు. సంబంధిత ఉత్తర్వుల కాపీని నిజామాబాద్ సెంట్రల్? జైలులో ఉన్న ముఠా సభ్యులకు గురువారం పోలీసులు అందజేశారు కామారెడ్డి, నిజామాబాద్, నిర్మల్ జిల్లాలలో జాతీయ రహదారులపై వాహనదారులను లక్ష్యంగా చేసుకుని గత కొద్దికాలంగా దారి దోపిడీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠా సభ్యులను కామారెడ్డి పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. కర్ణాటక రాష్ట్రం బీదర్ జిల్లా ఔరాద్ గ్రామానికి చెందిన కృష్ణబాబు షిండే, మహారాష్ట్ర నాందేడ్ జిల్లా మంగ్యాల్?కు చెందిన నాందేవ్, నాందేడ్ జిల్లా వసూర్ గ్రామానికి చెందిన రాథోడ్ అజిత్ రమేశ్?? ప్రస్తుతం నిజామాబాద్ సెంట్రల్? జైలు లో శిక్ష అనుభవిస్తున్నారు. వీరిపై గతంలో మహారాష్ట్రలోని ఉద్గిరి రూరల్, నీలంగా పోలీస్ స్టేషన్లలో హత్య, హత్యాయత్నం కేసులు నమోదయ్యాయని పోలీసులు తెలిపారు. వీరిపై కలెక్టర్ జారీచేసిన పీడీ యాక్టు ఉత్తర్వులను సదాశివనగర్ సీఐ సంతోష్ గాంధారి ఎస్సై ఆంజనేయులు నిందితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ.. సమాజంలో శాంతి, సామరస్యత నెలకొల్పేందుకు నిందితులపై పీడీ యాక్టు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ యాక్టు నమోదుతో నిందితులు ఒక ఏడాది వరకు జైలులోనే ఉండే అవకాశం ఉందని తెలిపారు. ఎవరైనా నేరపూరిత చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.

# స్నేహా సొసైటీలో వైభవంగా బతుకమ్మ పండుగ

నిజామాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 25, (తెలంగాణ పత్రిక)





నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాల స్నేహ ప్రాజెక్టులో పనిచేస్తున్న ఆయా కార్యలయాల సిబ్బందితో కలిసి బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ మాజీ చైర్మన్ ముక్కా దేవేందర్ గుప్తా హాజరై ప్రసంగించారు. తెలంగాణ సంప్రదాయ పండుగ అయిన బతుకమ్మ మహిళలకు ఎంతో ప్రత్యేకమైనదని ఇది దైవ భక్తితో కూడుకోవడంతో పాటు బతుకమ్మ ఆడటం మహిళలకు ఎంతో ఆరోగ్యకరమని చెప్పారు.. మన పూర్వీకులు బతుకమ్మ పండుగకు ఒక ప్రత్యేకతను ఇచ్చారని చెప్పారు. స్నేహ సొసైటీ తో 30 ఏళ్ల అనుబంధం ఉందని తన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. స్నేహ సొసైటీ కి వచ్చి స్నేహ సొసైటీ లోని దివ్యాంగ బాలలు సిబ్బందితో కలవడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఆయన తెలిపారు. మహిళా మణులు ఎంతో సంతోషంగా సహజసిద్ధమైన రకరకాల రంగురంగుల పువ్వులతో బతుకమ్మను పేర్చి బతుకమ్మ పండుగ ను ఘనంగా జరుపుకున్నారు.. బతుకమ్మ పాటలను ఆలపిస్తూ బతుకమ్మ ఆటను ఆడారు.. దీంతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది.. ఈ సందర్భంగా స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య మాట్లాడుతూ బతుకమ్మ పండుగ అనేది మహిళలు జరుపుకునే పెద్ద పండుగ అని ప్రకృతిలో లభించే పూలను పూజించే పండుగ ప్రపంచవ్యాప్తంగా ఎక్కడ లేదని చెప్పుకొచ్చారు. తెలంగాణ సాంప్రదాయాలకు సంస్కృతికి బతుకమ్మ ఒక ఉదాహరణని అన్నారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలు తెలంగాణ సాంప్రదాయ పండుగైన బతుకమ్మను ఎంతో గొప్పగా జరుపుకుంటున్నారని తెలిపారు. జిల్లా పాలన యంత్రాంగానికి ప్రజలకు, మహిళలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.. ప్రతి సంవత్సరం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.. స్నేహ సొసైటీలో స్నేహితులందరితో సంతోషంగా బతుకమ్మను అందరం కలిసి రంగు రంగుల పూలతో పేర్చి బతుకమ్మ ఆడడం సంతోషంగా ఉందని అన్నారు... స్నేహ సొసైటీలో దివ్యాంగుల పాఠశాల సిబ్బంది అందుల పాఠశాలలోని సిబ్బంది టార్గెటేడ్ ఇంటర్వెన్షన్ ప్రాజెక్ట్ లో పనిచేస్తున్న మహిళ సిబ్బందితో ఈ పండుగను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా తెలంగాణలో మహిళలు జరుపుకునే అత్యంత గొప్ప పండుగని చెప్పారు..ఈ బతుకమ్మ ఉత్సవాల్లో స్నేహ సొసైటీ సభ్యులు టీ. వీరేశం, అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. జ్యోతి, మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, స్నేహ టార్గెటేడ్ ఇంటర్వెన్షన్ ప్రాజెక్టు మేనేజర్ బాలరాజు స్నేహ సొసైటీ వివిధ కార్యక్రమాల్లో పనిచేసే సిబ్బంది ఇందులో పాల్గొన్నారు...

## జిల్లాలో వైన్ షాపులకు రిజర్వేషన్ సెలెక్ట్ చేసి కమిషన్ నాకు రిఫర్ చేసిన కలెక్టర్

కామారెడ్డి ,సెప్టెంబర్ 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



తెలంగాణ నూతన మద్యం పాలసీ (2025-27 )లో భాగంగా కామారెడ్డి జిల్లాలో 49 మద్యం షాపుల నిర్వహణకు ఎస్సీ, ఎస్టీ ,బిసి గౌడ కులస్తుల రిజర్వేషన్ ఎంపిక కొరకు గురువారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఆధ్వర్యంలో వీడియోగ్రఫీ మధ్య జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ, ఎస్టీ అభివృద్ధి శాఖ మరియు బీసీ అభివృద్ధి శాఖల అధికారుల సమక్షంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ వారు డ్రా నిర్వహించారు. జిల్లాలో మొత్తం 49 మద్యం దుకాణాలు ఉండగా వాటిలో 05 ఎస్సీ సామాజిక వర్గానికి, 02 ఎస్టీ సామజిక వర్గానికి మరియు 07 బిసి గౌడ కులాలకు లాటరీ ద్వారా మద్యం షాపులను ఎంపిక చేసి వాటి ఆమోదానికి రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కమిషనర్ కు పంపిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్, జిల్లా ఎక్సైజ్ సూపరింటిండెంట్ హనుమంతరావు, జిల్లా ఎస్సీ అభివృద్ధిశాఖ అధికారి వెంకటేష్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జయరాజ్, జిల్లా ఎస్టీ అభివృద్ధి అధికారి సతీష్ మరియు ఎక్సైజ్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోని చిట్ట చివరి వ్యక్తికి అభివృద్ధి ఫలాలు అందాలి

**-దీనదయాల్ అంత్యోదయ సిద్ధాంతమే ప్రేరణ**
**-బిజెపి మాజీఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి**

పెద్దపల్లి, నియోజకవర్గం సెప్టెంబర్ 25 (తెలంగాణ పత్రిక)



దేశంలోని చిట్టచివరి భారతీయుడికి ప్రభుత్వ అభివృద్ధి ఫలాలు అందించడమే అంత్యోదయ సిద్ధాంతమని, అట్టి సిద్ధాంతాన్ని రూపొందించిన పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయను ప్రేరణగా తీసుకొని ముందుకు సాగుతున్నట్లు భారతీయ జనతా పార్టీ మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి అన్నారు. బిజెపి వ్యవస్థాపక అధ్యక్షులు పండిట్ దీనదయాల్ జయంతిని పురస్కరించుకొని గురువారం పెద్దపల్లి జిల్లా పార్టీ కార్యాలయంలో అంత్యోదయ దివస్ వేడుకలు చేపట్టారు. ఈ సందర్భంగా గుజ్జుల మాట్లాడుతూ, పేద మద్యతరగతి కుటుంబాలకు ప్రయోజనం కలిగేలా జిఎస్టీ స్లాబులను తగ్గించి, నిత్యవసర సరుకులు తక్కువ ధరలకు లభించే విధంగా తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమైనదన్నారు. గతంలో సిమెంటుపై 29%శాతం పన్ను ఉండగా దానిని 18%శాతానికి తగ్గించి బడుగుల సొంతింటి కలను సాకారం చేసే దిశగా అడుగులు వేయిస్తున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎరువులు, యూరియాపై 12శాతం ఉన్న పన్నును 5శాతానికి తగ్గించి రైతన్నకు కొనుగోలు భారాన్ని తగ్గించి, రైతు పక్షపాతిగా కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం నిలిచిందని తెలిపారు. దేశంలో అబద్దాలు ప్రచారం చేస్తూ, దేశ మనుగడకు కాంగ్రెస్ పార్టీ ప్రమాదంలా మారిందని, అలజడులు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి పల్లె సదానందం, కడారి అశోకరావు, ఠాకూర్ రాంసింగ్, జంగ చక్రధరరెడ్డి, మౌఠం నర్సింగం, పర్శ సమయ్య, అక్కెపల్లి క్రాంతికుమార్, బెజ్జంకి దిలీప్ కుమార్, మోర మనోహర్, రేవెల్లి సందీప్, చాతరాజు రమేష్, బండ కరుణాకర్, జెట్టి రాజు, కాసనగొట్టు విజయ్, కుక్క వంశీ, ఎండి ఫహీం, ముస్త్యాల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సన్మానం



గుండాల, ఆలేరు, తెలంగాణ పత్రిక ప్రతినిధి:( యాదాద్రి )

గోపాల మిత్రల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా వంగూరి గోవింద్ ఇటీవల ఎన్నికైన శుభ సందర్భంగా ఆలేరు క్లస్టర్ గోపాలమిత్రుల ఆధ్వర్యంలో శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గోపాల మిత్రలు గోవిందు కు ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు పి. రాములు, గోపాలమిత్ర సూపర్వైజర్ భానుచంద్, బాలకృష్ణ, కుమార్ సుధాకర్, రామచంద్రు, కృష్ణ శ్రీను వీరు నాయక్ స్వామి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల బిల్లులు వెంటనే చెల్లించాలి

**-లేదంటే జిల్లా కలెక్టరేట్ ని ముట్టడిస్తాం.**
**-తమకు మద్దతుగా వచ్చిన నయకుల పై బురద చల్లడం సరికాదు.**
**-డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఆగ్రహం.**

కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 25.





డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేసుకుని బేస్మెంట్ లెవెల్ స్లాబ్ లెవల్ నిర్మాణం చేపట్టని వారికీ అధిక బిల్లులు ఇచ్చారని, ఇండ్లు పూర్తీ స్థాయిలో నిర్మించినా, కలర్ వేసుకొని ఉన్న లబ్ధిదారులకూ బిల్లులు ఇవ్వలేదని స్థానిక నాయకులతో పాటు హౌసింగ్ ఏఈ నాగేశ్వరరావు లపై అగ్రహం వ్యక్తం చేశారు. కోటగిరి మండల కేంద్రంలోని ఏ.ఎస్. ఫంక్షన్ హాల్ లో గురువారం డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్ధిదారులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి చేసుకొని రెండు సంవత్సరాలుగా బిల్లు రాక బిల్లుల కోసం హౌసింగ్ ఏఈ నాగేశ్వరరావు ఇంటికి తిరిగి అలసిపోయామన్నారు. దిక్కుతోచని పరిస్థితుల్లో రోడ్డెక్కి ధర్నా రాస్తారోకోలు చేపడుతుంటే అఖిలపక్ష నాయకులు తమకు మద్దతుగా వచ్చారే తప్ప వారి స్వార్థ రాజకీయాల కోసం రాలేదని మద్దతుగా వచ్చిన అఖిలపక్షం నాయకుల పై బురద చల్లె మాటలు మాట్లాడడం సరికాదని ఈ సందర్భంగా తెలిపారు. తమ సమస్యను స్థానిక నాయకులు పరిష్కరిస్తారని ఇప్పటివరకు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లలేదని అన్నారు.ఇప్పటికైనా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి చేసిన వారికి బిల్లులు అందజేయాలని వారు డిమాండ్ చేశారు.లేని పక్షంలో తాము జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్యాంసుందర్ గౌడ్ డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు నాగరాజు పోశెట్టి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగల తిరుపతిరావు కుటుంబాన్ని పరామర్శించిన

**-మాజీ ఎంపీ నామా**



తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 25 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ఖమ్మం నగరం ఇటీవల అనారోగ్యంతో మరణించిన సిపిఎం పార్టీ టేకులపల్లి నాయకులు దొంగల కోటయ్య ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధు. ఈ కార్యక్రమంలో దొంగలకోటయ్య కుటుంబ సభ్యులు భార్య విజయ కుమారుడు దొంగల తిరుపతిరావును పరామర్శించారు వారి వెంట బిఆర్ఎస్ నాయకులు మోరంపూడి ప్రసాద్, మాధవరావు, వాకదాని కొండలు, జ్యోతి, చిత్తారు ఇందు సిపిఎం నాయకులు గాలి వెంకటాద్రి, జట్ల ఆనందరావు, కత్తుల అమరావతి, గాలి అంజయ్య, ధనియాకుల నాగేశ్వరరావు, కోరిన్ని వెంకటేశ్వరరావు, తోట నాగరాజు, పందుల నాగమణి, తిప్పర్తి నరసింహారావు, నర్వనేని పురుషోత్తమరావు, పోతురాజు వెంకటి, పిన్నింటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అధిక వర్షాలు యూరియా కొరతతో పంటలు కోల్పోయి దిక్కుతోచని స్థితిలో రైతాంగం

**-యాసంగి వరి బోనస్ డబ్బులను జమ చేయకపోవడం అన్యాయం**
**-అధిక వర్షాలతో పంటలు కోల్పోయిన రైతులకు ఎకరాకు 25 వేల రూపాయలు ఇవ్వాలి**
**-సబ్సిడీ ఎత్తివేయడానికే యూరియా కొరతను సృష్టించిన కేంద్రం**
**-మద్దతు ధర తగ్గకుండా రైతుల పత్తిని కొనాలి**
**-ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్**
**-ఏఐకేఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా**

వరంగల్ జిల్లా సెప్టెంబర్ 25 తెలంగాణ పత్రిక





కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతో రైతాంగం తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలోకి నెట్టి వేయబడుతున్నారని తక్షణమే రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రస్తుతం రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వరంగల్ కలెక్టరేట్ వద్ద వర్షంలో తడుస్తూ ప్లే కార్డ్స్, బ్యానర్లు చేతబూని నినాదాలు చేస్తూ ఆందోళన నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కోటి 40 లక్షల ఎకరాలు సాగు అవుతుందని అంచనా వేసిన రాష్ట్ర ప్రభుత్వం అందుకు అనుగుణంగా ఎరువులు రుణాలు విత్తనాలు సమకూర్చడంలో విఫలం చెందిందన్నారు. ఈ క్రమంలో యూరియా కొరత అధిక వర్షాలతో రైతుల పంటలు తీవ్రంగా దెబ్బతిని దిగుబడి రాని పరిస్థితి నెలకొన్నదని దాంతో రైతులు మనోవేదనకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి కావాల్సినంత యూరియా అందించకుండా ఎరువులపై ఉన్న సబ్సిడీని ఎత్తివేసేందుకు కుట్ర పన్నిందని ఆరోపించారు. జిల్లాలో లక్ష 14 వేల ఎకరాలలో పత్తి పంటను వేశారని అందులో ఎకరాకు రెండు మూడు క్వింటాల్ సైతం దిగుబడి వచ్చే పరిస్థితి లేదని అట్టిపత్తిని సైతం మద్దతు ధరకు కొనుగోలు చేయాల్సిన సిసిఐ రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఫ్లాట్ బుకింగ్ అంటూ అనేక ఆంక్షలు విధించి ప్రైవేట్ వ్యాపారులకు వత్తాసు పలుకుతున్నారని ఇది సరైనది కాదని రైతులు తీసుకువచ్చే పత్తిని దేశరత్తుగా మద్దతు ధర తగ్గకుండా మార్కెట్లో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే దేశీయ పత్తి రైతులకు హాని కలిగించే విదేశీ పత్తి దిగుమతులపై ఎత్తివేసిన 11% దిగుమతి సుంకాలను తక్షణమే పునరుద్ధరించి పత్తి రైతులకు అండగా నిలవాలని డిమాండ్ చేశారు. గత యాస0గిలో రైతులు ఆరుగాలంకష్టించి అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి సన్న రకం వరి ధాన్యాన్ని పండిస్తే ప్రభుత్వం క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని ప్రచార ఆర్భాటం చేసి నేటికీ రైతుల ఖాతాలో జమ చేయకపోవడం దారుణం అన్నారు. ఇప్పటికైన తక్షణమే రైతులకు రావలసిన బోనస్ డబ్బులను చెల్లించాలని కోరారు. వాస్తవ సాగుదారులైన కౌలు రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారిందని ఇలాంటి పరిస్థితులలో సాగు దారులను ఆదుకునేందుకు పంటలు కోల్పోయిన రైతులను క్షేత్రస్థాయిలో గుర్తించి ఎకరాకు 25వేల రూపాయల పరిహారాన్ని ఇవ్వాలని లేకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి కి సమస్యలతో కూడిన మెమోరాండాన్ని అందించారు. ఈ ఆందోళనలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గోనె కుమారస్వామి ఏఐకేఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మహమ్మద్ ఇస్మాయిల్ కుసుంబా బాబురావు సీనియర్ నాయకులు నాగెల్లి కొమురయ్య సహాయ కార్యదర్శి గోనే రామచందర్ జిల్లా నాయకులు మహమ్మద్ రాజా సాహెబ్ చెవ్వ కుమారస్వామి గటికే మొగిలి సోమిడి రవి దేవర రాజు రాజమల్లు వెంకటస్వామి రాజేందర్ వీరన్న తదితరులతో పాటు ఇతరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి బండి సంజయ్ ను కలిసిన వీణవంక బీజేపీ నాయకులు

వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 25 ( తెలంగాణ పత్రిక).



వీణవంక మండల కేంద్రానికి చెందిన బిజెపి నాయకులు గురువారం కేంద్రమంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ ను కరీంనగర్ లో కలిశారు. వీణవంక లో అభివృద్ధి పనులపై, కల్వల ప్రాజెక్టు మరమ్మత్తుపై మంత్రిని కోరగా సానుకూలంగా స్పందించారని, రానున్న ఎన్నికలలో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, బిజెపి నాయకులను కేంద్ర మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షులు బత్తిని నరేష్, బూతు నాయకులు కంకల సంతోష్, మోటం శ్రీనివాస్, సీనియర్ నాయకులు బాపన్న, యువ నాయకులు అమృత ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాత్యాయని అవతారంలో దర్శనమిచ్చిన బొప్పన చెరువు కట్ట మైసమ్మ అమ్మవారు

**-అన్న ప్రసాద వితరణ చేసిన**
**-బి ఆర్ ఎస్ నాయకులు పిల్లి నాగరాజు జెట్ట కిషోర్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ సెప్టెంబర్ 25 ( తెలంగాణ పత్రిక)





ఉప్పల్ హెచ్ యం డీఏ లేఅవుట్ బగాయత్ నందు స్వయంభుగా వెలసిన బొప్పన చెరువు కట్ట మైసమ్మ ఆలయంలో ఇంచార్జ్ షామీర్పేట రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దేవి శరన్నవరాత్రులు ఘనంగా జరుగుతున్నయి నాల్గవ రోజు గురువారం సందర్భంగా అమ్మవారు భక్తులకు కాత్యాయని అవతారంలో దర్శనమిచ్చున అమ్మవారు అమ్మవారి పూజ అనంతరం మహిళా భక్తులు ఘనంగా లలిత పారాయ0 కుంకుమార్చనలు చేశారు భక్తులకు ఆలయ పూజారి శిర్వ సుమన్ శర్మ ఆశీర్వాదాలు తీర్థ ప్రసాదాలు అందజేశారు అనంతరం బి ఆర్ ఎస్ నాయకులు పిల్లి నాగరాజు జట్ట కిషోర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కంచమీది శివయ్య కమ్మ లక్ష్మణ్ శామీర్పేట వినోద్ రెడ్డి పొట్లూరు ఉపేందర్ బొమ్మల సుధాకర్ మరిపెడగ రమాకాంత్ రెడ్డి ఈగ సంతోష్ పూజల ప్రభాకర్ రెడ్డి గారి సంజీవరెడ్డి చింతల నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోల్ ఇండియా బాడీ బిల్డింగ్ పోటీలకు ఎంపికైన అర్జున్

మందమర్రి టౌన్ సెప్టెంబర్ 25 (తెలంగాణ పత్రిక )



మహారాష్ట్రలోని నాగపూర్ లో అక్టోబర్ నెలలో జరగనున్న కోల్ ఇండియా బాడీ బిల్డింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని భూపాలపల్లి సిఈఆర్ క్లబ్ లో జరిగిన సింగరేణి కంపెనీ బాడీ బిల్డింగ్ పోటీలలో సింగరేణి ఉద్యోగి పెసరి అర్జున్, 70 కిలోల విభాగంలో ప్రథమ స్థానం పొంది కోల్ ఇండియా పోటీలకు ఎంపికయ్యారు గత కొన్ని సంవత్సరాలుగా స్కై జిమ్ లో శిక్షణ పొందుతున్నారు. కోల్ ఇండియా పోటీలకు ఎంపికైన వీరిని జిమ్ కోచ్ పన్నాల సదానందం, జిమ్ నిర్వాహకులు సిర్ర బాలకృష్ణ, జంబోజు చంద్రశేఖర్, సీనియర్ క్రీడాకారులు అభినందించారు.

## శ్రీ సత్యనారాయణ స్వామి హుండీ లెక్కింపు



తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 25 దండేపల్లి

మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలంలోని గూడెం శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఉండి ఆదాయాన్ని గురువారం లెక్కించారు ఆదాయం 6.31.841. వచ్చిందని దేవస్థానం కార్యనిర్వాహన అధికారి సంకటాల శ్రీనివాస్ తెలిపారు. గత 105 రోజుల నుంచి నిల్వ ఉన్న రూపాయలను లెక్కించమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవదాయ పర్యవేక్షకులు కార్య నిర్వహణ అధికారి ఎం. రవి . అర్చకులు రఘు స్వామి సిబ్బంది శ్రీ సత్యనారాయణ స్వామి సేవా సమితి సభ్యులు భక్తులు పాల్గొన్నారు,,

## షిరిడి సాయి నగర్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



కోదాడ : సెప్టెంబర్ 25 ( తెలంగాణ పత్రిక )

కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని షిరిడి సాయి నగర్ కాలనీలో బతుకమ్మ ఉత్సవాల సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బతుకమ్మను పూల పరిమళాలతో అలంకరించి. మహిళలు సంప్రదాయ వేషధారణలో ఒకచోట చేరి అమ్మవారిని కీర్తిస్తూ, ఆటపాటలతో ఉత్సాహపూర్వకంగా పాల్గొన్నారు. ప్రత్యేకతగా ప్రతి ఇంట్లో స్వయంగా వేసిన అట్లను అమ్మవారికి నైవేద్యంగా సమర్పించడం జరిగింది. కాలనీవాసులు మాట్లాడుతూ ఇలాంటి సంప్రదాయ ఉత్సవాలు మన అందరికీ అపారమైన ఆనందాన్ని కలిగిస్తాయి. బతుకమ్మ అమ్మవారి కటాక్షంతో ప్రతి ఇంటి వెలుగులు నిండిపోవాలని, సర్వ జనులు సుఖశాంతులతో ఉండాలని మనసారా కోరుకుంటున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు చిన్నారులు పెద్దలు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటాము

-కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్చార్జి అజ్మీరా శ్యామ్ నాయక్



వాంకిడి ,సెప్టెంబర్ 25 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండలంలో ఈ నెల 13 న దాబా గ్రామానికి చెందిన మొహర్లె నిర్మల బాయి, (35), ఆమె కుమారుడు గణేష్ (12), వాడై మహేశ్వరి, అదే శశికళ చిక్లి వాగులో మునిగి మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులను బుధవారం ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ పరామర్శించారు. వారికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, ప్రభుత్వ పరంగా అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుర్నులె నారయణ,జీవన్ , యువ నాయకుడు దీపక్ ముండే తదితరులు ఉన్నారు.

### 20 లక్షలతో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

నేరేడుచర్ల: సెప్టెంబర్ 25 తెలంగాణ పత్రిక



నేరేడుచర్ల మండలం జానాలదిన్నె గ్రామంలో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి బుధవారం ఎంపీడీవో సోమ సుందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి 20 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసినందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ మచ్చ శ్రీను, ఏపీఓ శేఖర్,గ్రామ కార్యదర్శి రమావత్ వరియా, , కుసుమ సోమిరెడ్డి,రామకృష్ణారెడ్డి, తాళ్ల రవీందర్ రెడ్డి,సుధాకర్ రెడ్డి, నాగార్జున,లింగమల్లు,చిన్న వెంకటరెడ్డి,వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ జయంతి

-ఆమె పోరాట స్ఫూర్తి

-నేటి మహిళలు అలవర్చుకోవాలి!

-కవి లెక్చరర్ వైద్య.శేషారావు

కామారెడ్డి, సెప్టెంబర్ 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



వరంగల్ జిల్లా, రాయపర్తి మండలం క్రిష్టాపురం గ్రామంలో ఓరుగంటి మల్లమ్మ, సాయిలు కు నాలుగవ సంతానంగా చాకలిఐలమ్మజన్మించింది. పాలకుర్తి కి చెందిన చిట్యాలనర్సయ్య తో ఐలమ్మ బాల్య వివాహం జరిగింది. వీరికి ఐదుగురు కుమారులు, ఇద్దరు కుమార్తె లు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం, చాకలి కులవృత్తే వారికి జీవనాధారం. 1940-44 మధ్య కాలంలో విస్నూర్ లో దేశ్ముఖ్, రజాకర్ల అరాచకాల పై ఎదురు తిరిగి ఎర్రజెండా పట్టింది ఆమె. ఈ భూమి నాది పండించిన పంట నాది ప్రాణం ఉన్నంత వరకు పోరాడుతూనే ఉంటాను,తెలంగాణ ఉద్యమ కారిణి .తొలి భూపోరాటానికి నాంది పలికిన వీర నారి. దేశ్ ముక్ లపై కమ్యూనిస్టుల తో కలిపి పోరాటం చేసి విజయం సాధించి కాలినడకన వెళ్లి రోక లి బండ తో తిరగ బడ్డ వనిత దోపిడీ దారుల కబంధ హస్తాల నుండి తన భూమిని తను తీసుకొని 90 ఎకరాల భూమి పంపిణీ చేసింది. ఇక్కడ ఈప్రస్త వన ఎందుకంటే నేటి మహిళ లు చిన్న చిన్న సమస్యల కె ఆత్మ విశ్వాసం కోల్పోయి బల వన్మరణంపొందుతూన్నారు. చదువుకున్న వారు సైతం తమ కు రావాల్సిన హక్కుల పై రాజీపడుతున్నారు. ఆమె ఒక బాగా వెనక బడ్డ ఉత్పత్తి కుల మైన రజక కులం లో పుట్టి చదువు లేకున్నాతన భూమి పై ఉన్న మమకారం తోతిరుగు బాటు చేసి తెలంగాణ లో ఒక మార్పుకు శ్రీకారం.ఒక చైతన్య దీప్తి. ఉత్పత్తికులాలువెనుకబడినకులాలు,మహిళలురా జ్యా ధికారం లో భాగస్వామ్యం కు చైతన్యము నింపిన ఆమె జన్మ దినాన్ని తెలంగాణ ప్రభుత్వం 2022అధికారికంగానిర్వహించడం ఒక ముదువహం. ఒక తిరుగుబాటుబావుటాపోరాటా నికి డిగ్రీలు కాదు ఖలేజా ముఖ్యం. రజాకార్ల ఆగడాలకు అడ్డుగా నిలిచి దేశముక్ ల భూస్వామ్యపు పోకడలు ఎదిరించిభూమి కోసం పోరాడి నఐలమ్మ తెలంగాణ జాతి రత్నం తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి కీలకతు రాయి. అన్యాయాన్ని ఎదిరించిఅభ్యు దయ భావాలకుబీజం పోసి మహిళ శక్తి కినిరూపమానం ఐలమ్మ. నీజ్ఞానపాకాలుపదిలం గామదిలో స్ఫూర్తి నింపుతూనే ఉంటాయి.

## బతకమ్మ వేడుకల్లో పాల్గొన్న మంత్రి పొంగులేటి,ఎమ్మెల్యే దంపతులు

కల్లూరు, సెప్టెంబర్ 25, (తెలంగాణ పత్రిక)





మున్సిపాలిటీ పరిధిలోని గురువారం వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో నిర్వహించిన బతకమ్మ సంబరాల్లో ప్రభుత్వ ఉద్యోగులు,వేలాది మంది మహిళలు,స్టూడెంట్స్ తో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ బతకమ్మ ఉత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతులు సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు, సత్తుపల్లి నియోజకవర్గ అన్ని శాఖల ప్రభుత్వ అధికారులకు ముందుగా దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి అందుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలతో ప్రజలు సంతోషం గా వున్నారని, ముఖ్యం గా ఈ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ద్వారా మహిళలు ఇంట పండుగ వాతావరణం నెలకొందన్నారు. ఈ కార్యక్రమం లో వైరా శాసనసభ్యులు, ఖమ్మం జిల్లా కలెక్టర్, కల్లూరు సబ్ కలెక్టర్, ఎమ్మార్వో, ఎంపీడీఓ, ప్రభుత్వ అధికారులు, కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు, కల్లూరు పట్టణం, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ నాయకులు, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## రైతు డిక్లరేషన్ అమలు బాధ్యత రేవంత్ సర్కార్ దే - వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్

నిజామాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 25, (తెలంగాణ పత్రిక)



ప్రభుత్వం మక్క కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని మాజీ మంత్రి బాల్కొండ బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు ఎకరానికి 30 వేలు నష్టపోతున్నారని చెప్పారు.. ఆయన నిజామాబాద్ జిల్లా వేల్పూరు లో ప్రెస్ మీట్ లో మాట్లాడారు. ప్రభుత్వమే మద్దతు ధరకు అదనంగా బోనస్ ఇచ్చి క్వింటలకు 2800 ఇచ్చి మక్క కొనాలని డిమాండ్ చేశారు. రైతు డిక్లరేషన్ లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చాలని డిమాండ్ చేశారు.. తెలంగాణ రాష్ట్రంలో మొక్కజొన్న రైతులు పడుతున్నటువంటి కష్టాలను తీర్చేటటువంటి బాధ్యత రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానిదనీ పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అలాగే నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గంలో మొక్కజొన్న పంట చేతికొచ్చింది. దాదాపు 60 శాతం పంట కోయడం జరిగింది. రైతులు కష్టపడి పండించినటువంటి ఈ మొక్కజొన్న పంటను ప్రైవేట్ వ్యాపారులు క్వింటాలుకు 1800 లకు కూడా కొనడం లేదని అన్నారు. ప్రైవేట్ వ్యాపారులు 2000 లకు మొదట కొని తర్వాత తగ్గిస్తూ ఇప్పుడు 1800 కూడా కొనడం లేదని దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు వ్యాపారులు ధర ఇంకా తగ్గించి 1600 లకు కొనే పరిస్థితి వస్తుందని చెప్పుకొచ్చారు. వర్షాలు పడుతున్నందున చేతికొచ్చిన మొక్కజొన్న పంటను రైతులు నిలువ చేసుకునే పరిస్థితి లేక తడిచిపోయే ప్రమాదం ఉండటంతో పంటను దిక్కులేక దళారులకు అమ్మే పరిస్థితి వచ్చిందని ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. దీన్ని ఆసరాగా చేసుకొని ప్రైవేట్ వ్యాపారులు తక్కువ ధరకు రైతుల దగ్గర మొక్కజొన్న పంటను కొనుగోలు చేస్తున్నారని రైతులను మోసం చేస్తున్న ప్రైవేట్ వ్యాపారులకు చెక్ పెట్టాలంటే ప్రభుత్వం వెంటనే ముందుకు వచ్చి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు. ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు ఆలస్యం చేయడం వల్ల ప్రైవేట్ వ్యాపారులు తక్కువ ధరకు రైతుల దగ్గర పంటను కొనుగోలు చేయడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో వరంగల్ రైతు డిక్లరేషన్ పేరిట అన్ని పంటలను మెరుగైన మద్దతు ధరతో కాంగ్రెస్ పార్టీ కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చినారని గుర్తు చేశారు. ప్రైవేట్ వ్యాపారుల చేతిలో రైతులు తీవ్రంగా నష్టపోతున్న ప్రస్తుత పరిస్థితులలో ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేసి ప్రస్తుతం 2400 మద్దతు ధర ఉన్న మొక్కజొన్న పంటను మెరుగైన మద్దతు ధర 400 కలిపి 2800 కొనుగోలు చేయాలని కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం 2800 లకు మక్క పంట కొనాలి...కానీ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడం వల్ల ప్రస్తుతం ప్రవేట్ వ్యాపారులు ఇస్తున్న ధరతో రైతు ఎకరానికి 1000 రూపాయలు నష్టపోతున్నారని అన్నారు. ప్రతి ఎకరానికి 30 క్వింటాల పంట వచ్చిన ఎకరానికి 30 వేల రూపాయలు మక్క పండించే రైతు నష్టపోతున్నాడని చెప్పారు. ఈ ప్రభుత్వం యొక్క అలసత్వం వల్ల ఈ ప్రభుత్వం కు రైతులు అంటే లెక్కలేని తనం వళ్ళ ఇవాళ మక్క పండించే రైతులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ గ్రామాన మక్క కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల నుండి పంట వెంటనే కొనుగోలు చేయాలనీ రేవంత్ రెడ్డి ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ని డిమాండ్ చేశారు. గతంలో కేసీఆర్ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోతే రైతులను కూడదీసి బీ ఆర్ ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వం పై పోరాడాల్సి వస్తుందని హెచ్చరించారు. సోయాపంట కూడా చేతికోస్తుంది.. ప్రభుత్వం ఇప్పటినుండే పంట కొనుగోలు చేయడానికి ప్రణాళిక లు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం జిల్లా కలెక్టర్ లకు వ్యవసాయ అధికారులకు సూచనలు చేయాలని చెప్పారు..

## పత్తి రైతుల ఆవేదన..

-పెట్టుబడులు కూడా రాని పరిస్థితి..

-అప్పుల ఊబిలో పత్తి రైతులు.

తల్లాడ, తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 25.




మండలాల వారిగా దెబ్బ తిన్న పత్తిపంట తల్లాడ మండలం లో నీ పలు గ్రామాల్లో పత్తి పంట అధిక మొత్తంలో సాగు చేయడం జరిగింది గతం లో కన్నా వర్షాలు ఎక్కువ కురవడం వల్ల మండలంలోని నారాయణపురం , మంగాపురం,మల్లవరం, రెడ్డిగూడెం,గ్రామాలలో పత్తి పంట దెబ్బతినడం జరిగింది వర్షాలకు పత్తి కాయలు కుల్లి పోవడం, పూత రాలడం , అధిక తేమ కలిగి ఆకులు రాలి చెట్లు ఎండిపోవడం వంటి సమస్యలు తల్లాడ మండల రైతులను దిగ్భ్రాంతికి గురిచేస్తున్నాయి తాము పంట కి వేసిన ఎరువులు, పిచికారీ చేసిన మందులు,కూలీలు ఖర్చు కూడా రావు, ఒక్క ఎకరానికి మూడు నుంచి, నాలుగు క్వింటాల పత్తి మాత్రమే దిగుబడి వస్తుంది అని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు ఒక్క పక్క యూరియా దొరకక ఇబ్బంది పడుతున్న రైతన్నలు పత్తి రైతుల కు అండగా నిలబడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు సరి అయిన గిట్టుబాటు ధర నిర్ణయించి రైతులను ఋణ బాధలనుంచి విముక్తులను చేయాలని గతం లో మిర్చి రైతులు కూడా సరైన ధరలేక ఇబ్బంది పడటం జరిగింది దీని పై ప్రభుత్వం దృష్టి సారించి అన్నదాతలకు సాయం గా నిలబడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# కల్లూరు జూనియర్ కళాశాలకు హాస్టల్ మంజూరు

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,
-సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,
- కల్లూరు మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే మట్టా,

కల్లూరు, సెప్టెంబర్ 25, (తెలంగాణ పత్రిక)





కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు హాస్టల్ మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి గురువారం కల్లూరు మండలంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి లతో కలిసి పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేసారు. కల్లూరు మున్సిపాలిటీ ప్రాంతంలో మైనారిటీ సంక్షేమ శాఖచే రూ. 75 లక్షలతో నిర్మించిన షాదీఖానా భవన నిర్మాణాన్ని ప్రారంభించారు. అనంతరం కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు యూనిఫామ్, నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని, విద్యార్థులకు యూనిఫామ్, నోట్ పుస్తకాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కల్లూరు జూనియర్ కళాశాలకు 3.5 కిలో మీటర్ల దూరంలో ఉన్న నారాయణపురం అనే కుగ్రామంలో పుట్టిన తాను, ఇదే కళాశాలలో విద్యార్థిగా చదువుకున్నానని తన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.10వ తరగతి తర్వాత ఇంటర్ చదివేందుకు సైకిల్ మీద కళాశాలకు వస్తూ ఇంటర్ పూర్తి చేయడం జరిగిందని అన్నారు. గతంతో పోలిస్తే నేడు విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కళాశాలలో ఉన్న కుటుంబాలలో 90 శాతం వ్యవసాయ అనుబంధ రంగాలకు చెందిన వారై ఉంటారని అన్నారు. తల్లిదండ్రుల తాపత్రయం, కష్టం పిల్లలు అర్థం చేసుకుంటే జీవితంలో రాణించే ఆస్కారం ఉంటుందని అన్నారు. జీవితంలో మనం తల్లిదండ్రులు, టీచర్స్, ప్రాంతానికి మంచి పేరు తీసుకుని రావడమే లక్ష్యంగా విద్యార్థులు కష్టపడాలని సూచించారు. సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో స్థానిక ఎమ్మెల్యే సొంత ట్రస్ట్ ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని అన్నారు. విద్యా శాఖలో పెను మార్పులు తీసుకుని వస్తున్నామని, సీఎం స్వయంగా విద్యాశాఖ తన వద్ద ఉంచుకొని ప్రత్యేక శ్రద్ధ పెట్టారని అన్నారు. ఆర్థిక వ్యవస్థ సహకరించక పోయినా గురుకులాల్లో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్స్ చార్జీలు 200 శాతం పెంచడం జరిగిందని, అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 200 కోట్లతో యంగ్ ఇండియా గురుకులాల నిర్మాణం, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, 75 నుంచి 80 కోట్లతో ఏ.టి.సి. సెంటర్ల నిర్మాణం వంటి అనేక కార్యక్రమాలను విద్యాశాఖ క్రింద చేపట్టామని అన్నారు. కల్లూరు జూనియర్ కళాశాలకు హాస్టల్ మంజూరు చేస్తామని, డిజిటల్ తరగతులకు మెటీరియల్ మంజూరు చేస్తామని మంత్రి అన్నారు. రాబోయే కొద్ది రోజులలో శాశ్వత హాస్టల్ భవనానికి శంకుస్థాపన చేస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జూనియర్ కళాశాల విద్యార్థి జీవితంలో కీలక మైలురాయిగా నిలుస్తుందని, ఇంటర్ లో బాగా చదివితే మంచి ఇంజనీరింగ్, మెడికల్, ఇతర వృత్తి నైపుణ్య కళాశాలలో సీటు లభిస్తుందని , దీని వల్ల విద్యార్థికి మంచి కెరియర్, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ప్రస్తుత సమయం చాలా కీలకమైందని దీనిని విద్యార్థులు బాగా ఉపయోగించుకొని బాగా చదువుకోవాలని అన్నారు. హాస్టల్ భవనం ప్రతిపాదనలు, డిజిటల్ తరగతులకు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేసే దిశగా జిల్లా యంత్రాంగం తరపున చర్యలు తీసుకుంటామని అన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ... అన్న అంటే నేను ఉన్నా అంటూ అనునిత్యం ప్రజలలో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి మంత్రివర్యులు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కొనియాడారు. కల్లూరు జూనియర్ కళాశాలకు హాస్టల్ భవనం, ఫర్నిచర్ మంజూరు చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. మనం ఎలా ఎక్కడ పుడుతున్నామో మన చేతిలో ఉండదని, మన భవిష్యత్తు మాత్రం మన చేతుల్లోనే ఉంటుందని అన్నారు. ఈరోజు స్టేజ్ పై ఉన్న ప్రతి ఒక్కరూ ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివి నేడు ఈ స్థాయికి చేరుకోవడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరూ బాగా చదువుకొని భవిష్యత్తు లో మంచి స్థాయికి చేరుకోవాలని, పిల్లలకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పిస్తామని, లెక్చరర్ల మాట వింటూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ...సత్తుపల్లి నియోజకవర్గం ప్రజలను చూసి కష్టపడితే బాగుపడతామని ఆలోచన ప్రతి ఒక్కరు తెలుసు కోవాలని అన్నారు. ఉన్నత లక్ష్యాన్ని పెట్టుకొని, కష్టపడి సాధన దిశగా కృషి చేయాలన్నారు. అనంతరం కల్లూరు లో రూ. 75 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంబేద్కర్ లైబ్రరీ భవనం, రీడింగ్ రూం నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. కల్లూరు మార్కెట్ యార్డ్ లో బతుకమ్మ వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, పీఆర్ ఎస్ఇ జి. వెంకట్ రెడ్డి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహ్మద్ ముజాహిద్, కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నీరజ దేవి, కల్లూరు మునిసిపల్ కమీషనర్ సంపత్ కుమార్, తహసీల్దార్ పులి సాంబశివుడు, ఎంపిడివో చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చిలుకానగర్ మహిళా సోదరీమణులతో బిఆర్ఎస్ పార్టీ బతుకమ్మ సంబరాలకు భారీగా బయలుదేరిన కార్పొరేటర్ బన్నాల గీత

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 25 ( తెలంగాణ పత్రిక )





బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ గారి పిలుపు మేరకు పీపుల్స్ ప్లాజా నెక్లెస్ రోడ్డు లో జరిగే బతుకమ్మ సంబరాలకు చిలుక నగర్ మహిళా సోదరీమణులతో భారీ ర్యాలీగా బయలుదేరిన కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ మాజీ మంత్రి సిరిసిల్ల శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు గురువారం పీపుల్స్ ప్లాజా నెక్లెస్ రోడ్డు వద్ద జరిగే తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పండుగ బతుకమ్మ పండుగ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న "బతుకమ్మ సంబురాలు" కార్యక్రమానికి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మహిళా సోదరీమణులతో భారీ ర్యాలీగా బయలుదేరడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పండుగ బతుకమ్మ అని, యావత్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరుపుకునే పండగ బతుకమ్మ పండగని, దేశ విదేశాలకు ఈ పండుగ గొప్పతనాన్ని చాటి చెప్పిన ఘనత కేసీఆర్ దేనని గుర్తు చేశారు. దేశ విదేశాల్లో కూడా బతుకమ్మ పండుగను ఎంతో గొప్పగా జరుపుకుంటున్నారని గుర్తు చేశారు కార్యక్రమంలో డివిజన్ బిఆర్ఎస్ పార్టీ మహిళ నాయకురాలు పెద్దఎత్తున మహిళా సోదరిమణులు పాల్గొన్నారు.

# ఘనంగా పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి

-భాజపా మండల శాఖ ఆధ్వర్యంలో వేడుకలు

ఆత్మకూర్ సెప్టెంబర్ 25, (తెలంగాణ పత్రిక):



పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకొని గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలో భాజపా మండల శాఖ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. మండల అధ్యక్షులు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలు వేశారు . భాజపా జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జన సంఘ వ్యవస్థాపకులలో ఒకరిగా భారతీయ జనతా పార్టీ మూల సిద్ధాంతాన్ని ఏకాత్మత మానవతావాదం ప్రవచించిన ప్రపంచానికి తెలిసిన వ్యక్తి దీన్ దయాల్ ఉపాధ్యాయ అని అన్నారు సమాజంలో అసమానతలు రూపుమాపడానికి అంత్యోదయ అనే ఆయుధాన్ని ప్రవచించిన నవభారత రూపశిల్పి అని కొనియాడారు.అంత్యోదయ అనగా చిట్ట చివరి పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం ఈ అంత్యోదయ విధానాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారధ్యంలో కేంద్ర ప్రభుత్వం విజయవంతంగా అమలు చేసిందన్నారు. సాధారణ జీవితం గొప్పగా ఆలోచించడం అనేదానికి ప్రత్యక్షంగా జీవించిన మానవతామూర్తి దీన్ దయాల్ ఉపాధ్యాయ అని ఆ మహనీయుని జయంతిని స్మరించుకుంటూ ఆయన ఆశయాలు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, కిసాన్ మోర్చా ని,వర్గ కోకన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు పీసాల సాంబయ్య, బూత్ అధ్యక్షులు బూర దశరథం కుక్కల కుమారస్వామి, బయ్య శ్రీనివాస్, భయ్యా బిక్షపతి, గుండెబోయిన రఘుపతి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చలో భద్రాచలం గోడ పత్రాలు విడుదల

-పిలుపునిచ్చిన ఆదివాసి సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి కొర్సా వెంకటేష్ దొర



తెలంగాణ పత్రిక/దమ్మపేట సెప్టెంబర్ 25

భద్రాచలంలో సెప్టెంబర్ 28 న రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గూడెం నుంచి ఆదివాసీలు స్వచ్ఛందంగా భారీగా తరలివచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆదివాసి సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి కొర్సా వెంకటేష్ దొర పిలుపునిచ్చారు. లంబాడీ లను ఎస్టీ జాబితా నుండి తొలగించే అందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీలకు అనుకూలంగా సుప్రీంకోర్టుకు నివేదిక అందించాలని, కేంద్ర ప్రభుత్వం కూడా సహకరించాలని, లంబాడీ లను ఎస్టీ జాబితా నుంచి తొలగించే వరకు మా పోరాటం ఆగదని, ఈ బహిరంగ సభకు మాజీ పార్లమెంటు సభ్యులు సోయం బాపురావు హాజరు అవుతారు అని తెలిపారు. కావున రాష్ట్రవ్యాప్తంగా గ్రామ గ్రామాన నుండి ఆదివాసీలు తరలివచ్చి ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ నాయకులు తెల్లం రామారావు దొర, బండారు సూర్యనారాయణ, కుంజా చిన్న బాబు, గడ్డం వెంకటేష్, కుర్సం చిన్న రాజు, బండారు పుల్లారావు, కూరం శీను, మొడియం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# చట్టబద్ధతలేని లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలి

- ఆదివాసి జేఏసీ చైర్మన్ చుంచు రామకృష్ణ



పినపాక, సెప్టెంబర్ 25(తెలంగాణ పత్రిక)

ఆర్టికల్ 34 ప్రకారం చట్టబద్ధత లేని లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని ఆదివాసీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ లో జరిగిన ఆదివాసి సంఘాల జేఏసీ సమావేశానికి జేఏసీ చైర్మన్ చుంచు రామకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 ఏళ్లుగా లంబాడాలు ఆదివాసీల రిజర్వేషన్లు పొందుతూ ఉద్యోగ ఉపాధి, వైద్య, విద్యలో ఆదివాసీల అవకాశాలను పొందుతున్నారన్నారు.సుప్రీంకోర్టు తీర్పు వచ్చేంత వరకు లంబాడాలకు ఎస్టీ ధ్రువీకరణ పత్రాలు జారీ చేయవద్దని డిమాండ్ చేశారు. ఈనెల 28న భద్రాచలంలో నిర్వహించే ఆదివాసీ సభకు భారీ సంఖ్యలో గిరిజనులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ మండల నాయకులు కొమరం శ్రీను, కొమరం అశోక్, కుంజా కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి సిఐటియు నాయకులను ముందుగా అదుపులోకి తీసుకున్న పోలీసులు



సంగారెడ్డి సెప్టెంబర్ 25(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....

సంగారెడ్డి పట్టణంలో అంగన్వాడీల సమస్యలను పరిశీలించి వారి తరలింపుకు ప్రయత్నించిన సిఐటియు నాయకులను పోలీసులు గురువారం అరెస్టు చేశారు. జిల్లా కార్యదర్శి సాయిలు, సహాయ కార్యదర్శి యాదగిరి లను సంగారెడ్డి పోలీస్ స్టేషన్లో తరలించారు. శాంతియుతంగా ధర్నా చేస్తున్న నాయకులను ఆర్ఎస్ చేయడం అన్యాయమని సిఐటియు నాయకులు సాయిలు పేర్కొన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి పనిచేస్తున్నటువంటి కార్మికులకు జీతాలు ఇవ్వకుండా వారి యొక్క కష్టాలను జీవితాంతం పనిచేసిన వారికి జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నటువంటి ప్రభుత్వాన్ని నిలదీసినందుకు అరెస్టు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ప్రతినిత్యం పనిచేస్తున్నటువంటి ఉద్యోగులకు అంగన్వాడీ కార్యకర్తలకు మరియు ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్నటువంటి కార్మికులకు కూడా ఎలాంటి సహాయం లేకుండా ప్రభుత్వం వాళ్ళని అన్చివేత ధోరణిలో చేస్తుందని ఆయన విమర్శించారు. ఇలాంటి కడ్డదిట్టమైన అరెస్టులతో ఉద్యమం ఆగదని ఎన్ని అరెస్టులు చేసిన ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లి సాధించే వరకు పోరాడుతామని సిఐటియు జిల్లా నాయకులు తెలిపారు.

## ఏబీవీపీ శంషాబాద్ జిల్లా కన్వీనర్ గా దారా పవన్ కళ్యాణ్

రాజేంద్రనగర్ ప్రతినిధి సెప్టెంబర్ 25 తెలంగాణ పత్రిక.



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ మంచిర్యాలలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశాలలో శంషాబాద్ జిల్లా కన్వీనర్ గా దారా పవన్ కళ్యాణ్ ని రాష్ట్ర అధ్యక్షులు ఎన్ జానారెడ్డి ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏబీవీపీ రాష్ట్ర శాఖకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతున్నానని రాబోయే రోజులలో మరింత కృషి చేస్తానని అన్నారు. బాధ్యత అప్పగించినందుకు నిరంతరం విద్యార్థులకు అందుబాటులో ఉంటూ సమస్యల పై పోరాడుతానని విద్యారంగానికి ఆపద వస్తే ఊరుకునేది లేదని అలుపెరుగని పోరాటం చేయడానికి కూడా సిద్ధంగా ఉంటామని తెలిపారు. రాష్ట్రంలో విద్యార్థులకు తీరని లోటు జరుగుతుందని దీనిపైన ఉద్యమాల రూపకల్పన చేస్తున్నామని రాబోయే రోజులలో పెద్ద ఉద్యమాలలో ముందుంటానని తెలిపారు.

## పురుగుల మందు తాగిన వ్యక్తి మృతి

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 25. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, ఈనెల 15వ తారీకు సోమవారం రోజున, కోబాల్ తండాకి చెందిన గుగులోతు మంగీలాల్, తండ్రి జగన్ 35 సంవత్సరాలు అను వ్యక్తి, వారి భార్యాభర్తల మధ్య చిన్న గొడవ జరగగా, తన భార్య తన పుట్టిల్లు లైన్ తండాకు వెళ్లగా, తాను 17వ తారీఖు ఉదయం 9 గంటలకు వెళ్లి, తన భార్యని ఇంటికి రమ్మని అడగగా దానికి తాను పెద్ద మనుషుల మధ్య పంచాయతీ చేసిన తర్వాతనే వస్తానని తెలుపగా, దీంతో సదరు మంగీలాల్ మనస్థాపానికి గురై, మరిమిట్ల సమీపంలో పురుగుల మందు తాగగా వెంటనే మంగీలాల్ తమ్ముడు, తల్లి కలిసి ప్రభుత్వ ఆసుపత్రి ఎంజీఎం కి తీసుకెళ్లి చికిత్స చేయిస్తుండగా, గురువారం రోజున ఉదయం మృతి చెందాడు. ఇట్టి మృతి పై మృతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బి. గిరిధర్ రెడ్డి తెలిపారు. చేయనైనది.

## నర్సవ్వ మరణం బాధాకరం

– మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాంరెడ్డి



దుబ్బాక, సెప్టెంబర్25(తెలంగాణ పత్రిక):

తొగుట మండలంలోని రాంపూర్ కు గ్రామానికి చెందిన అప్పనపల్లి నర్సవ్వ మరణం బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి విచారం వ్యక్తం చేశారు. గురువారం రాంపూర్ లో బాధిత కుటుంబ సభ్యులైన నర్సవ్వ భర్త రాములు, కుమారుడు వెంకటేష్ లను పరామర్శించి మనోధైర్యం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు జంగిడి బిక్షపతి, నాయకులు భాస్కర్ సేటు, పిట్ల వెంకటేష్, లచ్చయ్య, శ్రీకాంత్, జహంగీర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఓజి చిత్రం ఘనవిజయం సందర్భంగా కేక్ కటింగ్

–హుజూర్నగర్ జనసేన పార్టీ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో



నేరేడుచర్ల: సెప్టెంబర్ 25 తెలంగాణ పత్రిక

ఓజి చిత్రం ఘన విజయం సాధించింది, హుజూర్ నగర్ జనసేన ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు ..జనసేన అధినేత , పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన ఓజి చిత్రం ఘనవిజయం సాధించిన సందర్భంగా జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ సమక్షం లో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓజి చిత్రం పవన్ కళ్యాణ్ సినీ జీవితం లోన్ గొప్ప రికార్డ్ చిత్రం గా నిలిచింది అన్నారు, ఈ చిత్రం తో అభిమానుల ఆకలి తీరింది అని, సినిమా కూడా హాలీవుడ్ స్టైల్ లో ఉంది అని తెలియ చేసారు ఈ కార్యక్రమంలో సరికొప్పుల నాగేశ్వర రావు మరియు పటాన్ చెర్వు ఇంచార్జ్ యాదమ రాజేష్ పాల్గొన్నారు..

# రాబోయే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

## – మాజీ ఎంపీ నామ

–బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే తెలంగాణ అభివృద్ధి – మాజీ ఎంపీ నామ

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 25 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)





ఖమ్మం కార్పొరేషన్, మమతా హాస్పిటల్ ప్రాంగణం లోని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కార్యాలయంలో రాబోయే స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం గురువారం నాడు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ నేతృత్వంలో టౌన్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ లోక్సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఖమ్మం నగరం, రఘునాథపాలెం మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుండి ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్, గ్రామాలపై తనకు పూర్తి అవగాహన ఉందని, ప్రతి గల్లీ తిరిగానని ఆయన పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పువ్వాడ అజయ్ నేతృత్వంలో ఖమ్మం అసెంబ్లీ అభివృద్ధి సాధించిందని గుర్తు చేశారు. ముఖ్యంగా ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద రఘునాథపాలెం మండలానికి జిల్లాలోనే అత్యధిక రోడ్లు మంజూరయ్యాయని తెలిపారు. రాష్ట్రంలోనే ఖమ్మంకు అధిక నిధులు కేటాయించి అభివృద్ధి సాధ్యమైందని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీని మరింత బలోపేతం చేసి, తిరిగి బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చేలా ప్రతి నాయకుడు, కార్యకర్త శ్రమించాలని నామ పిలుపునిచ్చారు. గ్రామ గ్రామాన ప్రతి ఓటరింటికీ వెళ్లి కెసిఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి, పువ్వాడ అజయ్ మంత్రి గా చేసిన కృషి, తాను ఎంపీగా సాధించిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రస్తుత ప్రభుత్వం రెండో ఏడాదికి చేరుకుంటున్నప్పటికీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారెంటీలు అమలు కాలేదని, ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేయడం ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడు బాధ్యత అని ఆయన అన్నారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో జరిగిన పొరపాటు మరలా జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి దేశంలోని ఏ రాష్ట్రంలో జరగలేదన్నారు. రైతుల సమస్యల విషయంలో కెసిఆర్ హయాంలో ఎప్పుడూ యూరియా కొరత రాకుండా చూసుకున్నారని, కరోనా తర్వాత కేసీఆర్ సూచన మేరకు పార్లమెంటులో తెలంగాణ వాణిని వినిపించి యూరియా కొరత లేకుండా రైలు వ్యాగన్ల ద్వారా యూరియా ను రాష్ట్రానికి తెప్పించారని వివరించారు. రైతుల కోసం నాడు గోడౌన్ సామర్థ్యం పెంచి, ఎరువుల నిల్వలను అందుబాటులో ఉంచిన బిఆర్ఎస్ ప్రభుత్వ తీరును తెలియజేశారు. ఇటీవల సోషల్ మీడియాలో ప్రజలే ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతున్నారని ఇది ప్రభుత్వ పని తీరుకు అద్దం పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం,మాజీ మార్కెట్ చైర్మన్ అర్జెసీ కృష్ణ, టేకులపల్లి సొసైటీ చైర్మన్ బీరెడ్డి నాగచంద్ర రెడ్డి, మాజీ జిల్లా గ్రంథాలయం చైర్మన్ ఖమర్,బిఆర్ఎస్ మున్సిపల్ కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, డీప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బుల్, మండల అధ్యక్షులు వీరు నాయక్,మాజీ వైస్ ఎంపిపి గుత్తా రవి, నాయకులు మెంతుల శ్రీశైలం, అమరగాని వెంకన్న, హరిప్రసాద్, లక్ష్మణ్ నాయక్ కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం, కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది

– స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో డాక్టర్ అజంతా

పినపాక,, సెప్టెంబర్ 25(తెలంగాణ పత్రిక)





స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్( ఆరోగ్యవంతమైన మహిళ – శక్తివంతమైన కుటుంబం) కార్యక్రమాన్ని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించినట్లుగా డాక్టర్ దుర్గాభవాని తెలియజేశారు. గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి మణుగూరు వంద పడకల ఆసుపత్రి గైనకాలజిస్ట్ అజంతా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే వారి కుటుంబం,సమాజం బాగుంటుందనే ఆలోచన తో ఈ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తెలిపారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి, మహిళలకు, శిశువుల నుంచి వృద్ధుల వరకు మధుమేహం, రక్త పోటు, గర్భాశయ క్యాన్సర్, క్షయ , రక్త హీనత వంటి పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలందరూ ఈ వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని సూచించారు.ఈ వైద్య శిబిరంలో 80 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. అనంతరం అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. 36 మంది గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వహించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. డాక్టర్ లు మరియు వైద్య సిబ్బంది ప్రజలకు ఆరోగ్య పరిరక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పౌష్టికాహారం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మధు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సత్యవతి, ఏఎన్ఎం మధులత, నాగలక్ష్మి, పిహెచ్సి పరిధిలోని ఆశాలు, డేటా ఎంట్రీ ఆపరేటర్ సుమలత, మహిళలు పాల్గొన్నారు.

## శ్రీ గురు పీఠంలో విశేషపూజలు

–అన్నదాన కార్యక్రమం నిర్వహించిన వారు

–శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పెద్దగోని శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో

శివ్వంపేట,/ తెలంగాణ పత్రిక25





గూడూరు శ్రీగురుపీఠంలో భక్తులు మొట్టమొదటి దత్తావదారులు స్వామివారికి గురువారం అభిషేకం, అర్చనలు నిర్వహించడం జరిగినది. శ్రీగురుపీఠం చారిటబుల్ ట్రస్టు ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్, రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో దివ్యమూర్తులైన శ్రీదత్తాత్రేయ స్వామి, షిరిడి సాయినాథునికి భక్తులు విశేష పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈసందర్భంగా శ్రీగురుపీఠం ట్రస్టు చైర్మన్ శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ శ్రీపాదవల్లభ స్వామి జననం పరమ పవిత్రమైనదని, శ్రీపాదవల్లభుల దర్శనం భాగ్యంతో పాటు రోజంతా స్వామివారి నామస్మరణ చేస్తే సర్వ అరిష్టాలు తొలగిపోతాయని ఆయన తెలిపారు. శ్రీసాయినాథ స్తవన మంజరి పూర్తి చేసిన రోజు అయినందున భక్తులు స్వామివారి దర్శనం చేసుకోవడం పూర్వ జన్మ సుకృతమని ఆయన అన్నారు.అనంతరం శ్రీగురుపీఠం ట్రస్టు తరుపున భక్తులకు కొడకంచి సుదర్శన్ గౌడ్ మరియు శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ ఇద్దరు సమిష్టి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో శ్రీగురుపీఠం ట్రస్టు సభ్యులు, ఇతర గ్రామాల నుండి వచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ మినీ శిల్పారామం లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

–దసరా బతుకమ్మ పండుగ సాంస్కృతిక కార్యక్రమాలు

–సారీస్ ఆఫ్ ఇండియా మేళ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 25 ( తెలంగాణ పత్రిక)





ఉప్పల్ మినీ శిల్పారామం లో నవరాత్రి బతుకమ్మ దసరా సంబరాలు సారీస్ అఫ్ ఇండియా మేళ సందర్భంగా ఏర్పాటు చేసిన చేనేత చీరలు సందర్శకులకు అందుబాటులో ఉన్నాయి. పోచంపల్లి, బందీని, భాగల్పూరి, సోలాపూర్, హ్యాండ్ బ్లాక్ తస్సార్ బనారస్ మొదలైన చేనేత చీరలు అందుబాటులో ఉన్నాయి. సందర్శకులు అధిక సంఖ్య లో పాల్గొని చేనేత కళాకారులు ప్రోత్సహించ వలసినదిగా శిల్పారామం అధికారులు కోరుతున్నారు గురువారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కిన్నెరా కూచిపూడి నాట్య అకాడమీ గురువు కిన్నెర శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. కుంభ హారతి,పూజ నృత్యం, తుల్జాజీ, ప్రదోష, అలివేలు మంగ, అష్టలక్ష్మి భో శంభో, మామవతు శ్రీ సరస్వతి, అయిగిరినంది, అంబ శాంభవి మొదలైన అంశాలను తీక్షిత, అధ్య, తనుశ్రీ, వినత, అక్షయ, చైత్ర,కుసుమ, కీర్తన మొదలైన అంశాలను ప్రదర్శించారు.